ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


శుక్రవారము, 18 ఆగస్టు, 2000

-- వాల్యూం --V, నంబరు -1

శకసంవత్సరము - 1922, శ్రావణం - 27

FRIDAY, THE 18TH AUGUST, 2000

-- VOL --V, NO. -1

27 - SHRAVAN, 1922 - S.E.

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

( మూడవ సమావేశము ః ఏడవ రోజు )

శుక్రవారము, 18 ఆగష్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. ప్రకటన

    కోత తీర్మానములను ప్రతిపాదించుట గురించి

2. సభా కార్యక్రమము

3. చర్చ

    ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి రంగం సంబంధిత అంశాల గురించి

4. ప్రభుత్వ ప్రతిపాదనలు

    1. కొంతమంది కాంగ్రెస్ మరియు సి.పి.ఐ.(ఎం) సభ్యుల సస్పెన్షన్ గురించి
    2. ఎం .ఐ.ఎం . సభ్యుల సస్పెన్షన్ గురించి

5. ప్రకటన

సదుపాయముల సమితి నియామకం గురించి

6. ప్రభుత్వ బిల్లులు

1. 2000, ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల (పరివర్తన కారిక ఏర్పాట్లు) బిల్లు

2. 2000, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు

3. 2000, ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు

4. 2000, ఆంధ్రప్రదేశ్ తాకట్టు వ్యాపారుల బిల్లు

5. 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దేవాదాయముల (సవరణ) బిల్లు

7. 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్‌పై) సాదారణ చర్చ

---------

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్) : అధ్యక్షా, నిన్న కూడా చెప్పాము. క్వశ్చన్ అవర్ ఈ రోజు రాలేదు. 304 రాలేదు. .......

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్): ఈ సభా గౌరవాన్ని కాపాడే బాధ్యత మీ మీద ఉంది. ఈ సభను అగౌరవ పరచేవిధంగా ఒక సభ్యుడు వ్యాఖ్యానించారు......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మేడమ్ స్పీకర్.......

## ప్రకటన

## కోత తీర్మానములను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the cut motions to the Demand for Grants for the Budget 2000-01 will be received upto 5-00 PM on Saturday, the 19th August, 2000.

# సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. బిజినెస్ ఏ విధంగా నడపాలనేది బి.ఏ.సిలో నిర్ణయించాము. మనం ఒకరోజు క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేయాలని అనుకున్నాము. రెండవ రోజు క్వశ్చన్ అవర్ వచ్చిన తరువాత క్యాన్సిల్ చేసారు. ఈ రోజు 304, క్వశ్చన్ అవర్ ఉందని అన్నారు. గత వారం రోజుల నుండి వరుసగా క్వశ్చన్ అవర్ పోగొట్టుకోవడం వల్ల 70 క్వశ్చన్స్ పోయాయి. 70 ఇంపార్టెంట్ ఇష్యూస్ మీద సభ్యులు మాట్లాడే అవకాశాన్ని కోల్పోయారు. ఈ రోజు అవకాశం వస్తుందని అన్నారు. 7 రోజుల్లో 7X2 =14 304లు మిస్ అయినాము. నిన్న కూడా కాదని అన్నారు. ఈ రోజు వస్తుందని అన్నారు. ఖచ్చితంగా క్వశ్చన్ అవర్ పెట్టించండి.

మేడమ్ స్పీకర్ః సభ అంతా సహకరించినట్లయితే, ఈ రోజు ముఖ్యమంత్రిగారి రిప్లయి అవుతుంది.
రేపటి నుండి క్వశ్చన్ అవర్ , 304లు ఉంటాయి.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. నిన్న ఒక సభ్యుడు మాట్లాడిన దాని మీద ఇచ్చాము. ఆ మాటలు నేను ఇక్కడ చెప్పదలచుకోలేదు. తమరే రికార్డులను పరిశీలించండి. సభా గౌరవానికి సంబంధించిన ఇష్యూ. ఈ సభలో ఉన్న సభ్యుడు మాట్లాడిన మాటలు. తమరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ' సినిమాలలో నేను చూసానుకానీ, 70 శాతం అంతకన్నా హీనంగా ఉందని 'ఒక సభ్యులు అన్నారు. దాని అర్థం ఏమిటి? ఇక్కడున్న సభ్యుల్లో 70 శాతం సభ్యులను అగౌరవ పరచే విధంగా మాట్లాడారు. ఆ సభ్యుడి మీద ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. ఈ సభ యొక్క గౌరవానికి సంబంధించిన ఇష్యూ. కాబట్టి మేము అంతా మొదటి నుండి చెబుతున్నాము. ఈ సభ గౌరవాన్ని కాపాడడానికి పూర్తిగా సహకరిస్తాము. అధికార పార్టీ ట్రెజరి బెంచ్ శాసనసభ్యులు మాట్లాడితే ముఖ్యమంత్రి వారి ఇంగిత జ్ఞానానికే వదలిపెడదామని చెబుతూ ఉంటారు. మరి సభా గౌరవాన్ని కాపాడే గురుతరమయిన బాధ్యత వారి పైన ఉంది........

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, రూల్ 150 క్రింద క్లియర్‌గా ఉంది.

MADAM SPEAKER: What do you want to say?

SRI NOMULA NARASIMHAIAH: I want to say under Rule 150. It says, 'The right to raise a question of privilege shall be governed by the following conditions:

i) Not more than one question shall be raised at the same sitting;

ii) The question shall be restricted to a specific matter of recent occurrence; and

iii) The matter requires the intervention of the House.

Here, my humble submission is, సభ్యుడు మాట్లాడిన వ్యాఖ్యలు మొత్తం సభ ప్రివిలేజ్‌కి సంబంధించినది. ఒక సినిమా కథ కట్టడం నిజంగా దురదృష్టకరం. ఈ హౌస్ ప్రివిలేజ్‌ని మంటకలపడమే. దురదృష్టకరం. కాబట్టి it is left to the discretion of the Chair.

MADAM SPEAKER: Yes. I will examine it.

# చర్చ

# ఆంధ్రప్రదేశ్  విద్యుచ్ఛక్తి రంగం సంబందిత అంశాల గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈ రోజు, నిన్న, మొన్న సభ్యులందరూ ఈ సబ్జక్ట్ మీద చెప్పారు. కరెంటు బిల్లు చూసి ప్రాణం పోయింది. ప్రతి నిమిషానికి మనుషులు చనిపోతున్నారు అని దీని మీద రిప్లయి అడిగారు. ఈ పేపర్లో చూపించింది ఎడ్ల ఓడేలు, రిటైర్డ్ ఎంప్లాయి, సింగరేణి కాలరీస్, ఇ. నెం. 5–1–68, ఎల్. బి.ఎస్ .నగర్, ఎల్లందు, ఖమ్మం జిల్లా, సర్వీస్ నెంః 2717, క్యాటగిరి–1, డొమెస్టిక్ మంత్లీ బిల్ ప్రెజెంట్ ఎలక్ట్రిసిటికి సంబంధించి చూసినట్లయితే చాలా స్పష్టంగా తెలుస్తుంది.

| | | | |
|---|---|---|---|
| జూన్, జూలై,99 – | 407 యూనిట్లు | | రు. 899/– |
| ఆగష్టు,సెప్టెంబరు,99– | 289 | ” | రు. 514/– |
| అక్టోబరు,నవంబరు,99– | 349 | ” | రు. 617/– |
| జనవరి 2000కి | 248 | ” | రు. 448/– |
| మార్చ్, 2000కి | 232 | ” | రు.417/– |
| మే, 2000కి | 323 | ” | రు. 572/–కట్టారు. |

చాలా క్లియర్‌గా ఉంది. ఫిగర్స్ లిస్ట్ అంతా ఉంది. కరెంటు బిల్లు చూసి గుండెపోటుతో మరణించారు అని ఒక పేపర్లో వచ్చింది. కావాలని ఒక పేపర్‌లో ఏదో ఒకటి వ్రాయించడం, దానిని పట్టుకొని టెన్షన్ క్రియేట్ చేయడం కోసమే ఇది చేసారు.

ఉ.8.40

ఆ విధంగా డీటేల్స్ అన్నీ ఇచ్చాను. దీనిని రాజకీయం చేయడానికి మీరు పదేపదే ఆ విధంగా చేస్తున్నారు. సమావేశాలలు టి.వి.ల్లో లైవ్ రావడం వల్ల ప్రజలందరూ ఎవరెవరేమి చేస్తున్నారో చూస్తున్నారు. ప్రజలే అనలైజ్ చేసుకుని అర్ధం చేసుకొనే పరిస్థితికి వచ్చారు. ఇది వాస్తవమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

క్రాస్ ఒపీనియన్ మంచిది కాదు. మాట్లాడుతున్నప్పుడు లేనిపోని విధంగా మాట్లాడి ఇరిటేట్ చేయడం వల్ల పొరపాటున కొన్ని మాటలు దొర్లితే వాటివల్ల లేనిపోని సమస్యలు వస్తాయి. సభా సాంప్రదాయాలు సరిగా ఉండాలంటే ఈ విధంగా చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. నేను ఈ సబ్జక్టుపైన దాదపు ఆరు రోజుల నుండి మాట్లాడుతున్నాను. ఇంత వరకూ అడ్డుపడుతూ ఇలా చేస్తూనే ఉన్నారు.

రాష్ట్రమొత్తంలో ఉన్న డొమెస్టిక్ కరెంటు గురించి చెప్పాను. ఇప్పుడు అగ్రికల్చర్ విషయానికి వస్తే, భారతదేశంలోని ప్రధానమైన రాష్ట్రాలు 70 శాతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నాయి. విద్యుత్ ఛార్జీలను ఒకసారి పరిశీలించినట్లయితే, మహారాష్ట్రలో 3 హెచ్.పికి రూ.900లు ఛార్జీ చేస్తున్నారు. వెస్ట్ బెంగాల్ లో 5 హెచ్.పి వరకు మూడు జిల్లాల్లో 535 రూపాయల నుంచి 1444రూపాయలు, మిగిలిన జిల్లాల్లో 660 నుంచి 1640 రూపాయలు, రాజస్థాన్‌లో 3 హెచ్.పి. కి 720 రూపాయలు ఛార్జీ చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :– ముఖ్యమంత్రి గారూ మీరు విద్యుత్ ఛార్జీలు పెంచమని సభలో పూర్వం ప్రకటించి ఇప్పుడు పెంచారు. నేడు మిగతారాష్ట్రాలతో పోల్చడమెందుకు.

మేడమ్ స్పీకర్ :– ముఖ్యమంత్రి గార్ని పూర్తి చేయనీయండి. తరువాత, మీకు క్లారిఫికేషన్స్‌కి అనుమతిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను మాట్లాడడం ప్రారంభించి 5 నిమిషాలైనా కాలేదు. అప్పుడే ఇంటరప్ట్ చేస్తే ఎట్లా ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- హౌజ్‌లో చెప్పిన మాటలకు కట్టుబడి ఉండమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోల్చిచూస్తే, మన రాష్ట్రములో ఈ రోజు 3 హెచ్.పి. కి 250 రూపాయలు ఉండగా, డ్రౌట్ అఫెక్టెడ్ ఏరియాల్లో రెండొందల రూపాయలు ఉంది. మిగిలిన రాష్ట్రాలతో చూస్తే రాజస్థాన్‌లొ రూ.720 లు ఉంది. వెస్ట్ బెంగాల్‌లో రూ.535 నుంచి రూ.1344 లు మూడు జిల్లాలలో మాత్రమే ఉంది. మిగిలిన జిల్లాలలో రూ. 640 నుండి రూ.1640లు అక్కడ ఛార్జీ చేస్తున్నారు. మహారాష్ట్రలో రూ.903లు హెచ్.పి.కి ఉంది. కర్నాటకలో రూ.300 ఉంది. మధ్యప్రదేశ్‌లో 5 హెచ్.పి. వరకు అక్కడ ఫ్రీగా ఇస్తున్నారు. వేరే రాష్ట్రాలలో 5 హెచ్.పి చూస్తే కర్నాటకలో రూ.300లు, మహారాష్ట్రలో రూ.900లు, రాజస్థాన్‌లొ రూ.720లు, కేరళలో యూనీఫామ్‌గా యూనిట్‌కి 5 పైసల చొప్పున్న ఛార్జీ చేస్తున్నారు. 10 హెచ్.పి. విషయం చూస్తే కర్నాటకలో రూ.300లు, మహారాష్ట్రలో రూ.1404లు, వెస్టబెంగాల్‌లో ఒక యూనిట్‌కి రూ.1.33 పైసలు, రాజస్థాన్‌లో రూ.720లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.500లు, డ్రౌట్ అఫెక్టెడ్ ఏరియాల్లో రూ.450లు ఉన్నాయి. మధ్యద్రేశ్‌లొ 5 హెచ్.పి. నుండి 10 హెచ్.పి.కి 720 రూపాయలు ఉంది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి (పులివెందుల):- 5 హెచ్.పి. వరకు విషయం చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను ఇంతకు ముందే చెప్పాను అక్కడ 5హచ్.పి. వరకు ఉచితంగా ఇస్తున్నారు. 10 హెచ్.పి. అంత కంటే ఎక్కువగా తీసుకొంటే కర్నాటకలో 80 పైసలు యూనిట్‌కి ఛార్జీ చేస్తున్నారు. మహారాష్ట్రలోరూ.1404లు,వెస్ట్‌బెంగాల్‌లోరూ.1.33పైసలని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి (పులివెందుల):- 5 హెచ్.పి. వరకు విషయం చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను ఇంతకు ముందే చెప్పాను అక్కడ 5హచ్.పి. వరకు ఉచితంగా ఇస్తున్నారు. 10 హెచ్.పి. అంత కంటే ఎక్కువగా తీసుకొంటే కర్నాటకలో 80 పైసలు యూనిట్‌కి ఛార్జీ చేస్తున్నారు. మహారాష్ట్రలోరూ.1404లు,వెస్ట్‌బెంగాల్‌లోరూ.1.33పైసలని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను ఇంతకు ముందే చెప్పాను అక్కడ 5హచ్.పి. వరకు ఉచితంగా ఇస్తున్నారు. 10 హెచ్.పి. అంత కంటే ఎక్కువగా తీసుకొంటే కర్నాటకలో 80 పైసలు యూనిట్‌కి ఛార్జీ చేస్తున్నారు. మహారాష్ట్రలోరూ.1404లు,వెస్ట్‌బెంగాల్‌లోరూ.1.33పైసలని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

అవసరమైతే నాలుగు రోజులు హౌజ్‌ని అడ్జర్న్ చేసుకొని అక్కడికి వెళ్లి చూసుకొని వద్దామని ఇదివరకే చెప్పాను. రాజస్థాన్ లో రూ.720లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.600లు, డి.పి.ఎ.పి. ఏరియాల్లో రూ. 550లు ఉంది. మొత్తం చూస్తే మధ్యప్రదేశ్‌లో రూ.840లు ఒక హెచ్.పికి ఒక యూనిట్‌కి ఒక రూపాయి ఛార్జీ చేస్తున్నారు. ఇవన్నీ వాస్తవాలు. మధ్యప్రదేశ్‌ని మినహా ఇస్తే వ్యవసాయంలో మూడు హెచ్.పి.కైతే అన్ని రాష్ట్రాల కంటే తక్కువగా ఆంధ్రరాష్ట్రం ఉందని తెలియజేస్తున్నాను. 5 హెచ్.పి.లో అన్ని రాష్ట్రాల కంటే కర్నాటక రాష్ట్రం తక్కువగా ఉంది అక్కడ ఇంకా రేట్లు పెంచలేదు. పంజాబు, తమిళనాడు రాష్ట్రాల గురించి నేను మాట్లాడడం లేదు. 10 హెచ్.పి. విషయంలో కర్నాటకలో ఛార్జీలు పెంచలేదు. వారి కంటే మనమే తక్కువగా ఉన్నామని తెలియజేస్తున్నాను. దేశం మొత్తంలో 10 హెచ్.పి., అబౌ అయితే మన రాష్ట్రమే లోయస్ట్ అని తెలియజేస్తునాను. ఆ విధంగా మొత్తం చూస్తే అన్నీ క్లియర్‌కట్ గా ఉన్నాయి.

అవసరమైతే నాలుగు రోజులు హౌజ్‌ని అడ్జర్న్ చేసుకొని అక్కడికి వెళ్లి చూసుకొని వద్దామని ఇదివరకే చెప్పాను. రాజస్థాన్ లో రూ.720లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.600లు, డి.పి.ఎ.పి. ఏరియాల్లో రూ. 550లు ఉంది. మొత్తం చూస్తే మధ్యప్రదేశ్‌లో రూ.840లు ఒక హెచ్.పికి ఒక యూనిట్‌కి ఒక రూపాయి ఛార్జీ చేస్తున్నారు. ఇవన్నీ వాస్తవాలు. మధ్యప్రదేశ్‌ని మినహా ఇస్తే వ్యవసాయంలో మూడు హెచ్.పి.కైతే అన్ని రాష్ట్రాల కంటే తక్కువగా ఆంధ్రరాష్ట్రం ఉందని తెలియజేస్తున్నాను. 5 హెచ్.పి.లో అన్ని రాష్ట్రాల కంటే కర్నాటక రాష్ట్రం తక్కువగా ఉంది అక్కడ ఇంకా రేట్లు పెంచలేదు. పంజాబు, తమిళనాడు రాష్ట్రాల గురించి నేను మాట్లాడడం లేదు. 10 హెచ్.పి. విషయంలో కర్నాటకలో ఛార్జీలు పెంచలేదు. వారి కంటే మనమే తక్కువగా ఉన్నామని తెలియజేస్తున్నాను. దేశం మొత్తంలో 10 హెచ్.పి., అబౌ అయితే మన రాష్ట్రమే లోయస్ట్ అని తెలియజేస్తునాను. ఆ విధంగా మొత్తం చూస్తే అన్నీ క్లియర్‌కట్ గా ఉన్నాయి.

దేశం మొత్తంలో ఉన్న సర్వీసెస విషయంని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 18,84,571 సర్వీసులు ఉన్నాయి. 2లక్షల60వేలు నిన్ననే వచ్చాయి. ఇవి రెండూ కలిపితే 21లక్షల పైన సర్వీసెస్ ఆంధ్రరాష్ట్రముల ఉన్నాయి. మహారాష్ట్రలో 22లక్షల8వేల738 ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రెండూ సమానముగా ఉన్నాయి. తతిమా అన్ని రాష్ట్రాలతో చూస్తే కర్నాటకలో 11,41,824లు ఉన్నాయి. కేరళలో 3లక్షల53వేల405 సర్వీసెస్‌ఉన్నాయి. అక్కడ50 పైసలచొప్పున ఛార్జీ చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం చిన్న రాష్ట్రం కాదు. ఏరియా సైజ్‌గా చూసినా ఆంధ్రరాష్ట్రం కంటే ఎక్కువగా ఉంది. కానీ అక్కడ మనకంటే 10 లక్షల సర్వీసెస్ తక్కువగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. అక్కడ 12,74,572 సర్వీసెస్ ఉన్నాయి. రాజస్థాన్‌లో 5,90,119 సర్వీసెస్ ఉన్నాయి. ఇది కూడా చిన్న రాష్ట్రం కాదు. వెస్ట్ బెంగాల్‌లో 1,07,238 సర్వీసులు ఉన్నాయి. అంటే మన ఒక జిల్లాతో కంపేర్ చేస్తే సగం ఉన్నాయి. ఈ విధంగా అగ్రికల్చరల్ సర్వీసెస్ ఎక్కడైతే ఉన్నాయో వాటిని కంపేర్ చేసుకొంటే మనతో సమానంగా మహారాష్ట్రలో సమానంగా ఉన్నాయి. మహారాష్ట్ర ట్యారిఫ్ మన ట్యారిఫ్‌త కంపేర్ చేస్తే పోలికే లేదు. మహారాష్ట్రలో 3హెచ్.పి.కి రూ.900లు.

ఉ. 8.50

5 హెచ్.పి కూడా 900 రూపాయలు. 10 హెచ్.పి 1404 రూపాయలు, 10 హెచ్.పి కంటే ఎక్కువయితే 1450 రూపాయలు వుంది. అంటే ఆవిధంగా ఎక్కడికక్కడ చూస్తే , కంపేర్ చేస్తే మీకు నిజాలు తెలుస్తాయని తెలియజేస్తున్నాను. నేను ఇంతకు మునుపే చెప్పాను , ఈరోజు కొన్ని కొన్ని ప్రాంతాలలో పవర్ ఇవ్వలేకపోవడం కూడా వుంది . వెస్ట్ బెంగాల్‌ను మనం చూసినట్లయితే అక్కడ 8 వేల గ్రామాలలో వారు ఇప్పటికీ కరెంటు ఇవ్వలేకపోయారు. అలాగే మధ్య ప్రదేశ్‌లో కూడా కరెంటు ఇవ్వలేకపోయారు. అయితే మహారాష్ట్రలో, గుజరాత్,కర్ణాటక, తమిళనాడు, మన ఆంధ్ర రాష్ట్రాల్లో ఇచ్చామని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ ఫిగర్స్‌ను చూసినప్పుడు . . .

(అంతరాయం)

ఆంధ్ర రాష్ట్రం కూడా భారతదేశంలో భాగమే. ఇది వేరే దేశంలో లేదు. మనం ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసుకోవాలి. పాలసీలన్నీ మనం యూనియన్ గవర్నమెంటుకు అనుగుణంగా పోతున్నాము. వెస్ట్‌బెంగాల్‌లో వ్యవసాయానికి వుండే రేట్లతో ఆంధ్ర ప్రదేశ్‌ను పోల్చిచూసినట్లయితే ,ఆంధ్రప్రదేశ్‌లో 675 కోట్ల రూపాయలు అదనంగా ఒక్క వ్యవసాయంలోనే రైతులు పే చేయవలసి వుంటుందని తెలియజేసుకుంటున్నాను. అలా మనం ముందుకు పోయినట్లయితే, ఈ రేట్లు, ఈ విధంగా ఎందుకు పెరిగాయన్నది ఆలోచించినట్లయితే, హైడల్ మరియు థర్మల్ పవర్స్‌లో ఇంబ్యాలెన్స్ వుండటం మూలంగా, మనకు ఇందులో సమస్య ఏర్పడినట్లు అర్థం అవుతుంది ఆవిధంగా చూస్తే, 1998-99లో ఫిగర్స్ ఇలా వున్నాయి. హైడల్-23.70 వుంది, థర్మల్ 76.30 ఆంధ్రప్రదేశ్‌లో వుంది . కర్ణాటకలో 60.30 హైడల్, 39.70 థర్మల్ వుంది . అలాగే కేరళలో 95.80 హైడల్, 4.20

థర్మల్ వుంది. 95 శాతం హైడల్ వచ్చి యూనిట్ 50 రూపాయలు చార్జ్ చేస్తే , ఈరోజు మేము అక్కడ చౌకగా ఇస్తున్నాము . అంటే వ్యవసాయానికి యూనిట్‌కు 50 పైసలు చొప్పున చార్జ్ చేసారు. అక్కడ వాళ్లకు యివ్వడానికిఅవకాశం వుంది. కానీ అక్కడ ఎవరూ వాడేవాళ్లు లేరు కాబట్టి హైడల్‌తో పోతున్నది. ఇటీవల 350 మెగావాట్స్ నెప్థా కాయంకుల్‌లో పడితే దానిని ఉపయోగించుకోలేని పరిస్థితిలో కేరళ వుందని తెలియజేస్తున్నాను. అది ఎన్.టి.పి.సి. పెట్టింది కానీ దానిని ఉపయోగించుకోవడంలేదు. మధ్య ప్రదేశ్‌లో 13.30 హైడల్, 86.70 థర్మల్ వుంది, మహారాష్ట్రలో 6.50 హైడల్, 93.50 థర్మల్‌వుంది. రాజస్థాన్‌లో 16 శాతం హైడల్ వుంటే, 84 శాతం థర్మల్ వుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా వెస్ట్ బెంగాల్‌లో 2.30 హైడల్ వుంటే 97.70 థర్మల్ వుంది.

(అంతరాయం)

ఇది మీకు ఒక అవగాహనకోసం చెపుతున్నాను. It is not repitition. మీకు ఒక అవగాహన వుండాలి. ఇంతవరకు నన్ను ఎవరూ మాట్లాడనివ్వలేదు. మీకు 5 నిమిషాలు వినే ఓపిక లేదు. నేను వాస్తవాలు చెపుతున్నాను. భయపడి మీరు ఎంత సేపూ నా స్పీచ్‌ని, నా ప్రొసీడింగ్స్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడసిర):- కంపేర్ చేసి చెప్పండి. వద్దని కాదు అలాగే ఆత్మహత్యలు ఎన్ని జరుగుతున్నాయో వాటిని కూడా కంపేర్ చేయండి. మీరు మిగిలిన రాష్ట్రాలను ఆత్మహత్యలతో కూడా కంపేర్ చేయండి. అది మీకు భయం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈరోజు ఈ ఫిగర్స్‌కాకుండా , ధరలలో పెరుగుదల తేడాలు వస్తున్నాయంటే , వ్యవసాయం, ఇండస్ట్రీస్‌లో ఇంబ్యాలెన్స్ మాత్రమే కారణం . ఆవిధంగా చూస్తే మనం ఆంధ్రప్రదేశ్‌లోని ఫిగర్స్ చూస్తే 36 శాతం వ్యవసాయం వుంది. ఇండస్ట్రీస్ 28 శాతం వుంది. కర్ణాటకలో లెక్కలు చూడాలంటే ఇంతవరకూ వాళ్లు ఎనర్జీ ఆడిట్ చేయలేకపోయారు. ఎందుకంటే 11 లక్షల సర్వీసులు వున్నాయి. 51 శాతం వ్యవసాయం చూపించి, 80 శాతం ఇండస్ట్రీ చూస్తున్నారు. కేరళ 4 శాతం వ్యవసాయానికి చూపించారు. 35 శాతం ఇండస్ట్రీస్ చూపిస్తున్నారు. ఎం.పి 39 శాతం వ్యవసాయానికి చూపించి , 21 శాతం ఇండస్ట్రీస్‌కి చూపారు. రాజస్థాన్‌లో 31శాతం మరియు 33 శాతం, మహారాష్ట్రలో 33 శాతం, వ్యవసాయానికి మరియు పరిశ్రమలకు 33 శాతం వుంది. వెస్ట్ బెంగాల్‌లో 15 శాతం వ్యవసాయం వుంది. 27 శాతం ఇండస్ట్రీస్ వుందని తెలియజేసుకుంటున్నాను. అందువల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఎందుకు పెరిగాయని చూసినట్లయితే 1990-91లో 47.46 శాతం హైడల్ పవర్ వుండేది. 52.53 శాతం థర్మల్ పవర్ వుండేది. రాను రాను ఇంబ్యాలెన్స్ అయినాయి . 1991-92లో 41శాతం హైడల్ , 59 శాతం థర్మల్ పవర్, 1992-93లో 35 శాతం హైడల్, 65 శాతం థర్మల్ , 1993-94లో 35 శాతం హైడల్, 65 శాతం థర్మల్, 1994-95లో 32.3 శాతం హైడల్, 67.8 శాతం థర్మల్ వుంది.

(అంతరాయం)

(కాంగ్రెసు సభ్యులంతా చెవులు మూసుకుని కూర్చున్నారు. )

అధ్యక్షా, వాళ్లు వినే పరిస్థితిలో లేరు. వాస్తవాలను వినరూ లేరు. విన్నా అర్థం చేసుకోలేరు. వాటిని డైజెస్ట్ చేసుకోలేరు. నేను చెపితే బాధపడతారు. ఒక సామెత వుంది. ముగ్గురు మూర్ఖుల కథ వుంది. మూడు కోతుల కథవుంది.

(అంతరాయం)

మీ ఇష్టం. మీ ఇష్ట ప్రకారం మీరు చేసుకోండి . వారు మంచిని చూడలేరు, మంచిని వినలేరు, మంచిని మాట్లాడలేరు. నేను ఏమీ బాధపడను. మీరు నన్ను ఎన్నివిధాలుగా ప్రొవోక్‌చేసినా నేను బాధపడను. నేను మొదటిరోజునే చెప్పాను. మీరు ఎన్ని చేసినా , ఎన్ని చెప్పినా ఓపికగా కూర్చుని ప్రజలకు సమాధానం చెప్పడం మాత్రమే తప్ప మరొకటి జరగదని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈరోజు 1995-96లో 21.5 శాతం హైడల్ వుంది. 78.4 శాతం థర్మల్ వుంది. 1996-97లో 23.6శాతం హైడల్, 76 శాతం థర్మల్ వుంది. 1997-98లో 19శాతం హైడల్, 81శాతం థర్మల్ **అయింది.** 1998-99లో17.5 శాతం హైడల్, 82 శాతం థర్మల్ అయింది. 1999-2000లో 17.7 శాతం హైడల్ వుంది. 82 శాతం థర్మల్ అయింది. ఈరోజు ఈ విధంగా పెరగడానిని ఒకసారి మనం చూసినట్లయితే , హైడల్, థర్మల్ పవర్‌లలోని ఇంబ్యాలెన్స్‌సేనని తెలుస్తుంది. హైడల్ పవర్ 35 పైసలు యూనిట్ వస్తున్నది. థర్మల్ పవర్ సరాసరి 1.80 పైసలు యూనిట్ వస్తున్నది. ఆవిధంగా జరగడమే ఈ ఇంబ్యాలెన్స్‌కు కారణం . అందువల్ల రేట్లు పెరగడం జరిగింది. అంతేకాదు వ్యవసాయానికి , పరిశ్రమలకు కూడా ఇంబ్యాలెన్స్ అయ్యాయి. అందువల్ల కూడా ఆంధ్ర రాష్ట్రంలో over a period of time పెరిగే అవకాశం వచ్చిందని తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ వాస్తవాలు. 4, 5 సంవత్సరాలుగా .. .. ..

(అంతరాయం )

మనం కళ్లు మూసుకుని , చెవులకు చేతులు అడ్డం పెట్టుకుని, నోటికి గుడ్డలు పెట్టుకుని , వాస్తవాలను వాస్తవాలుగా అంగీకరించకపోవడం .. .. ..

( అంతరాయం )

ఇవన్నీ వాళ్లకు అలవాటు అయిపోయింది.

ఉ.900

ఆంధ్ర ప్రదేశ్‌లో కన్‌జంప్షన్ విపరీతంగా పెరిగింది.1994-95లో 29,121 మిలియన్ యూనిట్లు వాడితే ఈ రోజు చూస్తే 40,920 మిలియన్ యూనిట్లు వాడాము. అడిషనల్‌గా 11,798 మిలియన్ యూనిట్లు వాడి 40.52 శాతం భారత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో వాడుకోగలిగాము. కర్నాటకలో 10.5 శాతం ఎక్కువ జనరేటు చేసుకొని వాడుకొన్నారు. మహారాష్ట్రలో 20.67 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 10.11శాతం, మధ్యప్రదేశ్‌లో 23.54శాతం, మన రాష్ట్రంలో 5 సంవత్సరాలలో 40 శాతం అదనంగా ఉత్పత్తి చేయడమే కాకుండా కొని కూడా రాష్ట్ర ప్రయోజనలు కాపాడిన ఘనత ఒక్క తెలుగు దేశం పార్టీకే దక్కింది.

(అంతరాయం)

నేను ఓవైసీగారికి అప్పీల్ చేస్తున్నాను. వాళ్లు వాస్తవాలు వినలేకపోతున్నారు. వారు గడచిన 6 రోజులుగా డిస్ట్రబ్ చేస్తున్నారు.

శ్రీ ఎన్.నర్శింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్‌ని తప్పుదోవ పట్టిస్తున్నారు. రోల్ బ్యాక్ చేస్తారా లేదా చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రేట్లు అన్నీ ఎందుకు పెరిగాయని మనం ఒకసారి ఆలోచిస్తే 1994-95లో 34 శాతం హెడల్ వుంటే 66 శాతం థర్మల్ వుంది . అది 2000-2001 సంవత్సరానికి హైడల్ 18 శాతం , థర్మల్ 82 శాతానికి పెరిగిందని మీకు తెలియచేసుకొంటున్నాను. హైడల్‌కు 30 పైసలు ఖర్చు అయితే థర్మల్‌కి సుమారు 1.80 పైసలు చొప్పున యావరేజ్‌న కొంటున్నాము. ఆ విధంగా రేటు పెరగటం జరిగింది. ఇండస్ట్రీస్ కన్‌జంప్షన్ స్టాగ్నేషన్ అయినది. 7వేల మిలయన్ల

యూనిట్స్ కంటే క్రాస్ కావడంలేదు. రేట్లు విపరీతంగా పెరిగాయి .చాలామంది క్యాప్టివ్ జనరేషన్‌కు వెళ్లారు. ఆ విధంగా ఇండస్ట్రీస్ గ్రోత్ మనకు పెరగలేదని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. మన డిమాండు పెరగలేదు. రాష్ట్రంలో 5 సంవత్సరాల నుంచి కోల్ రేట్లు 28 శాతం పెరిగాయి. రైల్వే ఫ్రైట్సు 28 శాతం పెరిగాయి. పర్‌క్యాపిటా కన్‌జంప్షన్ రాష్ట్రంలో బాగా పెరిగిందని నిన్న కూడా చాలా స్పష్టంగా చెప్పాను. 480 యూనిట్స్ మనం వాడుకొంటున్నామని మీకు తెలియచేసుకొంటున్నాను. ఇవి అన్నీ ఒకసారి నేషనల్ ఎజండాలో డిస్‌కస్ చేశాము అన్నీ రాష్ట్రాలు ఒక కాన్‌సెన్సెస్‌కు రావడం జరిగింది. అన్నీ రాష్ట్రాల్లో కూడా డిమాండు బాగా పెరుగుతున్నది, ఉత్పత్తి తగ్గిపోయింది.దీని పైన ఆలోచించినప్పుడు అన్నీ రాష్ట్రాలు ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోవాలని రిఫార్మ్స్ తేవాలని అనుకోవడం జరిగింది. ఆ రిఫార్మ్స్‌కు వచ్చినప్పుడు రెగ్యులేటరీ కమీషన్‌కు ఆ రోజే నిర్ణయం తీసుకోవడం కేంద్రంలో కాని రాష్ట్రంలో కాని రెగ్యులేటరీ కమీషన్లు సెట్‌అప్ చేశారని మీకు తెలియచేసుకొంటున్నాను. దాని ప్రకారం రెగ్యులేటరీ కమీషన్‌ను మనం పెట్టాము .ఈరోజు చాలా మంది రెగ్యులేటరీ కమీషన్ రద్దు చేయమని అన్నారు. ఈరోజు రాజస్థాన్,కర్నాటక,మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌ల్లో రెగ్యులేటరీ కమీషన్లు పెట్టుకొంటే ఇక్కడ మాత్రం రద్దు చేయమని మాట్లాడే పరిస్థితికి మీరు వచ్చారు అంటే ఎంత భాదకరం లేకుండా ఈ విధంగా మీరు పోతున్నారు అంటే దీనిని బట్టే అర్థం అవుతుందని మీకు తెలియచేసుకొంటున్నాను. రెగ్యులేటరీ కమీషన్ అంతా రహస్యంగా చేయలేదు. 80 రోజులు మీరు ఆదోళన చేశారు. అసెంబ్లీ 6 రోజులు పని చేయకుండా చేయగలిగారు. రెగ్యులేటరీ కమీషన్ దగ్గరకు ఎందుకు పోలేదని నేను మిమ్ములను అడుగుతున్నాను. రెగ్యులేటరీ కమీషన్ చట్టాన్ని తీసుకొని వచ్చింది మనం ఈ హౌస్‌లోనే మాకు తెలియదని చెప్పడానికి వీలు లేదు.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, you please keep the House in order. They are the biggest Opposition Party.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు ఊరికే మాట్లాడుతారు . దేశం అంతటా చేయమనండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, రోల్ బ్యాక్ చేస్తారా? లేదా? చెప్పమనండి.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రెగ్యులేటరీ కమీషన్ రహస్యంగా జరగలేదు. రెండు నెలలు డిబేటు చేశారు. తరువాత 107 ఏజన్సీలు కాని రిప్రజంటేటివ్స్ కాని వచ్చి చెప్పారు. రెగ్యులేటరీ కమీషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్సుకో కూడా చెప్పడం జరిగింది. అదే విధంగా 808 కోట్ల రూపాయలు పెంచేదానికి ఆ రోజు ట్రాన్స్‌కో టారిఫ్ ఫైనలైజ్ చేశారని మీకు తెలియచేసుకొంటున్నాను. మొత్తం 9234 కోట్ల రూపాయలు కావాలంటే క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అంత అవసరం లేదు మీ ఇష్టం వచ్చిన ప్రకారంగా పర్చేజ్ చేయడం కరెక్టు కాదు రెగ్యులరైజ్ చేసుకోవలసిన అవసరం వుంది సమర్థవంతంగా పని చేసుకోవాలని చెప్పడం జరిగింది. 8,366 కోట్ల రూపాయల రెవెన్యూ రిక్వైర్‌మెంటు ఖరారు చేశారు. ఆ రేట్ల ప్రకారం 5,448 కోట్ల రూపాయలు వస్తుంది, 2,918 కోట్ల రూపాయలు డిఫిసెట్ వుందని ఎస్టిమేటు చేశారు. అప్పుడు 6 శ్లాబులు ఉండేవి . 0 నుంచి 50, 50 నుంచి 100, 100 నుంచి 200, 200 నుంచి 300,300 నుంచి 400 యూనిట్స్ ఆ మాదిరిగా 6 శ్లాబులు ఉండేవి. ఈ రోజు 4 శ్లాబులు మాత్రమే చేశారు. 0 నుంచి 50, 50 నుంచి 200, 200 నుంచి 400, 400 యూనిట్స్ పైన ఒక శ్లాబ్‌గా చేశారు . ఆ విధంగా చేసిన తరువాత 1073 కోట్ల రూపాయలు అదనంగా రిసోర్సెస్ మొబలైజేషన్ పెడితే డొమిస్టిక్ కన్‌జ్యూమర్సు పే చేయలేని పరిస్థితిల్లో 281 కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చాము. ఈ రోజు డొమిస్టిక్ ఎక్కువ పెరిగింది అందులోను ఇంప్రూవ్‌మెంటు ఇన్‌టర్న్ 500 కోట్ల రూపాయలు పెట్టారు.

ఉ. 9.10

రూ.281 కోట్లు సబ్సిడి ఇచ్చిన తరువాత రూ.792 కోట్లు టారిఫ్ రివిజన్‌లో వచ్చాయి. గవర్నమెంట్ వీధి దీపాలకు, డ్రింకింగ్ వాటర్‌కు, రాష్ట్రంలో ఏవైతే ఆఫీసులు ఉన్నాయో వాటికి రూ.100 కోట్లు మనమే పే చేస్తున్నాము. అయినప్పటికీ ఇంకా సుమారు రూ. 700 కోట్లు దగ్గరదగ్గర టారిఫ్ రివిజన్‌వల్ల ప్రజలపై భారంపడుతుంది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడి రూపేణా రూ.1626 కోట్లు ఇస్తుంది. రూ.738 కోట్లు వడ్డీ క్రింద పే చేస్తున్నాము. ఈ రెండూ కలుపుకుంటే సుమారు రూ.2654 కోట్లు ఈరోజు మనం సబ్సిడీ ఇస్తున్నాము. అంటే ప్రతి ఒక్క నెల సుమారు రూ.200 కోట్లు మనం సబ్సిడి ఇస్తున్నాము. ఇవన్నీ ఇంతకుముందు బడ్జెట్‌లో పెట్టేవారు కాదు. ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాము. అభివృద్ధి కోసం కూడా మిగిలిన డబ్బులు పెట్టాము. ఆ డీటెయిల్స్ అన్నీ మీకు ఇస్తాను. 1996 నుండి 300 యూనిట్ల వరకు పెద్దగా పెంచలేదు. ఆవిధంగా అవన్నీ చేశారు. రేట్లన్నీ చూసి చాలామంది రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వటంలేదని అంటున్నారు. కాంగ్రెస్ హయాంలో, తెలుగుదేశం హయాంలో ఎంతెంత ఇచ్చారో పరిశీలించినట్లయితే మొత్తం విషయం అర్ధమవుతుంది. 1990-91లో ఆరోజున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది రూ.38 కోట్లు, అది కూడా ఎక్సైజ్ డ్యూటిని లోన్‌గా కన్వర్ట్ చేశారు. ఆవిధంగా సబ్సిడి ఇచ్చారు. 1991-92లో రూ.69 కోట్లు సబ్సిడి, అది కూడా కన్వర్షన్ రూపంలోనే ఇచ్చారు. 1992-93లో రూ.130 కోట్లు అడ్జస్ట్ చేశారు. అది కూడా చాలా రకాలుగా చేశారు, 'withdrawal of provision made for NTPC towards futre tariff revision, withdrawal of provision for bad debts, adjustments of excess water royalty, and miscellaneous' అని మొత్తం హెడ్స్‌నుపెట్టి బుక్స్‌లో ఉండే అకౌంట్స్ రూ.130 కోట్లు అడ్జస్ట్ చేశారు తప్ప ఒక్క పైసా కూడా ఆరోజు ఇవ్వలేదు. 1993-94లో రూ.275 కోట్లు ఇస్తే అది కూడా అడ్జస్ట్ చేశారు. ఇంట్రెస్ట్ రిలీఫ్ క్రింద రూ.188 కోట్లు, రూ.2.25 కోట్లు billing on R.E.C. క్రింద, రూ.85 కోట్లు కోఆపరేటివ్ సొసైటీలకు అడ్జస్ట్ చేశారు. రూ.275 కోట్లు ఆరోజు ఆవిధంగా అడ్జస్ట్ చేశారు. 1994-95లో ఈక్విటి రైటాఫ్ చేశాము. అది కూడా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.945 కోట్లు ఈక్విటి ఉంటే అంతా కూడా రైటాఫ్ చేసి 3 శాతం చూపించి ఆవిధంగా ముందుకువెళ్లాము. 1995-96లో రూ.1259 కోట్లు, 1996-97లో గవర్నమెంట్ లోన్ ఉంటే రూ.850 కోట్లు రైటాఫ్ చేశాము. 1997-98లో రూ.1255 కోట్లు , 1998-99లో రూ.2528 కోట్లు, 1999-2000 సంవత్సరంలో రూ.3013 కోట్లు ఇచ్చాము. డబ్బు బయట కూడా బారోచేసి ఆ డబ్బు అంతా ఎ.పి.ఎస్.ఇ.బి.కి మరియు ట్రాన్స్‌కోకు ఇచ్చి రైతులను, వినియోగదారులను పెద్దయెత్తున ఆదుకున్నాము. ఆవిధంగా డబ్బులు ఇచ్చాము, ఆ డబ్బుపై రూ.738 కోట్లు వడ్డీ రూపేణా రాష్ట్ర ప్రభుత్వం పే చేస్తోంది. ఒక్క ట్రాన్స్‌కోకు ఇచ్చిన అప్పులో రూ.735 కోట్లు ఇప్పటికీ ప్రతి సంవత్సరం వడ్డీ రూపేణా ఋణాన్ని రీపే చేయడం కోసం మనం భరాయిస్తున్నాము. అధ్యక్షా, వేరే రాష్ట్రాలలో చూస్తే ఎక్కడా కూడా పెద్దగా పే చేయలేదు. ఒక్క కర్ణాటక మాత్రమే రూ.769 కోట్లు 1999-2000లో పే చేశారు. మిగిలినవారందరూ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నారు. కర్ణాటక రూ.282 కోట్లు , కేరళ రూ.451 కోట్లు, తమిళనాడు రూ.709 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.1966 కోట్లు , రాజస్థాన్ రూ.1123 కోట్లు, ఆంధ్ర రాష్ట్రం అయితే రూ.2387 కోట్లు అడ్జస్ట్‌మెంట్ క్రింద ఇప్పటికే డబ్బు ఇచ్చేశాము. ఇప్పుడు చెబుతున్న టారిఫ్ రేట్లన్నీ కేవలం మూడు రాష్ట్రాల్లోనే రివైజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 4-6-2000న, మహారాష్ట్రలో 20-4-2000న, ఉత్తరప్రదేశ్‌లో 27-7-2000న రివైజ్ చేశారు. కర్ణాటకలో 15-7-1998న రివైజ్ చేశారు. రెండు సంవత్సరాల క్రిందటి రేట్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. రేపు రివైజ్ చేస్తే రేట్లు ఎట్లా పెరుగుతాయో మీరే చూస్తారు. రాజస్థాన్‌లో నవంబర్, 1999లో, మధ్యప్రదేశ్‌లో 1-3-1999న, వెస్ట్‌బెంగాల్‌లో 26-1-1999న రివైజ్ చేశారు. వెస్ట్‌బెంగాల్‌లో ఒకటిన్నర సంవత్సరం ముందున్న రేట్లు ఈరోజు మనవద్ద ఉన్న రేట్ల కంటే ఎక్కువన్న విషయం మనందరం గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా,............

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ విషయాల్లో ఎవరైనా సభ్యులకు ఏమైనా అభ్యంతారాలుంటే నాకేవిధమైన అభ్యంతరం లేదు. నిన్న చెప్పాను, ఈరోజూ చెబుతున్నాను. ఒక హౌస్ కమిటి వేయండి, అవసరమైతే అసెంబ్లీని అడ్‌జర్న్ చేసి మీరు పంపించగలిగితే ఆ ఆరు రాష్ట్రాలు చూసిన తరువాత నిర్ణయం చేద్దామంటే నాకేమీ అభ్యంతరం లేదు. మీరందరూ ఒప్పుకోండి . కావాలంటే అన్ని రాష్ట్రాలు చూద్దాం. ఆయా రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఎంత ఇస్తున్నారు, డొమెస్టిక్‌కు ఎంత ఇస్తున్నారు అనే విషయాలు ఎనలైజ్ చేద్దాం.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా,............

(అంతరాయం)

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు: ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటిసారి మనమే పెంచినట్లు, ఇంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచనట్లు మాట్లాడుతున్నారు. వారు 1-11-1990న 15% పెంచారు, 1-1-1992న 22% పెంచారు, 1-12-1992న 18% పెంచారు. 1-1-1992 మరియు 1-12-1992 రెండూ ఒకే సంవత్సరం అనుకుంటాను. అంటే ఒకే సంవత్సరంలో 40% పెంచిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఆవిధంగా వారు పెంచారు. ఆరోజు పెంచిన దానితో పోల్చి చూస్తే ఈరోజు పెంచింది కేవలం 14.5 శాతం మాత్రమే. 14.5 శాతం పెంచితేనే వారంతా అసలు పెంచనేకూడదని, మీరసలు మాట్లాడనేకూడదని, రోల్ బ్యాక్ అని, ఒక్క మాటలో చెప్పమని అసెంబ్లీని స్థంభింపచేశారు. ఆ పద్ధతిని మీరు ఏవిధంగా సమర్థించుకోగలరు? సమర్థించుకోలేరు. చాలామంది మాట్లాడారు. వీరంతా మాట్లాడేప్పుడు ట్రాన్సిమిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఆంధ్రరాష్ట్రంలో బాగా పెరిగిందని మాట్లాడారు. ఆ ఫిగర్స్ అన్నీ ఆరోజు ఎస్టిమేట్ చేశారు. నాకు కూడా అదే చెప్పారు. వ్యవసాయం బాగా పెరిగిందని, విద్యుత్‌చౌర్యం అన్ని రంగాలు కలిపి 18 శాతం ఉండగా మిగిలినదంతా వ్యవసాయరంగంలోనే వినియోగించబడుతుందని చెప్పారు. వ్యవసాయదారులే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారంటూ మిగిలినదంతా వ్యవసాయరంగానికే అన్వయించారు. ఆ ఎస్టిమేషన్‌కు ఏవిధంగా వచ్చారంటే సమాధానం చెప్పలేకపోయారు. వ్యవసాయానికి ఇచ్చే మీటర్స్, 11 కె.వి., 133 కె.వి., 220 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడైనా క్రొత్తగా పెట్టారా అంటే సమాధానం చెప్పలేకపోయారు. మొత్తం వ్యవసాయానికి అంటగట్టారు. ఇది మంచి పద్ధతి కాదని చెప్పాను. అందరు చేసే పాపం మొత్తం వీరొక్కరి మీదే వేయకూడదని మరలా ఎస్టిమేట్ చేయాలనే ప్రయత్నంచేశాము. ఆ ప్రయత్నం చేసిన తరువాత ఇప్పుడు రెగ్యులేటరి కమిషన్ వచ్చింది. ఈరోజు ఈ విషయాన్ని మీరు పరిశీలిస్తే 18.85%గా చెప్పుకున్న తరువాత 36.97%కు అది పెరిగింది. వేరే రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఒరిస్సాలో 22% క్లైయిమ్ చేశారు, అది ఇప్పుడు 50 శాతానికి పెరిగింది. రాజస్థాన్ 22.5% నుండి 43% అయినది. కర్ణాటక 17.4% క్లైయిమ్ చేస్తే అది 42% అయినది. మొన్న కర్ణాటక ఛీఫ్ మినిస్టర్ మాట్లాడుతూ 48% ఉందని ఆయనే ఒప్పుకున్నారు. వెస్ట్‌బెంగాల్ 18% కాస్తా 42%కు పెరిగింది.

ఉ 9.20

అదేమాదిరిగా మహారాష్ట్రలో 15.2 శాతం వుంటే అది 31.8 శాతానికి పెరిగింది. ఇవన్నీ వాస్తవాలు . రెగ్యులేటరీ కమిషన్ లేదు కాబట్టి, మనం ఏమైనా చెప్పవచ్చని, అన్‌అకౌంట్, ఆడిట్ లేదు కాబట్టి వ్యవసాయానికి మారుస్తూ వచ్చారు. ఈరోజు చూస్తే, కర్నాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ లిమిటెడ్(కెటిపిసిఎల్)లో వెయ్యి కోట్ల రూపాయల మేరకు థెఫ్ట్, పిల్‌ఫరేజ్ క్రింద పోతోందని స్టేట్‌మెంటు రావడం జరిగింది. ఈవిధంగా జరుగుతున్నపుడు, దీన్ని ఏవిధంగా రెవ్యూ చేయాలని ఆలోచించి, చాలావరకు ఇవన్నీ కంట్రోలు చేస్తే తప్ప సాధ్యం కాదని, మొత్తం థెఫ్ట్ మీద, రెగ్యులరైజేషన్ మీద కాన్‌సంట్రేట్ చేశాము . రాష్ట్రంలో ఒక వారంలో ఈ కార్యక్రమాన్ని పెట్టుకుని, మొత్తం ఎవరైతే ఇల్లీగల్‌గా, అన్‌ఆథరైజ్‌డుగా సర్వీసెస్ పెట్టుకున్నారో వారంతా

రెగ్యులరైజ్ చేసుకోవాలని చెప్పాం, దీన్ని కూడా మీరు అపోజ్ చేశారు. ఎవరినీ రెగ్యులరైజ్ చేసుకోనీయలేదు. మీరు ఆబ్జెక్షన్ చేసినా ప్రజలు ముందుకు వచ్చారు, 19,88,323 డొమెస్టిక్ సర్వీసులను రెగ్యులరైజ్ చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇందులో ఇల్లీగల్‌గా, అనుమతి లేకుండా వున్న సర్వీసులు 9,01,622 వున్నాయి, అంటే అవి 45.3శాతం వున్నాయి, న్యూ కనెక్షన్స్ 10,86,701 అంటే అవి 54.65శాతం వున్నాయి. అదేమాదిరిగా 73శాతం సర్వీసెస్‌కు అంటే సుమారు 1,40,442 సర్వీసెస్‌కు రాష్ట్రంలో ఒక్క పోల్ కుడా అవసరం లేకుండా డైరెక్ట్‌గా కనెక్షన్ ఇవ్వవచ్చు, ఇపుడే 11లక్షలు యిచ్చాం, పోల్ నుంచి డైరెక్ట్‌గా కనెక్షన్ తీసుకుని మీటర్లు మాత్రం పెట్టలేదు, రెగ్యులరైజ్ చెశాం, యావరేజ్ కన్‌జమ్షన్ తీసుకుని బిల్లు వేస్తున్నాము, ఈ 11 లక్షలను రెగ్యులరైజ్ చేసి, మిగతా వాటిని కుడా త్వరలో రెగ్యులరైజ్ చేయబోతున్నాం . ఒక పోల్ కావలిసినవి 1.40 లక్షలున్నాయి, అవి కూడా నవంబర్‌లోపల రెగ్యులరైజ్ చేయాలని పెట్టుకున్నాం, ఆవిధంగా రాష్ట్రంలో 19,88,323 సర్వీసుల్లో 16 లక్షల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తున్నాం, ఇంకా 3.80 లక్షలు వున్నాయి, వాటిని ఏవిధంగా చేయాలో, ఎంత మెటీరియల్ కావాలో వర్కవుట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మొత్తం రెగ్యులరైజేషన్‌ను ఒకసారి చూస్తే, వ్యవసాయంలో 2.62 లక్షల సర్వీసులు రెగ్యులరైజేషన్‌కోసం వచ్చాయి, ఇవి గాకుండా 32,967 సర్వీసులకు సంబంధించి లోడు పెంచుకోవడానికి అనుమతి కోసం అప్లికేషన్స్ పెట్టుకున్నారు, ఇవి కూడా తీసుకుని ప్రాసెస్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులందరికీ అవకాశం యిచ్చాం, రెగ్యులరైజ్ చేసుకోవాలని చెప్పాం, ఒకసారి రెగ్యులరైజ్ చేసుకోకుంటే, రాబోయే రోజుల్లో ఇంకా చాలా కఠినంగా పనిష్మెంటు వుంటుందని చెప్పి ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చాం, చట్టాన్ని అమల్లోకి తెచ్చేముందు ప్రజలకు కూడా ఒక సారి అవకాశం యివ్వాలని చెప్పి వారం రోజుల్లో ఇల్లీగల్, అన్‌ఆథరైజ్డ్ కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసుకోవాలని చెప్పాం . ఎవరైతే ఇల్లీగల్‌గా విద్యుత్‌ను వాడుకుంటున్నారో, వారందరినీ ఈ కొత్త చట్ట పరిధి కిందకు తీసుకువచ్చి గట్టి యాక్షన్ తీసుకోబోతున్నాం . ఈ చట్టాన్ని మీరు ఒకసారి చూస్తే, ఇంతకుముందు పనిష్మెంటు మూడు సంవత్సరాలుంటే, ఈ కొత్త చట్టం ప్రకారం మూడు నెలల నుంచి అయిదు సంవత్సరాల వరకు మాండేటరీ కింద ఇంప్రిజన్‌మెంటు పెట్టాం, ఇంతకుముందు మాండేటరీ కాదు, ఇపుడు ఇంప్రిజన్‌మెంటును ఒక మాండేటరీ కింద పెట్టాం, ఇంతకుముందు వెయ్యి రూపాయల ఫైన్ వుంటే, ఇపుడు, అయిదువేల నుంచి యాభై వేల వరకు పెట్టాం, మొదటిసారిగా ఈశాఖకు సంబంధించి ఎవరైతే ఉద్యోగులు, అధికారులున్నారో, వారందరినీ కూడా ఈ చట్టపరిధి కిందకు తీసుకొచ్చాం, ఎవరైనా ఉద్యోగి, లేదా అధికారి ఎపుడైనా ఎవరితోనైనా కొల్యూడ్ అయితే, వారు దొంగ కరెంటును వాడితే వారికి కూడా ఇది వర్తింపజేసి యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. ఎవరైతే రెండు సంవత్సరాలు దొంగ కరెంటును వాడి పట్టుబడ్డారో, వారందరినీ డీబార్ చేశాం, వారికి రెండు సంవత్సరాల వరకు కరెంటును ఇవ్వడం లేదని తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా ఇండస్ట్రీస్‌కైతే కె.వి.కి 20వేల రూపాయల చొప్పున ఫైన్ వేస్తున్నాం, కమర్షియల్ సర్వీసులకు కె.వి.కి రూ.10వేలు, వ్యవసాయానికి సంబంధించి హెచ్.పి. కి రూ.2వేలు, అదర్ కేటగిరీస్‌కు రూ.4వేలు ఫైన్ వేస్తున్నాం . ఒకసారి ఎవరైనా దొంగ కరెంటు వాడి పట్టుబడితే, వారంతా ప్రిపెయిడ్ మీటర్స్ పెట్టుకోవాలి, ముందుగానే డబ్బులు పే చేయాలి, లేకపోతే యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా చెప్పాం .

ఈరోజు స్పెషల్ ట్రిబ్యునల్స్‌ను జిల్లా స్థాయిలో పెట్టి, వాటికి అడిషనల్ సెషన్స్ జడ్జీలను ఏర్పాటు చేసి ట్రయల్ చేయమన్నాం, రూ.5 లక్షల కంటె తక్కువ అఫెన్స్ కిందకు వచ్చే కేసులన్నింటినీ జిల్లా స్థా యిలో డీల్ చేస్తారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో స్పెషల్ కోర్టును పెట్టాం, అందులో ఐదు మంది మెంబర్స్‌ను పెట్టాం, రెండు బెంచెస్‌ను పెట్టి ఎప్పటికపుడు రూ.5లక్షలకు పైన వుండే అప్పీల్స్‌ను వారు డిస్పోజ్ చేస్తారు. రాష్ట్రం మొత్తం మీద ఏ కేసైనా ఆరు నెలల కాలంలో డిస్పోజ్ కావాలనే రూల్ పెట్టి కేసులను డిస్పోజ్ చేయబోతున్నాం. విద్యుత్‌కు సంబంధించిన విషయాలను స్ట్రీంలైన్ చేయడానికి, కమర్షియల్ సర్వీసులను చూడడానికి, భన్వర్‌లాల్ అనే వ్యక్తిని జాయింట్ ఎం .డి.గా పెట్టడం జరిగింది, అదేవిధంగా

దుర్గాప్రసాద్‌కు ఇండిపెండెంట్ అథారిటి ఇచ్చి ఎవరు తప్పు చేసినా యాక్షన్ తీసుకునే విధంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను క్రియేట్ చేసి ఆయనకు విస్తృత అధికారాలు ఇవ్వడం జరిగింది.

మొట్టమొదటిసారిగా అదిలాబాదులో ఒక ఎంప్లాయి కొల్యూడ్ అయితే, అతన్ని అరెస్ట్ చేసి అబ్బెట్టర్ క్రింద కేసు పెట్టాం . నెల్లూరులో ఆరుగురు ఎం .ఆర్.టి . ఉద్యోగులు కొల్యూడ్ అయితే వారిని అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేశాం . అదేమాదిరిగా తిరుపతిలో ఒక ఉద్యోగిని అరెస్టు చేసి, అతన్ని సస్పెండు చేశాం . అదేవిధంగా విశాఖపట్నంలో ఒక డి.ఇ. ఇంట్లో దొంగ కరెంటు వాడుతుంటే, సర్వీసు ఆయన భార్య పేరు మీద వుంది, ఆవిడను అరెస్టు చేసి, అతన్ని సస్పెండ్ చేయడం జరిగింది.

ఈ చట్టం పెట్టడమే గాకుండా, రాష్ట్రం మొత్తం మీద ట్రాన్స్‌మిషన్‌గాని, డిస్ట్రిబ్యూషన్‌గాని వీటన్నింటికీ మీటర్లు పెట్టాలి. ఈరోజు రాష్ట్రంలో ట్రాన్స్‌కో కు పవర్ ఎక్కడి నుంచి కొంటున్నామో, అక్కడ నుంచి కన్జ్యూమర్ వరకు మీటర్లు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. ఆవిధంగా 400 కె.వి., 220 కె.వి. గాని, 133 కె.వి.గాని, 33 కె.వి.గాని, 11 కె.వి.గాని, వీటన్నింటికీ మీటర్లు పెట్టి ఎప్పటికపుడు ట్రాన్స్ మిషన్ లాస్ ఎంత వుంది, సబ్‌ట్రాన్స్‌మిషన్ లాస్ ఎంతవుంది, డిస్ట్రిబ్యూషన్ లాస్ ఎంత వుందనే విషయాన్ని వాటిద్వారా ఎనలైజ్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. 115 టౌన్లలో ఏవిధంగా కమర్షియల్ లాస్ వస్తుందో ఎనలైజ్ చేస్తున్నాం, ఇప్పటికే చాలావరకు కంట్రోల్ చేయగలిగాం, ఇంకా కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం, ఇంతకు ముందు అయితే, 15, 20, 30 శాతం లాస్ వుండేది, ఇపుడు కూడా కొన్ని ప్రాంతాల్లో వుంది. నేను ఒక్కటే మిమ్మల్నందరినీ కోరుతున్నాను, దయచేసి మీరందరూ సహకరించండి, తప్పకుండా కరెంటు థెఫ్ట్‌ను కంట్రోల్ చేయగలుగుతామని తెలియజేసుకుంటున్నాను.

అర్బన్ ఏరియాలో మీటర్లున్నాయి, ఎవ్వరూ తప్పించుకోలేరు, నేను అధికార యంత్రాంగానికి కుడా చెప్పాను, లైన్‌మెన్ దగ్గర నుంచి మీపరిధిలో మీరు బాధ్యతగా వుండాలని ఎకౌంటబిలిటీని వారిమీద పెట్టాం . ఎంత కరెంటు ట్రాన్స్‌ఫర్ అయింది, ఎంత కరెంటు కిందకు పోయింది, ఎంత డబ్బు కలెక్ట్ అయింది, రెవెన్యూ కలెక్షన్ గ్యాప్ ఉంటే ఆవిధంగా ఎందుకు వుంది, ఎందుకు సమర్థవంతంగా పని చేయలేకపోతున్నారు, అనేవి చూసి పని చేయకపోతే సంబంధిత ఉద్యోగిపై చర్య తీసుకుంటున్నాం, ఆవిధంగా ఉద్యోగులను బాధ్యులను చేస్తున్నాము. అదేవిధంగా 115 టౌన్లకు సంబంధించి నెలకోసారి, లేదా రెండు నెలలకు ఒకసారి ఎనర్జీ ఆడిట్‌ను పబ్లిష్ చేయడం, జిల్లాల వారీగా యివ్వడం జరుగుతోంది. ట్రాన్స్‌మిషన్ లాస్‌గాని, సబ్‌ట్రాన్స్‌మిషన్ లాస్‌గాని, డిస్ట్రిబ్యూషన్ లాస్‌గాని, వీటన్నింటినీ కుడా పబ్లిష్ చేయబోతున్నాం . వ్యవసాయానికి సంబంధించి 40 వేల ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెట్టి, వాటిని ర్యాండమ్‌గా తీసుకొని, ఎంత కరెంటు వ్యవసాయానికి పోతున్నదో ఎనలైజ్ చేయబోతున్నాం . ఈవిధంగా రాష్ట్రమంతటా ఒక పద్ధతిని పెట్టి కరెంటు థెఫ్ట్‌ను కంట్రోలు చేస్తున్నాం . రాష్ట్రంలో ఎంత గొప్పవారైనా సరే వారు దొంగతనంగా కరెంటును వాడుకుంటే వారికి శిక్ష తప్పకుండా పడుతుందనే పద్ధతిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఎవ్వరు కూడా తప్పించుకోజాలరని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు ఇక్కడ చాలా మంది మాట్లాడారు . వినియోగదారులు ఎవరైతే వున్నారో, వారిని నేను అర్థ చేసుకోగలను. ఈరోజు కన్జ్యూమర్స్ బాధపడేదేమంటే, మేమంతా నిజాయితీగా బిల్లులు పే చేస్తున్నాం, దొంగ కరెంటు వాడుకునే వారి బిల్లులను కూడా మేమే కట్టాలా? అని ఆలోచిస్తున్నారు. నేను నిన్నమీటింగులో కూడా చెప్పాను, ఈ సభలో కూడా చెప్పాను, నిజాయితీగా బిల్లులు కట్టే వారిమీద భారం వేయడం కరెక్టు కాదు . ఎవరైతే దొంగ కరెంటు వాడుకుంటూ, పెద్దమనుష్యుల్లా చెలామణి అవుతున్నారో వారి మీద తప్పకుండా యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. నేను వినియోగదారులకు, ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను . అవసరమైతే ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏవిధంగా కరెంటును వాడుతున్నారు, ఎంత దొంగ కరెంటు వాడుతున్నారు, ఎంత మీటరింగ్ అవుతోంది, మొత్తం ఎన్ని సర్వీసులున్నాయనే విషయాన్ని కూడా ఎనలైజ్ చేస్తున్నాం .

వినియోగదారులకు, డ్వాక్రా మహిళలకు, వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను, ఎక్కడైనా ఎవరైనా దొంగ కరెంటు వాడుకుంటే మనమంతా బాధ్యత తీసుకోవాలి, ఆవిధంగా దొంగ కరెంటు బిల్లును రేపు మనమే పే చేస్తాం, మనం పే చేయకపోతే ప్రభుత్వం పే చేస్తుంది, ప్రభుత్వం పే చేసే డబ్బులు కూడా ప్రజల డబ్బే నని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆవిధంగా మనం పూర్తిగా కంట్రోల్ చేయగలిగితే రాబోయే రెగ్యులేటరీ కమిషన్‌లో మళ్లీ రేట్లు సవరించే అవకాశం ఉంది.

రెగ్యులేటరీ కమిషన్ ఏదైతే ఉందో, అది ప్రతి సంవత్సరం జనవరిలో సమావేశమై, ఆసంవత్సరానికి రేట్లను నిర్ణయిస్తారు, ఈ సంవత్సరానికి నిర్ణయించిన రేట్లు ఈ సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయి. ముందు కూడా చెప్పాం, ఈ సంవత్సరం అంతా విన్న తర్వాత మళ్లీ రేట్లను ఫైనలైజ్ చేస్తారు. ఇక్కడే కాదు, ప్రపంచమంతా రెగ్యులేటరీ కమిషన్ ఇదే పద్ధతిలో పనిచేస్తుంది. ఒక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్‌ను మార్చి నుంచి ఫిబ్రవరి వరకు నిర్ణయిస్తారని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః- ముఖ్యమంత్రిగారిని వాస్తవాలను చెప్పమనండి, అవాస్తవాలు చెప్పవద్దనండి.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడుః- దయచేసి కూర్చోండి, ఈరోజు రేట్ల విషయంలోనే కాదు, చాలా సందర్భాలలో కాంగ్రెస్‌పార్టీ వారు ఎంత దుష్ప్రచారం చేశారంటే..

శ్రీ డి.నాగేందర్ః- మీకన్నా తక్కువే .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడుః- అలవాటైన వారికి చెవులు మూసుకున్నా, నోరు మూసుకున్నా, అవే వినబడుతుంటాయి.డొమెస్టిక్‌లో 3 శాతం నుంచి 4 శాతం, 7 శాతం ఈవిధంగా డిఫరెంట్ స్లాబుల్లో డిఫరెంట్ స్థాయిల్లో పెరిగింది, యూనిఫార్మ్‌గా ఎందుకు పెరగలేదంటే, ఇంతకుముందు ఆరు స్లాబులు వుంటే, వాటిని యిపుడు నాలుగు స్లాబులు చేశారు.

ఉ. 9.30

ఒక వద్ద ఎక్కువ పెరిగింది. ఒక వద్ద తక్కువ పెరిగింది. మొత్తం చూస్తే 70 నుంచి 100 యూనిట్స్ వరకు 79 శాతం వరకూ పెరిగింది. 101 యూనిట్స్ అయితే మళ్లీ పెరిగింది 31 శాతం . అదే విధంగా 175 యూనిట్స్ నుంచి 200 యూనిట్స్ వరకు 55 శాతం పెరిగింది. అదే కాకుండా 290 యూనిట్స్ నుంచి 300 యూనిట్స్ వరకు 52 శాతం పెరిగింది. 301 యూనిట్స్ 10 శాతం పెరిగింది. 201 యూనిట్స్ నుంచి 22 శాతం పెరిగింది. 400 యూనిట్స్ వద్ద 22 శాతం పెరిగింది. ఇవన్నీ ఎందుకు వచ్చాయంటే స్లాబ్ రేట్స్ మారాయి కనుక దాని ప్రకారం వచ్చాయి. అందుకే ఆలోచించి పదే పదే విజ్ఞప్తి చేశాను. రాబోయే రెగ్యులేటరీ కమిషన్‌లో జనవరిలో 6 స్లాబ్స్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. తగ్గించమని కోరుతాము. ఎవరికి ఎక్కువ పెరిగిందో వారికి తగ్గించడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని ఎన్నో సందర్భాలలో చెప్పాను. ఈ హవుస్ ద్వారా కూడా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంత సబ్సిడీ ఇవ్వాలో అంతా ఇచ్చాము. కానీ రెగ్యులేటరీ కమిషన్ వారు పెంచారు. స్లాబ్స్ తగ్గించారు. దీని వల్ల కొంత ఇబ్బంది వచ్చింది. వాస్తవమే. ఇంతకు ముందు నాన్‌టెలిస్కోపిక్ విధానం ఉండేది. ఇప్పుడు టెలిస్కోపిక్ విధానం వచ్చింది. నాన్ టెలిస్కోపిక్ విధానం నుంచి టెలిస్కోపిక్ విధానానికి వచ్చినప్పుడు రేట్లలో ఎక్కువ పెరిగినట్లు ఉంది కానీ ఓవరాల్‌గా చూస్తే ఈ రేట్స్ ఉన్నాయి. నాన్ టెలిస్కోపిక్ విధానం నుంచి టెలిస్కోపిక్ విధానానికి కన్వర్ట్ చేసిన తరువాత ఈ రేట్స్ ఫిక్స్ చేశాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I am sending this bill to you. In respect of one, Mr.A.M. Joshi for the month from June to July the bil is Rs.1167.00.

His house number is 2-1-447/1, New Nallakunta. This is based on non-telescopic formula. For the month from July to August he got bill for Rs.1,00,487.00. What is this? Let him kindly answer on this. I am sending this bill to you, Madam Speaker.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఇప్పుడు ఒవైసీ గారు చెప్పిన తరువాత చెప్పడం కాదు. పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని బిల్స్ ఈ విధంగా వచ్చినప్పుడు నేను స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాను. వెరిఫై చేసి, తప్పు ఉంటే, తప్పు చేసిన వారిని సస్పెండ్ చేయడం , డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని పదే పదే చెప్పాను. మొన్న కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. దీని మీద కూడా యాక్షన్ తీసుకుని ఒవైసీ గారికి తెలియపరుస్తాను. కొందరు కావాలని తప్పు చెయ్యవచ్చు 'మీ వంటి వారు చెబితే', ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవచ్చు. కొందరికి డిపార్ట్‌మెంట్‌లో అలవాటయింది. ఇటువంటి తప్పుడు పనులు చేసే వారు ఉన్నారు. ట్రాన్స్‌కో బ్రహ్మాండంగా పని చేస్తోంది. తప్పులు చెయ్యరు అని నేను చెప్పడు లేదు. ఎప్పుడూ కూడా చెప్పలేదు. చేసిన మార్పులు చెప్పాను. చేయవలసింది చాలా ఉంది. అందరూ సహకరిస్తే తప్పకుండా చేస్తాను. తప్పునిసరిగా మళ్లీ ఇన్ఫర్మేషన్ఇస్తానని తెలియచేస్తున్నాను.

:ఇంటరప్షన్స్ః

డొమెస్టిక్ సెక్టార్‌లో ఇవన్నీ వచ్చిన తరువాత చూస్తే , 50 యూనిట్స్ వాడే వారికి సంబంధించి ఈ రోజున రు. 64 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాము. అదే విధంగా ఈ రోజు చూస్తే రు.67.50 పైసలు 50 యూనిట్స్‌కు పే చేస్తే, దానిలో సబ్సిడీ టోటల్‌గా రు.126.50 ఉంది. క్రాస్ సబ్సిడీ క్రింద రు. 64 ఇస్తే, రు. 62.50 గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నాము. 50 యూనిట్స్ వరకు భారతదేశంలో కృడా లేనంతగా మన రాష్ట్రంలోనే పెరిగింది

:ఇంటరప్షన్స్ః

డొమెస్టిక్ సెక్టార్‌లో ఇవన్నీ వచ్చిన తరువాత చూస్తే , 50 యూనిట్స్ వాడే వారికి సంబంధించి ఈ రోజున రు. 64 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాము. అదే విధంగా ఈ రోజు చూస్తే రు.67.50 పైసలు 50 యూనిట్స్‌కు పే చేస్తే, దానిలో సబ్సిడీ టోటల్‌గా రు.126.50 ఉంది. క్రాస్ సబ్సిడీ క్రింద రు. 64 ఇస్తే, రు. 62.50 గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నాము. 50 యూనిట్స్ వరకు భారతదేశంలో కృడా లేనంతగా మన రాష్ట్రంలోనే పెరిగింది

డొమెస్టిక్ సెక్టార్‌లో ఇవన్నీ వచ్చిన తరువాత చూస్తే , 50 యూనిట్స్ వాడే వారికి సంబంధించి ఈ రోజున రు. 64 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాము. అదే విధంగా ఈ రోజు చూస్తే రు.67.50 పైసలు 50 యూనిట్స్‌కు పే చేస్తే, దానిలో సబ్సిడీ టోటల్‌గా రు.126.50 ఉంది. క్రాస్ సబ్సిడీ క్రింద రు. 64 ఇస్తే, రు. 62.50 గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నాము. 50 యూనిట్స్ వరకు భారతదేశంలో కృడా లేనంతగా మన రాష్ట్రంలోనే పెరిగింది
రు. 64 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాము. అదే విధంగా ఈ రోజు చూస్తే రు.67.50 పైసలు 50 యూనిట్స్‌కు పే చేస్తే, దానిలో సబ్సిడీ టోటల్‌గా రు.126.50 ఉంది. క్రాస్ సబ్సిడీ క్రింద రు. 64 ఇస్తే, రు. 62.50 గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నాము. 50 యూనిట్స్ వరకు భారతదేశంలో కృడా లేనంతగా మన రాష్ట్రంలోనే పెరిగింది
అన్నారు. మన కంటే 11రాష్ట్రాలలో హయ్యస్ట్ ఉంది. 37 యూనిట్స్ వాడేవారికి ఎవరికీ కూడా ఒక్క పైసా కూడా పెరగలేదు. అటువంటి వారు 42 లక్షల మంది ఉన్నారు.

ఃఇంటరప్షన్ః

శ్రీ నోముల నర్సింహయ్యః ఆ వివరాలు దయచేసి సభలో పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను చెప్పిన ఫిగర్స్ లెక్కలోనే. గుర్తు పెట్టుకోవాలి. 100 యూనిట్స్ ఉన్న వారు రు. 2.15 పైసలు చెల్లిస్తే, 128 పైసలు క్రాస్ సబ్సిడీ, 125 పైసలు గవర్నమెంట్ సబ్సిడీ, టోటల్‌గా రు. 2.53 పైసలు సబ్సిడీ ఉందని తెలియచేస్తున్నాను. 150 యూనిట్స్ కి రు. 3.63 చెల్లిస్తే , 192 పైసలు క్రాస్ సబ్సిడీ, 187 పైసలు గవర్నమెంట్ సబ్సిడి మొత్తం రు.3.79 పైసలు సబ్సిడీ ఇస్తున్నాము. 200 యూనిట్స్ వరకు చూస్తే రు. 5.10 పైసలు పే చేస్తుంటే, దానిలో 256 పైసలు క్రాస్ సబ్సిడీ, 250 పైసలు గవర్నమెంట్ సబ్సిడీ టోటల్‌గా రు. 5.06 పైసలు మనం సబ్సిడీ క్రింద చెల్లిస్తున్నాము.

ఉ. 9.40

అదీ కాకుండా ఈరోజు మనం చూస్తే డొమెస్టిక్ మొత్తం ఒకసారి చూసినప్పుడు రాష్ట్రం మొత్తం మీద ఎ.పిఆర్.సి లెక్క వేసుకున్నదాని ప్రకారం 803 డొమెస్టిక్ ఉంది. క్రాప్ సబ్సిడీ 1181 ఉంది. గవర్నమెంట్ సబ్సిడీ 781 డొమెస్టిక్, 725 వ్యవసాయానికి ఉంది. ఎఫిషియన్సీ గెయిన్స్ వచ్చి డొమెస్టిక్ నుంచి రు.186 కోట్లు చేయమని, వ్యవసాయం నుంచి రు.139 కోట్లు చేయమని ఆదేశాలు ఇచ్చారు. ఆ విధంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ప్రకారం ఏ విధంగా యావరేజ్ కాస్ట్ ఆఫ్ సప్లయ్ పర్ యూనిట్ లెక్క వేసుకుంటే 496 పైసలు అవుతుంది. కన్స్యూమర్ ప్రైస్ అయితే 213 పైసలు పే చేస్తున్నారు. 43 శాతం ఇప్పుడు కూడా మనకు సబ్సిడీ ఉందని చెప్పడం జరిగింది. డొమెస్టిక్ మాత్రం 43 శాతం సబ్సిడీ ఉంది. అదేమాదిరిగా వ్యవసాయానికి 236 పైసలు ఒక యూనిట్ అయితే ఈ రోజు 30 పైసలు పే చేస్తున్నారు. ఆ విధంగా 12.07 శాతంం మాత్రం పే చేస్తున్నారు. మిగిలింది అంతా కూడ సబ్సిడీ ఉంది. ఆ విధంగా 87 శాతం వ్యవసాయానికి మనం ఈ రోజు సబ్సిడీ ఇస్తున్నాము.

అధ్యక్షా, 4 సంవత్సరాలలో వ్యవసాయాన్ని పూర్తిగా కాపాడగలిగాము. లో వోల్టేజ్ లేకుండా చేశాము. మెషీన్స్ కాలిపోవడం తగ్గింది. పంట బాగా పండింది. పోయిన సంవత్సరం అయితే 689 మండలాల్లో కరువు ఉన్నా రికార్డు ప్రొడక్షన్ వచ్చింది. ఆ విధంగా 132 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్ వరకు ప్రొడక్షన్ రావడం జరిగింది. అదే విధంగా 1988-89 లో తెలుగు దేశం పార్టీ హయాములో 129 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్ ఉంటే మొట్టమొదటిసారిగా కరువు ఉన్నా 132 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది. అదే మాదిరిగా1998-99 లో 149 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్ వచ్చాయి. ఈ సంవత్సరం 164 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్‌గ్రెయిన్స్‌ని ఉత్పత్తి చేయాలని ఒక నిర్ణయం పెట్టుకున్నాము. అయితే సమస్యలు కూడ అదేమాదిరిగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం రైతుల వద్ద కొనేవారు లేకుండా పోయారు. ఎఫ్.సి.ఐ ప్రొక్యూర్‌మెంట్ అయితే 54 లక్షల టన్నులు ఇప్పటికే వచ్చాయి. మొన్న మూడు లక్షలు తెచ్చాము. ఇంకా పది లక్షలు కావాలి. వేరే రాష్ట్రాలకు కూడ పర్మిట్స్ ఇచ్చాము. అయినా కూడ ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని కూడ మీకు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, వ్యవసాయానికి కరెంటు ఇవ్వకపోతే ఇది సాధ్యమా అని అడుగుతున్నాను. నేను ఒకే ఒక మాట చెబుతున్నాను. ఎందుకు ఏప్రిల్, మే నెలల్లో వేరే రాష్ట్రాల నుంచి పవర్ కొన్నారు అని అన్నారు. ఇంకో అడుగు ముందుకు వెళ్లారు.. వేరే రాష్ట్రాలలో కొంటే ఎలక్ట్రిసిటీ బోర్డులు అవన్నీ కూడ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్. వారి దగ్గర నుంచి కూడ మీకు ముడుపులు వచ్చాయి కాబట్టి అక్కడి నుంచి కరెంటు తీసుకున్నారని దౌర్జన్యంగా దానిని మాట్లాడి చాలా బాధాకరమైన పరిస్థికి వెళ్లిపోతే ఏ విధంగా ఉన్నారో అర్థం చేసుకోవాలని కూడ మీకు తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజు ఒకటి ఆలోచించాము. పేదవారిని కాపాడాలి. రైతులను ఆదుకోవాలి. అవసరం అయితే ఎంత డబ్బు అయినా ఫర్వాలేదు. రైతులను ఆదుకోవాలనే ఏకైక ధ్యేయంతో పవర్ కొన్నాము. నేను ఒప్పుకుంటున్నాను. నేను కాపాడగలిగాను. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చాము. పంటలు కాపాడాము. దాని వల్లే ఈరోజు రైతులు బయటపడగలిగారు. మేము ఆరోజు అలా చేయకపోతే ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు వచ్చేవి అని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, కమ్యూనిస్టు వారికైతే పని పోయింది అని బాధ పడుతున్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో సగం సమయం లో వోల్టేజీ మీదే మాట్లాడేవారు. అదే మాదిరిగా ----

ఈ రోజు ఒకటి ఆలోచించాము. పేదవారిని కాపాడాలి. రైతులను ఆదుకోవాలి. అవసరం అయితే ఎంత డబ్బు

అయినా ఫర్వాలేదు. రైతులను ఆదుకోవాలనే ఏకైక ధ్యేయంతో పవర్ కొన్నాము. నేను ఒప్పుకుంటున్నాను. నేను కాపాడగలిగాను. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చాము. పంటలు కాపాడాము. దాని వల్లే ఈరోజు రైతులు బయటపడగలిగారు. మేము ఆరోజు అలా చేయకపోతే ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు వచ్చేవి అని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, కమూనిస్టు వారికైతే పని పోయింది అని బాధ పడుతున్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో సగం సమయం లో వోల్టేజీ మీదే మాట్లాడేవారు. అదే మాదిరిగా ----

అధ్యక్షా, కమూనిస్టు వారికైతే పని పోయింది అని బాధ పడుతున్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో సగం సమయం లో వోల్టేజీ మీదే మాట్లాడేవారు. అదే మాదిరిగా ----

(శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

ఈ అయిదు సంవత్సరాలలో 1940 మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేశాము. పి.ఎల్.ఎఫ్ అయితే 68.7 శాతం కాంగ్రెస్ హయాములో ఉంటే ఇది 85.4 శాతానికి పెంచాము. అదే మాదిరిగా 7000 కోట్లు 5 సంవత్సరాలలో వ్యవసాయం మొత్తం కలసి ఈ సెక్టార్‌లో ఖర్చు పెట్టాము. 400 కె.వి.ఎ ట్రాన్స్‌ఫార్మర్స్ మొట్టమొదటి సారిగా ట్రాన్స్‌కో ఏర్పాటు చేశాము. సబ్‌స్టేషన్స్ అయితే 1545 నుంచి 2012 కి పెంచామని కూడ మీకు తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌పార్మర్స్‌ని 1,32,692 నుంచి 1,92,507 కి పెంచాము. అందుకని ఈ రోజు చూస్తే కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతలో అయితే కరెంటు డిమాండ్ బాగా పెరిగింది. ఈరోజు కూడ మీరు చూస్తే మామూలుగా సంవత్సర సంవత్సరానికి డబుల్ డిమాండ్ వస్తున్నది. అక్కడ కూడ పంటలు ఎండిపోకుండా ఉండాలని ఎన్ని వేల ట్రాన్స్‌ఫార్మర్లు కావాలంటే అన్నీ ఇచ్చాము. అదే మాదిరిగా .............

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మేము అడిగింది పెంచిన విద్యుత్ ఛార్జీలను రోల్‌బ్యాక్ చేస్తారా, లేదా? అది చెప్పమనండి. ఏవేవో లెక్కల వివరాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గిస్తారా, లేదా?

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, మొన్న గంటన్నర, ఈరోజు గంటంపావు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రి గారి జవాబు అయిపోయింది. చెప్పిందే చెప్పి మళ్లీ రిపిటీషన్ చెబుతున్నారు. (తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం) అంతకంటే కూడా ముఖ్యంగా ............

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, వారు చెవులు మూసుకుని కూర్చున్నారు కదా: వారికి ఎలా అర్థం అయిందో నాకయితే తెలియదు. ఇది టోటల్‌గా మీ మీద మీకు నమ్మకం లేకుండా పోవడమే. నాకు ఒకటి అనిపిస్తున్నది. మీరు ఇన్ని రోజులు ఇంతవరకు చేసింది నటన. నటన చేశారు. ఎవరిని మోసం చేస్తారు మీరు? నాకు చాలా బాధగా ఉంది.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా , మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు ఈల్డ్ అయ్యారు. మళ్లీ వాళ్ల సభ్యుల నుంచి డిస్టబెన్స్ వస్తే దానిని కంట్రోలు చేయలేకపోతే ఎలా? మళ్లీ ముఖ్యమంత్రి గారు మాట్లాడడానికి లేస్తున్నారు. ఈజ్ ఇట్ ప్రాపర్ వే టు రన్ ది హౌస్?

(అంతరాయం)

అది కాదమ్మా, ముఖ్యమంత్రి గారు ఎంత దయనీయమైన పరిస్థితికి దిగజారారంటే – మహాత్మా గాంధీ గారు మూడు కోతుల కథ చెప్పారు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అని. కాని దానిని ముఖ్యమంత్రి గారు ఇక్కడ అన్వయించి మంచి

వినకు, మంచి మాట్లాడకు, మంచి వినకు అనే పరిస్థితికి వచ్చారంటే – పాపం ముఖ్యమంత్రి గారి పరిస్థితి చూస్తుంటే చాలా బాధాకరంగా ఉంది. దయనీయంగా ఉంది. అమ్మా మొన్న గంటన్నర విన్నాము. ఈరోజు గంటంబావు చెప్పారు. మొత్తం 2 గంటల 45 నిముషాలు అయింది.

(అంతరాయం)

ఇన్ని సత్యదూరమైన విషయాలు వినడానికి ఇష్టం లేక సింబాలిక్‌గా మేము చెవులు కూడా మూసుకున్నాము. చెప్పిన మాటలే మళ్లీ మళ్లీ రిపీట్ చేసే పరిస్థితి కి వచ్చింది. ఆయన రిప్లయ్ అయిపోయింది. ఇప్పటికైనా ఎనిమిది కోట్ల ఆంధ్రులు వేచి చూస్తున్న జవాబు చెప్పమని కోరుతున్నాము. విల్ యు రోల్ బ్యాక్ ఆర్ నాట్ అని అడుగుతున్నాము. సంజాయిషీ చెప్పక పెంచిన విద్యుత్ ఛార్జీలు తీసి వేస్తారా, లేదా? చెప్పిందే మళ్లీ మళ్లీ చెప్పి – పాడిందే పాడరా పాచిపళ్ల దాసరి – అనే కార్యక్రమం వదిలిపెట్టి కనీసం ఇప్పటికైనా రోల్ బ్యాక్ చేస్తారా లేదా? సమాధానం చెప్పమని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నాకు ఒక ఆశ్చర్యం వేస్తున్నది. నేను ఎప్పుడు జనరేషన్ గురించి మాట్లాడినా, ఎప్పుడు ట్రాన్స్‌మిషన్ గురించి మాట్లాడినా, వేరే రాష్ట్రాల గురించి మాట్లాడినా, రిఫామ్స్ గురించి మాట్లాడినా వారికి అడ్డుపడడం అలవాటైపోయింది. ఇంతవరకూ రైతుల గురించి మాట్లాడినా, వారికి మంచి జరిగింది అని చెప్పినా పాపం వినలేక చెవులు మూసుకున్నారు. భరించలేకపోతున్నారు. అధ్యక్షా, ఇక్కడ ఒకసారి ఆలోచిస్తే – అక్కడ వారు చెవులు మూసుకుని కూర్చున్నారు. చెవులు మూసుకుని కూడ నేను మళ్లీ మళ్లీ రిపీట్ చేస్తున్నానని చెబుతున్నారు. ఆయన చెవులు మూసుకుని ఉంటే ఎలా వినపడింది? కాబట్టి దానికి ఏం చెప్పాలి? మూడు రోజుల నుంచి చూస్తున్నాను. వారు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు.

డాక్టర్ పి . శంకర రావు (షాద్‌నగర్) :– సింబాలిక్‌గా చెప్పాము. చెవులు మూసుకున్నా కాని ఆయన యాక్షన్‌ను బట్టి వారేమి చెబుతున్నారో మాకు అర్థం అయింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– నో ఐ డోంట్ ఎలౌ ఎనీబడీ. ప్లీజ్..

ఉ.9.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: – వారు నటించవచ్చు , చెవులు మూసుకున్నట్లు ప్రయత్నించవచ్చు. చెవులు మూసుకుని కూడా నేను చెప్పినది చెప్పే పరిస్థితికి వచ్చారు. రాష్ట్రంలో వుండే ప్రజల చెవులు, కళ్లు మూయలేరు. వారు కావాలని కళ్లు వుండి చూడలేకుండా, చెవులు వుండి వినలేకుండా వుంటే నేను ఏమీ చెప్పలేను కానీ ఆ రెండు వుంటే మాత్రం వినాలి, అర్థం చేసుకోవాలి. చూడాలి. ఏమి జరుగుతుందో ఆలోచించుకుని మంచి మాట్లాడే పరిస్థితికి రావాలి. కానీ వారు రాలేరు అనేది నాకు తెలుసు. వారు చెవులు మూసుకున్నప్పుడే నాగేందర్‌గారిని చూశాను. ఆయన రెండు నిమిషాలకు, రెండు నిమిషాలకు ఒక సారి లేచి మాట్లాడుతున్నారు. మిగతా వారు ఇంతవరకయినా ఓపిక పట్టారుకానీ ఆయన మాత్రం ఓపిక పట్టలేకపోయి ఎన్నో బాధలు పడుతున్నాడు. ఇది అలవాటయిపోయింది. అలవాటయిపోయిన వాళ్లు దానిని ఎప్పటికి మార్చుకోలేరు. అందుకని వారి చెవులతో వాళ్లువినలేక, కళ్లతో చూడలేక పోతున్నారు. ప్రజలు కూడా వారికి సహకరించే పరిస్థితిలో లేరని నేను మరొకసారి తెలియజేసుకుంటున్నాను. ఇది మంచిది కాదు. వారు నా చెవులను కానీ, నా నోరును కానీ మూయలేరు. ప్రజాస్వామ్యంగా ప్రజలు ఇచ్చిన హక్కు ఇది. ఈ హక్కును ఎవ్వరు తీయలేరు. నేను సమాచారం ఇస్తున్నాను. ఈ సభ ద్వారా నేను మొదటసారి చెప్పాను. ఈరోజు ఒక గంట తరువాత తేజా టి.వి. ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఇస్తున్నాము. ఈ సభలో ఏమి జరుగుతున్నదో రాష్ట్రం మొత్తం వాచ్ చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డి . నాగేందర్:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నా పేరు తీశారు కాబట్టి చెబుతున్నాను.

శ్రీ పి . అశోకగజపతిరాజు :- అధ్యక్షా, ..........

శ్రీ డి. నాగేందర్:- అశోకగజపతిరాజుగారు తమరుకూర్చోండి. మాకు కూడా తమరి కంటే బాగా రూల్స్ తెలుసు.

డా. ఎం .వి. మైసూరారెడ్డి (కమలాపురం):- పాయింట్ ఆఫ్ ఆర్డరుకు కూడా ఇంతగొంతు చించుకోవాలా? ఇది ఒకరి సొత్తు కాదు, అందరి సొత్తు.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్ , ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా చెబుతున్నారు. 2 గంటల 45 నిమిషాలుమాట్లాడారు. నేను చెప్పేది కూడా వినే ఓపిక వారికి వుండాలి. అధికార పార్టీ వాళ్లకు అంతమాత్రం సహనం లేకపోతే ఎలా? వారి ఇష్టం వచ్చినట్లు మాట్లడడం దురదృష్టకరం .

మేడమ్ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి.

శ్రీ డి. నాగేందర్:- రూల్ 281 చదివి వినిపించమంటారా? అశోకగజపతిరాజుగారిని కూర్చోమనండి. వారు ఇప్పుడు శాసన సభా వ్యవహారాల మంత్రిగారు కాదు. వారు ఇప్పుడు రెవిన్యూ మంత్రిగారు.

మేడమ్ స్పీకర్:- రూల్ 281 ఏమిటో చెప్పండి.

శ్రీ డి. నాగేందర్:- వారు కూర్చుంటే బాగుంటుంది మేడమ్. వారికి సహనంలేకపోతే ఎలా? అసలు ఒక విషయం నాకు అర్థం కావడం లేదు. విద్యుత్ బోర్డు ముఖ్యమంత్రితో శకుని పాత్ర వహిస్తున్నారా? కొంతమంది మంత్రులతో శకుని పాత్ర వహిస్తున్నారా నాకు ఏమీ తెలియడం లేదు . ముఖ్యమంత్రిగారునా పేరు ఎత్తారు కాబట్టి నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తాను. నన్ను పూర్తి చేయనియ్యండి.

మేడమ్ స్పీకర్:- రూల్ 281 చెప్పండి.

శ్రీ డి. నాగేందర్:- ఆయన కూర్చుంటే నేను చదువుతాను.

మేడమ్ స్పీకర్:- అశోక గజపతిరాజుగారుకూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి నేను చెబుతున్నాను. 281 క్రింద "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister conerned." ముఖ్యమంత్రిగారు చెప్పిన దానినే నేను చెబితే డెరొగేటరీ అని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే రెగ్యులరైజేషన్ ఆఫ్ కనెక్షన్స్ అని చెప్పారు. వారిచ్చిన నోట్‌లోనే తమరు చూడండి. Time and again we are issuing privilege motions against this Government.

మేడమ్ స్పీకర్:- నాగేందర్‌గారూ, 281 గురించి చెప్పండి.

శ్రీ డి. నాగేందర్:- నేను పాయింట్‌కు రాక ముందే మాట్లాడుతూ వుంటే నేను ఎలా మాట్లాడాలి? The note circulated on 10.8.2000 at page 6 para 1 says: "As against 19.88 lakh applications received for regularisation, 11.42 lakhs have been given regular connections and action for regularising remaining applications is in progress, keeping in view the requirement of materials and cost involved. It is also programmed to supply meters for all the regularised connections and orders for supply of 15 lakh meters have already been placed."

ఇందులో ఎంత పొరపాటు వున్నదో చూడండి. దీని మీద నేను హౌస్ కమిటీకి డిమాండ్ చేస్తున్నాను. నేను నా రిజిగ్నేషన్‌ను పంపిస్తున్నాను (రిజిగ్నేషన్ పేపర్‌ను చూపించారు)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I am on a point of order. My point of order relates to two rules,i.e., rule 302 and rule 281. Madam, Hon'ble Member, Sri Nagender has raised a point order under rule 281. Rule 281 is very clear. "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned."

Madam Speaker, if you go to rule 302 it is very clear that a point of order is not to be raised to ask for information or to explain his position . Madam Speaker, what the Hon'ble Member is doing is against the norms of parliamentary democracy. He is raising the point of order to waste the time of this august House. He is trying to use it for explaining his position here. Madam Speaker, it is totally undemocratic.

శ్రీ డి. నాగేందర్:- నా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను పూర్తిగాచెప్పనియ్యలేదు. సగంలోనే ఉంది.

మేడమ్ స్పీకర్:- పూర్తి చేశారు గదా.

శ్రీ వై. రామకృష్ణుడు:- మేడమ్ స్పీకర్,

డా. పి. శంకర్రావు:- ఇదేమి పద్ధతి మేడమ్.

మేడమ్ స్పీకర్:- పూర్తి చేయండి.

ఉ.10. 00

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, రెగ్యులేటరీ కమిషన్ యిచ్చామని చెంబుతున్నారు. హౌస్ కమిటీ వేయమనండి . మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము . ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా వున్నాను. రైట్ ఫ్రం ది బిగినింగ్ ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తూ మిస్‌లీడింగ్ చేస్తూవుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసేముందు బుక్స్, ట్రెడిషన్స్, రూల్స్ చూడవలసిన అవసరం వుంది . హౌస్‌లో ప్రొసీడింగ్స్ ఫాలో అవుతూ వున్నాము. ఇందులో రెండు విషయాలు గమనించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రి గారు ఎవరి మీద ఎలిగేషన్స్ పెట్టలేదు. నాగేందర్ గారు రూల్ 281 క్రింద పాయింట్ ఆఫ్‌ఆర్డర్ రెయిజ్

చేశారు. వారు ప్రొసీడింగ్స్ అన్నీ విని, ఏదయినా పాయింట్ దొరుకుతే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే బాగుండేది. వచ్చిన దగ్గర నుండి వారు చెవులు మూసుకునే వున్నారు. వారు ప్రొసీడింగ్స్ వినలేదు. హౌస్‌లో ఏమి జరుగుతోందో వినలేదు. వారిని చూసి ఏమి అనుకోవాలి ? చెవులు మూసుకొని ప్రొసీడింగ్స్ విని కూడా విననట్లు నటిస్తున్నారనుకోవాలా? ఏ మెంబర్ అయినా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తాలంటే ట్రెడిషన్స్ చూసుకోవాలి అది మొదటిది. ఇక రెండవది Rules deviation చేసుకోవాలి. మూడవది రాజ్యాంగాన్ని ధిక్కరించి అయినా వుండాలి. నాలుగవది బిజినెస్‌ను డీవియేట్ చేస్తూ అయినా వుండాలి. ఈ నాలుగు క్రైటీరియాస్‌లో ఒకటైనా ఫుల్‌ఫిల్ చేస్తే ప్రతి మెంబర్‌కు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసే హక్కు వుంటుంది . కానీ వారు ప్రొసీడింగ్స్ వినలేదు. అందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు రిప్లయ్ చెబుతూ వుంటే మాటిమాటికి అడ్డు రావడం మంచి పద్ధతి కాదు . ఫ్యాక్ట్‌లు ప్రజలకు వెడితే వారు అర్థం చేసుకుంటారు.

డాక్టర్ వై. యస్ . రాజశేఖర రెడ్డి : మేడమ్ స్పీకర్, ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం అంటే నిర్వచనం చాలా తక్కువగా తెలుసుననుకుంటాను. ఇంతకుముందు నేను చెప్పాను. వారు చెబుతున్న సత్యదూరమైన విషయాలు వినడానికి యిబ్బందికరంగా వున్నందువల్ల మేము సింబాలిక్‌గా నిరసన వ్యక్తం చేయడం కోసం చెవులు మూసుకోవడం జరిగింది. బ్లాక్ ఫ్లాగ్ డెమాన్‌స్ట్రేషన్, జేబులకు నల్ల రిబ్బన్లు పెట్టుకోవడం మొదలైనవన్నీ సింబాలిక్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ డిసెంట్‌మెంట్ క్రిందకు వస్తాయి. చెవులు మూసుకొని దొంగతనంగా విన్నామని అనిపించుకునే అవసరం మాకేమీ లేదండీ. దీన్నిబట్టి వారికి ప్రజాస్వామ్య నిర్వచనం చాలా తక్కువ తెలుసునని అనుకోవాలి .

( ఇంటరప్షన్స్ )

శ్రీ వై. రామకృష్ణుడు: యదార్థం వుంటే మాకు అభ్యంతరం లేదు. చెవులు మూసుకొని కూడా మేము వినగలమని వారంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మేడమ్ స్పీకర్, మేము సింబాలిక్‌గా చెప్పాము. ప్రజాస్వామ్యం అన్నా, ప్రజాస్వామ్య ఉద్యమాలన్నా ఈ ప్రభయత్వానికి లెక్కలేదు. వారు ఎంత చెబితే అంతేనా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మిత్రులు రాజశేఖరరెడ్డి గారు చాలా స్పష్టంగా, సింబాలిక్‌గా చేశామన్నారు. రాజకీయాల్లో ఏది చేసినా సింబాలిక్‌గా కాకుండా సిన్సియర్‌గా చేయవలసిన అవసరం వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ముఖ్యమంత్రి గారు ఎంత సిన్సియరో ప్రజలకు బాగా తెలుసు.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి: మేడం స్పీకర్, ఐ యాం ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: రిప్లయ్ అయిన తరువాత వారిని అడగమనండి. నేను చెప్పాక చెప్పమనండి.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: 'సింబాలిక్' 'సిన్సియర్' పదాలను వారు కంపేర్ చేశారు.

( మైక్ యివ్వలేదు )

మేడమ్ నాకు మైకు యివ్వండి .

మేడమ్ స్పీకర్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అంతకుముందు వారు చెప్పింది మేము రెండు గంటల 45 నిముషాలు విన్నాము. అందులో రిపిటీషన్స్ తప్ప ఏమీ లేవు.. మా ప్రశ్నలకు చాలామటుకు జవాబులు రాలేదు. వారి ప్రసంగంలో ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారికి సింబాలిక్ ప్రొటెస్ట్‌కు అర్థం తెలియకపోతే మేము ఏమి చేయాలి? సింబాలిక్ ప్రొటెస్ట్ చేసినప్పుడు, రూల్ 281 క్రింద పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. ముఖ్యమంత్రిగారు నాగేందర్ గారి పేరు లేవనెత్తారా, లేదా? ఆయన పేరు ప్రస్థావించి, చెవులలో వేళ్లు పెట్టుకొని ఎలా వింటున్నారని అడిగారు. సింబాలిక్ ప్రొటెస్ట్ అని చెప్పినా అర్థం కాకపోతే ఎలా? దానికి సంబంధించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తదలచుకున్నాను. నోట్‌లో యిచ్చినవి సత్యదూరమైన విషయాలని వారు ఛాలెంజ్ చేస్తున్నారు. హౌస్ కమిటీ వేయమని మేము అడిగాము. ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా చేస్తామని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మేము అడిగేది ఒకటే. వారు శాసనసభకు యిచ్చిన హామీ నిలబెట్టుకుంటారా, లేదా? ఆ విషయం ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది. రెండు గంటల నలభై ఐదు నిమిషాలు రిపీట్ చేశారు. అశోకగజపతిరాజు గారయితే నేమి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారయింతే నేమి అగ్రికల్చ రల్ కనెక్షన్స్‌కు సంబంధించి ఛార్జెస్ పెంచనే పెంచము అని చెప్పారు. అశోకగజపతిరాజు గారు మాట్లాడుతూ అపోహతప్ప, ఛార్జెస్ పెంచనే పెంచము అన్నారు. ఆరోజు శాసనసభలో చెప్పిన విషయాలు వీరికి తెలియవా అని అడుగుతున్నాను. ఎన్నికల ముందు ప్రజలకు హామీ యిచ్చినప్పుడు, ఈ శాసనసభకు హామీ యిచ్చి నప్పుడు ఈ విషయాలు, యితర రాష్ట్రాల విషయాలు, ఈ రాష్ట్రంలో జరిగిన విషయాలు తెలియవా అని అడుగుతున్నాను. తెలిసినప్పుడు యిచ్చిన మాట నిలబెట్టుకుంటారా లేక ఆడిన మాట తప్పుతారా? రెండు మాటల్లో చెప్పవలసిందిగా ముఖ్యంమంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు నాగేందర్ గారిని సమర్థించడానికి లేచారు. అందుకు మాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్షాల వారు బయట రెండు నెలలు యాజిటేషన్ చేశారు. హౌస్‌లో ఐదు రోజులు ప్రొసీడింగ్స్ స్టాల్ చేశారు. ఆ రెండు నెలల యాజిటేషన్ కూడా సింబాలిక్‌గా చేసినట్లుగా ప్రజలు అర్థం చేసుకుంటారనేది వారు తెలుసుకోవాలి. It cannot be a symbolic agitation. It should be a serious agitation. That is my submission.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్): మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MADAM SPEAKER: What is your point of order? Under which rule?

శ్రీ డి. శ్రీనివాస్: మేడమ్ మైకు యివ్వండి . ఫైనాన్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ ......
మేడం స్పీకర్: మాట్లాడేముందు రూల్ చెప్పండి.
శ్రీ డి. శ్రీనివాస్: చెబుతాను. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కే వస్తున్నాను మేడమ్ . మా నాయకుడు లేచి .....

మేడమ్ స్పీకర్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? ఏ రూల్ క్రింద అడుగుతున్నారు?

SRI D.SRINIVAS: How can I tell without mike? Please give me mike. సింబాలిక్‌గా చేస్తున్నామని చెప్పారు. దానికి ముఖ్యమంత్రిగారు స్పందించారు. ఎవరు చెవులు మూసుకున్నా వినపడదు అన్నారు. That also we have taken in a lighter vein. దాన్ని మంత్రులు జోక చేస్తూ , రెండు నెలలుగా జరుగుతున్న యాజిటేష న కూడా సింబాలిక్అన్నారు.

( ఈ సందర్భంలో కనక్షన్ తొలగించడం జరిగింది )

ఉ.10.10

Madam, it is unfair. First, let me complete my saying.

మేడమ్ స్పీకర్: చీఫ్ మినిస్టర్‌గారూ మాట్లాడండి.

శ్రీ డి.శ్రీనివాస్: లెట్ మీ కంప్లీట్.

మేడమ్ స్పీకర్: నో నో

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, శ్రీనివాస్‌గారు తెగ బాధపడిపోతున్నారు. నేను చెప్పిన తరువాత వారిని మాట్లాడమనండి. రాజకీయాల్లో ఎప్పుడూ సింబాలిక్ ఉండదు. సీరియస్ మాత్రమే ఉంటుంది. సీరియస్ లేకుండా సింబాలిక్ అని చెప్పడం సరికాదు. ఏదో సత్యాగ్రహాలు, ధర్నాలు అంటూ చేయడం కూడ సింబాలికేనా?

డా.ఎం .వి .మైసూరారెడ్డి: **★★ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించే నిరస నల అర్థం ఏమిటో తెలియదు . అది తెలియక అల్లాడి చస్తున్నారు .

ఎన్ .చంద్రబాబునాయుడు: ఎవరెవరు అల్లాడి చస్తున్నారో రాష్ట్రం చూస్తున్నది.

డా.ఎం .వి .మైసూరారెడ్డి: నీకు ప్రజాస్వామ్యం పద్దతుల గురించి తెలిసిఉంటే, మేము చెవులు మూసుకోగానే నీ ప్రసంగాన్ని ఆపి ఉండేవాడివి. ★★ ఉపన్యాసం ఇస్తున్నావు.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇంతకన్న సంస్కారవం తమైన మాటలు వారికి రావు . ★★ దానిని ప్రజలే నిర్ణయిస్తారు. మనం ఎక్కడ నుండి వచ్చామో, వాళ్లే బాగా అర్థం చే సుకుని చెపుతారు. మీరు రెచ్చగొడితే రెచ్చిపోయే సమస్యే లేదు. మీకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాను. నాగేందర్‌గారు మాట్లాడుతూ, ఒక విషయం చెప్పారు. అధ్యక్షా, ఈ

** Expunged as ordered by the Chair.

రోజు చూస్తే, నేను నా స్పీచ్‌లో చాల స్పష్టంగా చెప్పాను. నా దగ్గర ఫిగర్స్ కూడ ఉన్నాయి. 19 లక్షల అప్లికేషన్స్ వస్తే, అందులో 45 శాతం అనాథరైజ్డ్, 55 శాతం ఆథరైజ్డ్ , అంటే కొత్త కనేక్షన్స్ గురించి అప్లికేషన్స్ వచ్చాయి. ఈ రెండే కాకుండా , 11 లక్షల కనెక్షన్స్ డైరక్టగా ఇప్పటికే ఇచ్చాం . అదే మాదిరిగా 15 లక్షల మీటర్లు కొరకు ఆర్డర్స్ చేశాం . మీటర్లు మాత్రం పెట్టలేదు . ఇంతకుమునుపు కొక్కెం వేసి కరెంట్ వాడుకొన్న వాళ్లకు ఇప్పుడు డైరక్ట్‌గా కరెంట్ ఇచ్చాం . మీటర్లు వచ్చే వరకు ఎన్నెన్ని బల్బులు వాడుతున్నది యావరేజ్ కంజంప్షన్ రీడింగ్ తీసుకుని బిల్లులు ఇవ్వమని చెప్పాం . మీరు రాజీనామ ఇస్తే ఎవరికీ నష్టం లేదు. ప్రజలు తప్పకుండా యాక్సెప్ట్ చేస్తారు.

శ్రీ డి.నాగేందర్: పాయింట్ ఆఫ్ ఆర్డర్....

మేడమ్ స్పీకర్: వాట్ ఈజ్ యువర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ డి.నాగేందర్: మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రి గారు చాలా చెప్పారు. రెగ్యులరైజేషన్ అంటే ఏమిటో ముందుగా నాకు చెప్పాలి. రెగ్యులరైజేషన్ అంటే అప్లికేషన్స్ తీసుకొని, కన్స్యూమర్స్ ఇచ్చే డి. డి.లను ఎన్‌క్యాష్ చేసుకోవడమే మీ దృష్టిలో రెగ్యులరైజేషనా? నేను ఒకటే అడుగుతున్నాను, మేము హౌజ్ కమిటీ వేయమని డిమాండ్ చేశాం . దానికి ఒప్పుకొంటారా లేదా చెప్పమనండి. మేము మా మాట మీద స్టాండ్ అయి ఉంటాము. రెగ్యులరైజేషన్ గురించి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దట్ ఇట్‌సెల్ఫ్ ఈజ్ ఏ రాంగ్ సేట్‌మెంట్. నేను ఎందుకుచెపుతున్నాను అంటే మీలో కొంత మంది మంత్రులు శకుని పాత్ర వహిస్తున్నారు. ఆనాడు ధురోధ్యనుడు శకుని మాటలు విని అతని గతి ఏమైందో మీకు తెలియందికాదు. ముఖ్యమంత్రిని ఫీడ్ చేస్తున్నారు. ఈ స్టేట్‌మెంట్ తప్పు తప్పు తప్పు అని చెపుతున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: మీరు మళ్లీ వెనక్కిపోతున్నారు. నేను సగమే చెప్పాను. మొత్తం విని ఉంటే ఈ సమస్యే వచ్చేదే కాదు. నేను ఇంతకు ముందే స్పీచ్‌లో స్పష్టంగా చెప్పాను. వారం రోజులపాటు జరిపిన రెగ్యులరైజేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ప్రోగ్రామ్ క్రింద మొత్తం 19 లక్షల అప్లికేషన్స్ వచ్చాయి. మీటర్స్ మాత్రం అందుబాటులో లేవు. అవి రావడానికి ఇంకా రెండు, మూడు నెలల పడుతుంది. ఈ లోపల ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ కింద రాష్ట్రంలో సింగిల్ పోల్ కింద ఉన్న ,అంటే అంతకు ముందు కొక్కేలు తగిలించుకొని కరెంట్ వాడుకుంటున్న వారి విషయంలో, ఎన్నెన్ని బల్బులు ఉన్నాయి, వాటికి యావరేజ్‌గా ఎంత విద్యుత్ ఖర్చు అవుతుంది లెక్క తీసి టారిఫ్ నిర్ణయించమన్నాం . అదే విధంగా ఆథరైజ్డ్ కనెక్షన్స్ క్రింద ఎవరెవరికి మీటర్సు లేవో వాటిని వెంటనే బిగించమని చాల స్పష్టమైన ఆదేశాలిచ్చాం . 15 లక్షల మీటర్లు ఒకేసారి కావాలంటే, కష్టం . అంత పెద్ద మొత్తంలో మీటర్లు తయారుచేసే యూనిట్ దేశంలోనే లేదు. కాబట్టి కొంత టైమ్ పడుతుంది. మీరు దానికి కూడ సహకరించకపోతే ఎవరు ఏమీ చేయలేరు.

అధ్యక్షా, కొంత మంది ప్రతిపక్షనాయకులు కొన్ని విషయాలు చెప్పారు. నేను ఏ ఫిగరు చెప్పినా, అది సరైన ఫిగర్ కాదని చెప్పడం భావ్యం కాదు . అవాస్తవాల్ని, వాస్తవాల్ని చేయడం గాని, వాస్తవాల్ని అవాస్తవాలుగా చెప్పడం గాని తప్పు. నేను మళ్లీ ఇప్పుడు చెపుతున్నాను, నేను హౌజ్ కమిటీ వేస్తాను , ఇతర రాష్ట్రాలు అన్నీ తిరిగి , అక్కడి రేట్లు చూడండి, కమిటీ మెంబర్సే కాకుండా, అంద రు ఎం.ఎల్.ఎలు అయిదారు రాష్ట్రాలు చూసి తిరిగి రండి, అప్పుడు నేను చెప్పింది అవాస్తవాలు అని అనుకొంటే, నేను దేనికైనా సిద్ధమే . ఏ రాష్ట్రం తిరగకుండా అవాయిడ్ చేస్తూ, ఇక్కడ మాత్రం మాట్లాడుతూ, నేను చెప్పేది అవాస్తవాలు అని అనడం తప్పు. ఒకటే గుర్తుపెట్టుకోండి, మీరు అవాస్తవాల్ని వాస్తవాలు చేయలేరు. నిజం నిప్పులాంటిది. వాస్తవాన్ని అంగీకరించకతప్పదు. ఆ విధంగా మాట్లాడటం సరికాదు. వాస్తవం వాస్తవమే. అందుకే నేను చాలాసార్లు చెప్పాను. వాస్తవం నిప్పులాంటిది. ఎప్పుడూ అవాస్తవాల్ని వాస్తవాల్ని చేయడానికి ప్రయత్నించకండి.

శ్రీ డి.నాగేందర్: మేడమ్, ముఖ్యమంత్రిగారు చెప్పిన దాంతో ఏకీభవిస్తున్నాం ..

SRI ASADUDDIN OWAISI : Madam, we are agreeing to the proposal made by the Hon'ble Chief Minister for constitution of House Committee. Kindly announce it now itself. We are demanding for the constitution of a House Committee for a long time. We want a House Committee. We canl prove that the Government's stand is wrong.

SRI N. NARASIMHAIAH : Madam, we are also for a House Committee. Kindly announce it right now.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: మీరు వాస్తవాల్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మీరు వాస్తవాల్ని వినే పరిస్థితిలో లేరు.

డా.ఎం .వి.మైసూరారెడ్డి; నేను నా ప్రసంగంలోనే చెప్పాను. ఎందుకు రోల్ బ్యాక్ చేయకూడదు అని వివరంగా చెప్పాను. ట్రాన్స్‌మిషన్ లాసెస్ గురించి, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ గురించి అయితేనేమి మా సాంకేతిక నిపుణులు చెప్పిన విషయాలన్నీ ఈ చట్ట సభలో చెప్పాను. ఆ రోజున మీరు లేరు, ప్యానల్ ఛైర్మన్ గారు ఉన్నారు . ఆ రోజున చెప్పాను మీ ముందుకు సాంకేతిక నిపుణుల్ని పిలిపించుకోండి, మా సాంకేతిక నిపుణులు వస్తారు, అదే విధంగా మీరు మీ ఎలక్ట్రిసిటీ బోర్డుకు చెందిన సాంకేతిక నిపుణుల్ని రమ్మనమండి, మీరు విచారించండి, విచారణ చేసిన తరువాత మేము చెప్పింది వాస్తవం అయితే రోల్‌బ్యాక్ చేయండి అని ఆ రోజున స్పష్టంగా చెప్పడం జరిగింది. లేదూ, మీ సమయం వృథా అవుతుంది అనుకొంటే, ఒక సభా సంఘాన్ని వేయండి, వాళ్లను విచారించమనండి , అప్పుడు రోల్ బ్యాక్ అవండి, అంతవరకు పెంచిన విద్యుత్ ఛార్జీలు నిలుపుదల చేయమనండి అని చెప్పడం జరిగింది. ఇప్పుడు వారు విసిరిన సవాల్‌ను తప్పకుండా స్వీకరిస్తాం, అదే విధంగా వారు దానికి కట్టుబడి ఉంటారా? ఆ విధంగా చేసినట్లయితే ప్రభుత్వం భరించవలసిన 1165 కోట్ల రూపాయల సబ్సిడీని కూడ భరించనవసరం లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొమని చెపుతుంటే, ప్రక్క రాష్ట్రాల్లో ఎంత ఉందో చూసి రండి అంటే దాని వల్ల లాభం లేదు . ఇది ఈ రాష్ట్ర సమస్య.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇంద్రసేనారెడ్డిగారూ మీరు చెప్పండి.

శ్రీ.ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ యొక్క సబ్జెక్టు విషయంలో నేను రెండు రోజుల క్రితమే స్పష్టంగా ప్రపోజ్ చేయడం జరిగింది. కంపారిజన్స్ గురించి మీరు ఒకటి చెపుతున్నారు. అవతల బయట ఇంజనీర్స్, రిటైర్డ్ ఇంజనీర్స్ ఇచ్చే సమాచారం ఒకటి, అసోసియేషన్స్ వాళ్లు ఇస్తున్న ఇన్‌ఫర్మేషన్ ఇంకొక రకంగా ఉంది.
ఉ.10.20

అందుకనే డిపార్టుమెంటు ఆఫీసర్సుతో ప్రతిపక్షాలను కూర్చోబెట్టి మీటింగు పెట్టి క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. ముందే చెప్పాము. మిగతా రాష్ట్రాలలో తక్కువ రేటు ఉందని మాకున్న ఇన్‌ఫర్మేషన్. కాబట్టి మిగతా రాష్ట్రాలకు ఈ హౌసు నుండి కమిటీ పోయే అవసరం ఉందని ఇంతకు ముందు చెప్పాము. ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. బయటి రాష్ట్రాలలో వెరిఫై చేసి రావడం, చర్చలలో వచ్చిన ఇతర విషయాలను కూడా దీనితో చేర్చి, మా తరపున కొన్ని ప్రపోజల్సు

పెడుతున్నాం . ట్రాన్స్‌మిషన్ లాసెస్, తెఫ్ట్ అరికట్టడంలో అధికారులు విఫల మయ్యారని చెప్పాం . వాటి విషయంలో చర్చించడానికి హౌస్ కమిటీ వేసినట్లయితే బాగుంటుందని, తప్పకుండా ముఖ్యమంత్రిగారు అంగీకరిస్తారని, మా పార్టీ తరపున ప్రపోజ్ చేస్తున్నాము. రేట్సు తగ్గిస్తారని ఆశిస్తూ సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, if you verify my previous speech given with regard to the reforms being carried out to the Power Sector, you could find I had demanded on my Party's behalf that the Government, as first step should reduce the increased rates of power and then go for constitution of a House Committee. There should be a time limit prescribed within which the House Committee has to submit its report. It may be one month, two months or three months... the Government can prescribe that period. In the mean time, the Committee would tour all the States and submit a report to the Government and the Government has to accept that report. But my submission to the Government through you is, let them first reduce the power tariff and then go for constitution of House Committee.

శ్రీ ఎన్. నర్సింహయ్య :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చివరకు హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. దానికి మేము అంగీకరిస్తున్నాము. ఇంతకు ముందు సభ ద్వారా చెప్పాము, అమ్మా, ఇప్పటికీ 41 శాతం మాత్రమే విద్యుత్ మీటర్ రీడింగ్ అవుతోంది. 59 శాతం విద్యుత్ మీటరింగ్ కావడం లేదని ఎనాలసిస్ చేస్తున్నారు, దీనికి బాధ్యత వహించాల్సింది ప్రభుత్వమే తప్ప, ప్రజల మీద భారం వేయడానికి లేదు. రోజూ చెబుతున్నాం, కోట్లాది రూపాయల బిల్సు కోర్టు ఆర్డర్సు ద్వారానో, మరే ఇతర ఇన్‌ఫ్లుయెన్సు ద్వారానో ఆపి పెట్టిన పెద్దలు ఈ హౌసులోనే ఉన్నారు. ఆ కోట్లాది రూపాయల బోర్డుకు చెల్లించండి. అదీ కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక రాష్ట్రాల గురించి చెబుతున్నారు. నేను సవినయంగా కోరుతునాను, ఏదో టారిఫ్ ఉన్నప్పటికీ మనం మాత్రం 114 లక్షల టన్నుల బియ్యం మాత్రమే ప్రొడ్యూస్ చేస్తున్నాం . 133 లక్షల టన్నులు బెంగాల్ పండిస్తోంది. మనకు వారితో ఎందుకు పోలిక? కాబట్టి వెంటనే రేట్లని సస్పెండు చేసి, హౌస్ కమిటీ వేయండి. మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్న ఉపసంహరణ గురించి మాట్లాడదాం, అఖిలపక్ష కమిటీని వేయమని మొదటి నుంచి కోరుతున్నాం. హౌస్ కమిటీ వేసి, అందరి అభిప్రాయాలు తీసుకుని చేయండి. నార్ల తాతారావు గారు అనేక విషయాలు చెబుతున్నారు. వెంటనే రేట్సు ఉపసంహరిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించి, దీనికి పూనుకోవాలని దానిని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఏదైతే గౌరవ సభ్యులు చెప్పారో దానిని గురించి మొదట నుంచి చెబుతున్నాను. గౌరవ సభ్యులు చెప్పింది, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ట్రాన్స్‌కో సరిగ్గా పని చేయడం లేదని, వేరే రాష్ట్రాలలో పని చేస్తున్నాయని, మనమే అసమర్థతతో పని చేస్తున్నామని అంటున్నారు. నేను చెప్పిన ఇన్‌ఫర్‌మేషను కరెక్టు కాదని చాలామంది రైజ్ చేశారు. మీరు అనుమతి ఇస్తే, ఒక హౌస్ కమిటీ వేసి, ఈ హౌస్ కమిటీని అన్ని రాష్ట్రాలకు పంపించి, వేరియస్ పారామీటర్సు ఆరాష్ట్రాలలోను, మన రాష్ట్రంలోనూ ఎలా పని చేస్తున్నాయో, రిఫారమ్సు మొదలైనవి పరిశీలించి వారి అనుభవాలను తీసుకు వచ్చి ఇస్తే నాకు ఏ మాత్రం అబ్జెక్షను లేదు. హౌసు కమిటీకి ప్రభుత్వం ఒప్పుకుంటున్నాము. కాని, రోల్‌బ్యాక్ అని ఈజీగా మాట్లాడుతున్నారు. రాష్ట్రం అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారు. మీరు ఎంత అడ్డుపడినా నేను రాష్ట్రాన్ని అభివృద్ధి చేసితీరాలి. మళ్లీ జనవరిలో రెగ్యులేటరీ కమిటీ కూర్చుంటుంది. మూడు నెలల టైముంది. మీరు రిపోర్టు ఇవ్వండి. జనవరిలో రెగ్యులేటరీ కమిటీ కలుస్తుంది కాబట్టి, ఇతర రికమెండేషన్సు కూడా తీసుకుని, వాస్తవమైతే ఆ విధంగా చేయాలని, అందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. జనవరిలో ఇండిపెండెంట్ అథారిటీ అయిన రెగ్యులేటరీ కమిటీ కి మీరు మీ పార్టీ తరపున, మేము గవర్నమెంటు తరపున చెబుదాం . ఆ విధంగా రెగ్యులేటరీ కమిటీకి పోదాం . మనం అనుకున్నది కరెక్టు అయితే, రెగ్యులేటరీ కమిటీకి చెప్పి, మళ్లీ రేపు రేట్సు తగ్గిద్దాము . ఆ విధంగా ముందుకు రావాలి. అంతే తప్ప వితండ వాదం పెట్టుకుని,

రోల్ బ్యాక్ అనుకుంటే, గత 5 సంవత్సరాలలో కాంగ్రెసు పార్టీ వారు అడ్డుకున్నారు. అయినా ముందుకు పోతున్నాం. ఎంత అడ్డుకున్నా ఈ రాష్ట్రంలో అభివృద్ధి కోసం నేను వెనకకుపోయే సమస్యే లేదు. అభివృద్ధి కోసం ముందుకు పోదాం .

(అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, హౌసును ఆర్డరులోకి తెస్తారా? ప్రభుత్వమే మాట్లాడాలా, ప్రతిపక్షం మాట్లాడకూడదా? దయచేసి చెప్పండి.

మేడమ్ స్పీకర్ :– ప్లీజ్.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, గడచిన 5 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ పరిపాలనలో కాంగ్రెసు పార్టీ వాళ్లు చాలా రకాలుగా అభివృద్ధిని అడ్డుకున్నారు కాబట్టి ఇవాళ ఎలక్ట్రిసిటీబోర్డు పరిస్థితి ఇలా వచ్చిందని, తప్పు మా మీద వేయడానికి ప్రయత్నిస్తున్నారు ముఖ్యమంత్రి గారు. అంతేనా ముఖ్యమంత్రి గారు?

అధ్యక్షా, ప్రభుత్వంలో, అధికారంలో ఉన్నవారి బాధ్యత ప్రభుత్వాన్ని నడపడం . గడచిన 5 సంవత్సరాలలో కేవలం 26 మంది కాంగ్రెసు వారు ప్రతిపక్షంలో ఉన్నారు. దయచేసి క్లారిఫై చేయాలంటున్నాము. మరో విషయం . 1994వ సంవత్సరం వరకూ ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంవత్సరానికి రూ.27 కోట్లు లాభాలలో ఉంటే, ఈవేళ సంవత్సరానికి రూ.3,641 కోట్లు నష్టం వస్తోంది. అదీ ఒక్క సంవత్సరానికి. గడచిన 5 సంవత్సరాలు ప్రభుత్వం చేసిన దానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తోందా లేక 26 మంది ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని సరిగ్గా డైరెక్టు చేయలేదని మాపైన నెపం వేస్తున్నారా? అధ్యక్షా, పెంచిన రేట్లు చాలా ఎక్కువగా ఉంటున్నాయని, మరీ ముఖ్యంగా చాలా స్లాబ్బు ఇబ్బందికరంగా ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి గారు ఒప్పుకుంటూ, తప్పనిసరిగా జనవరిలో తగ్గిస్తామని అంటున్నారు. చాలా సంతోషం అధ్యక్షా. ఇప్పుడు అడుగుతున్నా, జనవరిలో తగ్గిస్తామని, తగ్గించాలనే ఆలోచన చాలా సంతోషం . కానిఆ చేసే ఆలోచన ఇప్పుడే చేయకూడదా? కారణం ఏమిటంటే, ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎలక్ట్రిసిటీ బోర్డు స్థితిగతులు గడచిన 5 సంవత్సరాలలో పూర్తిగా దిగజారినపుడు వారు రేట్లు పెంచారా? మన రాష్ట్ర పరిస్థితులు ఏమిటి? మన రాష్ట్రంలో హైడ్రో పవర్ గాని, బొగ్గుగాని, న్యాచురల్ గ్యాస్ గాని వీటి పరిస్థితులు ఎట్లా ఉన్నాయి? మన రాష్ట్రంలో ఎక్కువ రేటుకు కరెంటు ఉంటే హర్యానాతోను, పంజాబుతోను, రాజస్థానుతోను కంపేర్ చేస్తారు. అక్కడ బొగ్గు లేదు.

ఉ.10.30

అక్కడ న్యాచురల్ గ్యాస్ లేదు సహజ వనరులు లేవు . హైడల్ పవర్ లేదు . వీటిని మీరు కంపేర్ చేస్తున్నారు . వీటి పరిస్థితి కూడా చూద్దాము . మాకు అభ్యంతరం లేదు. ఈ విషయంలో టెక్నికల్ నిపుణుల సలహాలు కూడా తీసుకొందాము.. వారిని కూడా ఈ కమిటికిఎటాచ్ చేద్దాము . హౌస్ కమిటీని కానిస్టిట్యూట్ చేయండి . The House Committee will go into the details of the last five years performance of Electricity Board in this State. This Committee also would also visit different States and verify the necessity of a tariff hike in those States.

ప్రపం బ్యాంకుకుమీరు ఇచ్చిన వాగ్దానాల పరిస్థితి ఏమిటి ? ప్రపంచబ్యాంకు ప్రతిసంవత్సరం 15 శాతం చొప్పున ఫైనాన్షియల్ ప్రొజెక్షన్

" The detailed description of future financial performance assumption underlying the projections is provided in the financial appraisal report and a summary of financial projection is attached at Annexure-V. The aggregate financial projections of the successor entities are driven by annual average tariff increase of 12% in the next four years. { 15% each in years 2001, 2002 after which marginal increases would suffice for the companies to meet their financial objectives. } "

ప్రతి సంవత్సరం సగటున 12 శాతం అందులో 2001.2002 సంవత్సరంలో 15 శాతం ఖచ్చితంగా పెంచుతామని ప్రపంచబ్యాంకుతో ఎగ్రిమెంట్‌కు మీరు ఎంటర్ అయ్యారు. ఆ ఎగ్రిమెంట్‌లో భాగమే రెగ్యులేటరీ కమిషన్ . దీనిని యధాతధంగా ఇంప్లిమెంట్ చేయడంకోసం రెగ్యులేటరీ కమిషన్ వేశారు దాని సంగతి ఏమి చెబుతారు ? ముఖ్యమంత్రిగారూ, మేము అడిగేది 8 కోట్ల మంది ఆంధ్రరాష్ట్ర ప్రజలు వేచి చూస్తున్నారు . ముఖ్యమంత్రిగారు ఏమి చెబతారా అని ఆత్రంగా ఎదురుచూస్తున్నారు . పెంచినధరలు తగ్గించమని కోరుతున్నారు . ఒక్కొక్కరు తమకు రెండు వందల శాతం పెరిగాయి, మా పరిస్థితి చాలా దయనీయంగా తయారయిందని అంటున్నారు. హౌసుకమిటీ వేయడం వరకు చాలా మంచిదే . మేము అడిగాము, ప్రతిప క్షాలు అడిగాయి. హౌస్ కమిటీ వేయమని, వేస్తామని ఒప్పుకొన్నారు ముఖ్యమంత్రిగారు వేయండి,. దయచేసి ఒకనెల గానీ , రెండు నెలలు గాని, మూడు నెలలు గాని హౌస్‌కమిటీ రిపోర్టు వచ్చేవరకు పెంచిన రేట్ల ట్యారిఫ్ నోటిఫికేషన్ సస్పెండ్ చేయండి . మాకు ఏవిధమయిన అభ్యంతరం లేదు తేజ , జెమిని టివిల ద్వారా ఈ చర్చ అంతా లైవ్ వస్తున్నది రాష్ట్రప్రజలంతా, ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసున్నారు.. ముఖ్యమంత్రిగారు ఏమి జవాబు చెబుతారని ఎదురుచూసున్నారు వారి ఆశలు అడియాలు చేయవద్దు వారి ఆశలపై నీరు పోయవద్దు . మళ్లీ చెబుతున్నాను పెంచిన ధరలను సస్పెండ్ చేయండి హౌస్‌కమిటీ రిపోర్టు ఇచ్చేవరకు the best interest of the State is very much at the basis of our heart. మేము తప్పనిసరిగా రాష్ట్రానికి సంబంధించి ఎలక్ట్రిటీ బోర్డు హెల్తీగా వుండాలని కోరుకొంటున్నాము . దయచేసి అపోజిషన్ పార్టీవారిని కాన్ఫిడెంట్‌లోకి తీసుకోండి . రాష్ట్రానికి సంబంధించిన ప్రజా ఉద్యమం ఇది ఇతర రాష్ట్రాల పరిస్థితులు, ప్రపంచబ్యాంకు పరిస్థితులు పరిశీలిద్దాము . ఆ మేరకు ఒకటి, రెండు, మూడు శాతం పెంచవలసి వస్తే దానికి కూడా ఒప్పుకొంటాము.. మాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు మేము తప్పించుకు పోము మీరు కూడా తప్పుకోవద్దు . తగ్గించి న ఘనకీర్తి మాకు వద్దు మీకే వుండాలి 8 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు, మీ జవాబు కోసం ఎదురుచూస్తున్నారు . మీరు ఏమి చెబుతారా అని చూస్తున్నారు మీరుఇచ్చినమాట నిలబెట్టుకొంటారా లేదా ? ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అధారిటీకి సంబంధించిన బిల్లు ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ఎట్టి పరిస్థితులలోనూ రేట్లు పెంచబోమని అన్నారు ఆ మాట నిలబెట్టుకోవాలని సవినయంగా చేతులు జోడించి కోరుతున్నాను పెంచిన రేట్లను తగ్గించమని కోరుతున్నాను హౌస్‌కమిటీని అపాయింట్ చేయండి చేతులు జోడించి కోరుతున్నాను దయచేసి గమనించండి .

( అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: We want to give our opinion.

MADAM SPEAKER: Already you have agreed for the House Committee. Again do you want to say some thing?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I once again reiterate my stand and my party's stand. First of all, the Hon'ble Chief Minister should suspend the power tariff hike which has been increased. This would be a very honourable way out for him. Now, the House Committee will go to different States to examine various aspects. The terms of reference of the House Committee should be on these lines.

1. What reforms have taken place in other States
2. To examine the working of Electricity Regulatory Commissions of the States who have taken the World Bank loan.
3. The performance indicators given by the World Bank for those States.
4. The status of five steps of adoptable programme lending which the State has agreed to.

The State has taken two hundred million dollars loan out of which hundred million dollars are going for all these things. It is better that he should not succumb to outside pressure. A time limit may be given for the House Committee, we will come back. You suspend the power tariff hike. There will be even

ruling party Members in the House Committee. The House Committee should be very clear and precise.

(అంతరాయం )

మేడం స్పీకర్ : మీరు చెప్పారు కదా నర్సింహయ్యగారూ, మీ అభిప్రాయంమీరు చెప్పారు . హౌస్ కమిటీ వేయాలన్నారు కదా ? దయచేసి కూర్చోండి .

( అంతరాయం )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నా రిప్లయి వినండి విన్న తరువాత చెబుతాను మీరు విని, తరువాత అడగండి చెబుతాను, ఇది భావ్యం కాదు, మధ్యలో మాట్లాడడం పద్ధతి కాదు సభ సంప్రదాయం కాదు .

మేడం స్పీకర్ : హౌస్‌కమిటీకి ఒప్పుకొన్నారు ముఖ్యమంత్రిగారు నిలబడి వున్నారు మీరు కూర్చోండి .

SRI ASADUDDIN OWAISI: Let the Government constitute a House Committee and suspend the power tariff hike. We are ready for it, we will prove it.

( సిపిఎం పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎన్ రాజయ్య, జి నరసయ్య వెల్ వద్దకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేయసాగారు ) .

MADAM SPEAKER: I do not allow any body.

ఉ. 10.40

(అంతరాయం)

శ్రీ ఎన్.నర్శింహయ్య : మా అభిప్రాయం చెప్పనివ్వండి , హౌజ్ కమిటీ వేయమనండి. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. 106 లాఠీ ఛార్జీలు అయ్యాయి. తలలు పగిలాయి. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోమని చెప్పండి. హౌజ్ కమిటీ వేయమని చెప్పండి.

SRI ASADUDDIN OWAISI: Let the House Committee be constituted while suspending the present power tariff hike. A time limit may be fixed for the House Committee to submit its report. The Hon'ble Chief Minister has agreed for the House Committee.We are ready for it, we will prove it.

// INTERRUPTIONS //

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు ఏదైతే అనౌన్స్ చేసారో, దాని గురించి చెప్పనివ్వండి.
Please resume your seats.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు : ఐ హావ్ ఎ పాయింట్ ఆఫ్ సబ్మిషన్ . ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తున్నారు. రిప్లయ్ పూర్తయిన తరువాత మెంబర్స్‌కు కావలసిన క్లారిఫికేషన్స్ అడగవచ్చు, డిమాండ్ చేయవచ్చు. ముందు ఆయన రిప్లయ్ కానివ్వండి.

( సభ్యులు శ్రీ గుమ్మడి నరసయ్య, శ్రీ సున్నం రాజయ్య పోడియం వద్దకు వెళ్లారు )

అధ్యక్షా,  ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇచ్చే తరుణంలో వెల్‌లోకి వచ్చి ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం మంచిది కాదు. 5 రోజులపాటు వేరే సబ్జక్ట్‌కు వెళ్లకుండా ఇదే సబ్జక్ట్ మీద మాట్లాడడం జరిగింది. దీనిని కంప్లీట్ చేసుకుని బడ్జెట్ మీద మాట్లాడుకోవలసిన అవసరం వుంది. Through you, I appeal to the Hon'ble Members to go back to their chairs.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారో వినండి.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా , నేను మీద్వారా అపీల్ చేస్తున్నాను, ఈ రకంగా ముఖ్యమంత్రిగారి రిప్లయ్‌ను అబ్‌స్ట్రక్ట్ చేయడం మంచి పద్ధతి కాదు. రిప్లయ్ అయిపోయాక మిగిలిన విషయాలు అడగవచ్చు. క్లారిఫికేషన్స్‌లో మీరు అడిగినదానికి చెప్పడానికి ముఖ్యమంత్రిగారు సిద్ధంగా వున్నారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : మీరు ఏదైతే అడిగారో, దానిమీద వారు చెప్పడానికి సిద్ధంగా వున్నారు. వారు యాక్సెప్ట్ చేస్తారా లేదా అనేది వారు చెప్పాలి కదా? వారు చెప్పేది మీరు వినండి. రాజశేఖర రెడ్డిగారూ మీరు చెప్పాల్సింది మీరు చెప్పారు. అదేవిధంగా ఇంద్రసేనారెడ్డిగారు, మైసూరా రెడ్డిగారు, నరసింహయ్యగారు, ఒవైసీగారు చెప్పారు. సి.ఎం .గారు చెప్పింది విన్న తరువాత మీరు చెప్పవచ్చు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పీకరుగారూ, దయచేసి మేము ఏమి మాట్లాడుతున్నామో తెలియకుంటే ఎట్లా? విని జవాబు చెప్పండి. మేము చెప్పేది మా గురించి కాదు, సి.పి.ఎం .వారి గురించి. మేము క్లారిఫికేషన్స్ అడిగాము, మిగిలిన ప్రతిపక్ష పార్టీలవారు అడిగారు, హౌజ్ కమిటీ వేయమని అడగడంతోపాటు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించమని చెప్పాం . మేము అడిగాము, మజ్లిస్ పార్టీ వారు అడిగారు. సి.పి.ఎం . వారికి ఒక అవకాశం ఇవ్వండి. అలా వారికి అవకాశం ఇచ్చి వారు చెప్పింది వినే సాంప్రదాయం వుంది. మీరు రెండు నిమిషాలే ఇవ్వండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : (ప్రతిపక్ష పార్టీల సభ్యులను ఉద్దేశించి) మీరు హౌజ్ కమిటీ వేయమని కోరారు. వారిని రిప్లయ్ ఇవ్వనివ్వండి. రిప్లయ్ ఇచ్చిన తరువాత మీకు క్లారిఫికేషన్స్‌లో అవకాశం ఇవ్వమంటే ఇస్తాను.

(శ్రీ ఎన్ . నరసింహయ్యచే తీవ్ర అంతరాయం )

SRI N.RAGHUVEERA REDDY: He is representing a national party. How can you say 'no' to him?

మేడమ్ స్పీకర్ : మీ అభిప్రాయాలు మీరు చెప్పారు. వారిని రిప్లయ్ ఇవ్వనివ్వండి. ప్రతిసారీ వెల్ దగ్గరకు వచ్చి ఆపర్ట్యునిటీ తీసుకోవాలనుకుంటే పొరపాటు. మీ అభిప్రాయాలు మీరు చెప్పడం జరిగింది. హౌజ్ కమిటీ వేయమని కోరారు. వారిని రిప్లయ్ చెప్పనివ్వండి.

SRI N.INDRASENA REDDY: Madam Speaker, I am on Point of Order.

MADAM SPEAKER: What is your Point of Order?

శ్రీ ఎన్.నర్సింహయ్య : అధ్యక్షా, వాస్తవాలు చెప్పడానికి 2 నిమిషాల టైమ్ కావాలి. మీరు దయచేసి ఆగ్రహించవద్దు.

మేడమ్ స్పీకర్ : మీకు అవకాశం కావాలనుకున్నప్పుడల్లా మీ మెంబర్స్‌ను తీసుకొచ్చి వెల్‌లో కూర్చోబెట్టడం మీకు భావ్యం కాదు, అది పద్ధతి కాదు. మీరు పద్ధతిగా వుంటే ఎవరికీ ఆగ్రహం రాదు.

(పోడియం వద్ద నుంచి శ్రీ సున్నం రాజయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య తమ స్థానాలకు వెళ్లారు.)

శ్రీ ఎన్. నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఎంతో దురదృష్టవంతుడ్ని. కనీసం మైకు తీసుకోవడానికే గొంతు చించుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది ఈ హౌజ్‌లో. ముఖ్యమంత్రిగారిని నేను సూటిగా అడుగుతున్నాను. గత 80 రోజుల నుంచి జరుగుతున్న ఉద్యమాన్ని గురించి అడుగుతున్నాను. ఒక జాతీయ పార్టీ ప్రతినిధిగా నేను ఒకటే అడుగుతున్నాను. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకుని, ఒక హౌజ్ కమిటీని వేయండి. తరువాత మీరు చెప్పే రెగ్యులేటరీ కమిటీ అనేది ఎక్కడనుంచో రాలేదు, ఈ హౌజ్‌నుంచే వచ్చింది. అవసరమైతే నిబంధనలను సవరించడానికి మీరు ముందుకు రండి. మీరు అభివృద్ధి, అభివృద్ధి అంటున్నారు . ప్రపంచబ్యాంకు మెచ్చుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలో 8.6 శాతం, మహారాష్ట్రలో 7.4 శాతం, తమిళనాడులో 5.2 శాతం ............

( ఈ దశలో శ్రీ నరసింహయ్యకు మైకు కట్ చేయబడింది)

అధ్యక్షా, అక్కడ అసలు జీతాలు కూడా లేని పరిస్థితి వుంది. ఎం .ఎల్.ఎ.లకు జీతాంలు రావడం లేదు, మందుల బిల్లులకు డబ్బులు లేవు. అన్యాయం జరిగిపోతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ..............

(శ్రీ గుమ్మడి నరసయ్యచే తీవ్ర అంతరాయం )

మేడమ్ , మీరు క్లారిఫికేషన్స్‌లో ఇవ్వండి, నేను సమాధానం చెబుతాను. ఈ రోజు 'హిందూ' పేపర్లో వచ్చిన ఎడిటోరియల్ చూస్తే సైనా వారికి ఒక ఆలోచన వస్తుందేమోనని చెబుతున్నాను.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : మాకు అవసరం లేదు

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః ప్రపంచం ఏమైనా మీకు అవసరం లేదు . మీరు చెప్పిందే చెయ్యాలి. అంతే కదా?

" When the controversy over the power tariff in Andhra Pradesh has assumed major dimensions and with the opposition determined to continue with the agitations till Chandrababu Naidu administration agrees to atleast a partial roll back of the increase."

You are asking for roll back but they have written only partial roll back of the increase.

"The Government has been quite transparent in its handling of the power reforms. The Congress-I, which runs other State Governments must realise, it cannot stretch this agitation too far."

ఉ.10.50

When an independent State Electricity Regulatory Commission has been set up and its Tariff Committee has fixed rates after public sittings, it is wrong to proceed with these violent protests. The rules are irreversible. The Congress-I Regime in Karnataka also plans to revise its power tariff soon. Now that the Chief Minister Mr. Naidu has offered to take up the issue with the Commission next year and introduce six slabs in stead of four. It is high time that the Opposition gave up its agitation. It must present its case to the Regulatory Agency. The positive aspect in the Budget is the Government's move to provide for the power subsidy in its frame-work -- a direct subsidy of Rs.1626.00 crores to the TRANSCO and the take-over of a debt liability of Rs. 730-00 crores. Further the Government has allocated a substantial sum of Rs.2606.00 crores to the Power Sector. While saying so, observed, 'The growing subsidy Bill, the populace schemes and the growing agitation have hurt the image of Andhra Pradesh and Mr. Naidu among foreign investors in recent months.' and suggested, 'Now that he has a full five years tenure ahead of him, the Chief Minister must set the House in order and move ahead with the second generation reforms in theState.'వారు ఈ రోజు అడ్డం పడుతూ ఉన్నారు. వేరే వారు ఇన్వెస్ట్ చేయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. ఇది మంచిది కాదని చెప్పారు. ఒక నేషనల్ పేపర్ ఎడిటోరియల్‌లో వచ్చింది. వారిలో ఇప్పుడయినా మార్పులు రావాలి.

ః అంతరాయం ః

చాలామంది రిఫార్మ్స్ గురించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ రిఫార్మ్స్ 1996లో ప్రారంభించి రెగ్యులేటరి కమీషన్‌ని పెట్టాలని ఆ రోజు ఆలోచించాము. చాలా మంది వరల్డ్ బ్యాంక్ కోసం చేసామని అన్నారు. నేను అడిగేది ఏమిటంటే 1992లో ఒక్క సంవత్సరం 40 శాతం పవర్ హైక్ చేశారు. దేని కోసం చేశారు. 12 సంవత్సరాల్లో 4 సంవత్సరాలు పని చేసాయి. ఒక సంవత్సరం 40 శాతం పవర్ హైక్ చేసినవారు మాట్లాడడానికి ఏమి అధికారం ఉంది. ఈ రోజు ఒక వరల్డ్ బ్యాంక్ కోసం కాదు. నేను పూర్తి చేయాలి.....

You have to.....

ః అంతరాయం ః

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి ః అధ్యక్షా,.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇలా చేయడం కరెక్ట్ కాదు. ఇప్పుడు కాదు., నన్ను మాట్లాడనివ్వమనండి.......

ః కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల నుండి పోడియం వద్దకు, వెల్ వద్దకు చేరుకుని' We demand House Committee, పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలి, హౌస్ కమిటి వేయాలి'అని నినాదాలు చేయసాగారు ః

ః తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి We demand go backఅని అనసాగారుః

శ్రీ వై. రామకృష్ణుడు ః ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇస్తున్నారు, ఇలా మధ్యలో మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదు. ముఖ్యమంత్రిగారి రిప్లయి పూర్తి అయిన తరువాత వారు కావలసిన విధంగా డెమాన్‌స్ట్రేషన్ చేయవచ్చు. కాని ఇలా చేయడం మంచి సాంప్రదాయం కాదు. రిప్లయి పూర్తి అయిన తరువాత వారికి ఎలా కావాలంటే అలా చేయమనండి. మేము ఏది చేయాలో అది చేస్తాము......

ః అంతరాయం ః

ఇది మంచి పద్ధతి కాదు. హౌస్ ప్రొసీడ్జర్‌ని ఆపరాదు. ఏ ఒక్క మెంబర్ మధ్యలో మాట్లాడరాదు. ముఖ్యంగా నేషనల్ పార్టీకి ఇది సభా సాంప్రదాయం కాదు. కాబట్టి నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.
కాంగ్రెస్ శాసనసభ్యులందరూ...........

ః అంతరాయం ః

ః కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరూ' ముఖ్యమంత్రి మొండి వైఖరి నశించాలి'అని నినాదాలు చేయసాగారు ః

MADAM SPEAKER: Please co-operate with the chair.

ః కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు 'ప్రజా వ్యతిరేక విధానాల ప్రభుత్వం నశించాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి, హౌస్ కమిటిని వేయాలి'అని నినాదాలు చేయసాగారు.

శ్రీ వై. రామకృష్ణుడుః కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులను తమ తమ స్థానాలలో కూర్చోమనండి. వారి లీడర్ మాట్లాడతామంటే మాట్లాడమనండి. ముఖ్యమంత్రిగారు రిప్లయి చెప్పేటప్పుడు ఇలా మధ్యలో లేవడం సభా సాంప్రదాయమా?
I request the Members to resume their seats.

ఉ.11.00

వారందర్ని కార్చోమనండి. కావాలంటే రాజశేఖరరెడ్డి గార్కి మాట్లాడడానికి సమయం ఇవ్వండి. మేమంతా కామ్‌గా కూర్చొంటాము. పిమ్మట ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. అప్పుడు వారు కూడా కామ్‌గా కూర్చోవాల్సి ఉంటుంది. ఈ విధంగా సభ నడవడానికి సహకరించాల్సినదిగా అందరినీ కోరుతున్నాను. అపోజిషన్ వారు చెప్పే వ్యూస్, ప్రభుత్వం చెప్పే వ్యూస్ ప్రజలకు వెళ్లాలి. అలా కాకుండా మీ వ్యూసే ప్రజలకు వెళ్లాలని, మా వ్యూస్ ప్రజలకు వెళ్లకుండా ఉండాలనేలా చేయడం భావ్యం కాదు. ముఖ్యమంత్రి గారు కరెక్టుగా ఫిగర్స్ చెపుతున్నారు. అనేకాకుండా వేరియస్ నేషనల్, ఇంటర్నేషనల్ పేపర్లు రిఫామ్స్‌పై అప్రీషియేట్ చేస్తూ వ్రాసిన ఆర్టికల్స్ చెప్పడం జరుగుతోంది. ఆ ఇన్ఫర్మేషన్ అంతా అక్కరలేదన్న నెపంతో వారు హౌజ్‌ని స్టాల్ చేస్తున్నారు. మీరు రాజశేఖరరెడ్డి గార్కి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. వారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు రిప్లయి చెపుతారు.

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- నేను **హౌజ్ కమిటీకి ఒప్పుకొంటున్నాని** చాలా స్పష్టముగా చెప్పాను. **హౌజ్ కమిటీకి ఒప్పుకొంటున్నాని** మళ్లీ ఒకసారి అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. హౌజ్‌కమిటీకి ఒప్పుకొన్నా మీరెందుకింకా గొడవ చేస్తున్నారో నాక ర్థం కావడం లేదు. కనీసం ఇప్పుడైనా వారు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొంటే మంచిది. వారి లీడర్‌ని మాట్లాడనివ్వండి. తరువాత నన్ను కంప్లీట్ చేయనీయండి.

(అంతరాయం)

MADAM SPEAKER: Please resume your seats.

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాల్లో వెళ్లి కూర్చొన్నారు. )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మీరు చెప్పినా కూడా మాకు మైకులు ఇవ్వరు. మైకులు ఇచ్చిన వారి దయకు చాలా థ్యాంక్స్. ఇంతకు ముందు కూడా చిన్న క్లారిఫికేషన్ ఇస్తామంటే ఇవ్వలేదు. మేమేదైతే మాట్లాడతామని అనుకొంటామో అది మీరే ముందు ఊహించుకొంటారు. ముందే మమ్మల్ని మాట్లాడనిస్తే ఈ సమస్య ఇంతవరకు వచ్చేది కాదు. నాకు అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం.

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారు మీకు ఎప్పుడూ అవకాశం ఇస్తూనే ఉన్నాను. ఇప్పుడు ఇస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ముఖ్యమంత్రి గారు హౌజ్‌కమిటీ వేయడానికి ఒప్పుకొన్నందుకు చాలా సంతోషం. అంటే హౌజ్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొడానికి పూర్తిగా ఒప్పుకొన్నట్లు. హౌజ్ కమిటీలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులే ఎక్కువగా ఉంటారు. హౌజ్ కమిటీ చెప్పిన మేరకే నిర్ణయాలు ప్రభుత్వం పాటిస్తుందని ప్రభుత్వం ఒప్పుకొన్నందుకు చాలా సంతోషం. హౌజ్ కమిటీని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొన్నాక, హౌజ్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొన్నాక, హౌజ్ కమిటీని అప్పాయింట్ చేశాక ఆ కమిటీకి ఏవైనా అధికారాలు ఉండాలా ? అక్కరలేదా ? చెప్పండి. ముందే ఛార్జీలు పెంచేశారు. ఏ విధమైన అధికారాలు లేకుండా, విధులు లేకుండా, ఒక హౌజ్ కమిటీని వేశామంటే దాని వల్ల వచ్చే ప్రయోజనం ఏమిటి ? పెంచిన విద్యుత్ ఛార్జీలను ముఖ్యమంత్రి గారు జనవరిలో తగ్గిస్తామని ఆలోచన చేస్తున్నట్లు వార్తా పత్రికల ద్వారా చాలాసార్లు చెప్పారు. ఇప్పుడు మనం ఆగస్ట్ మాసం లో ఉన్నాము. జనవరికి మరో నాలుగు మాసాలు ఉంది. ముఖ్యమంత్రిగార్ని అడిగేదేమంటే హౌజ్ కమిటీని వేసినప్పుడు వాటికి కొన్ని అధికారాలు ఉండాలా అక్కరలేదా ? ఈ రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు, ఇతర రాష్ట్రాల పరిస్థితులతో పోల్చి చూడడానికి అవకాశం ఉండాలి. ఆ హౌజ్ కమిటీ పూర్తిగా అన్ని విషయాల్లోకి వెళ్లి స్టడీ చేయాలి. ఆ హౌజ్ కమిటీకి అవసరమైన మేరకు ఎలక్ట్రిసిటీ బోర్డు హెల్తీగా ఉండాలి. సక్రమంగా పనిచేయాలి. క్వాలిటీ పవర్, క్వాంటిటీ పవర్ రావాల్సిన అవసరం ఉంది. దీనిననుసరించి పెంచాల్సిన అవసరం 14 శాతం ఉందని హౌజ్ కమిటీ నిర్ణయిస్తే మేము ఒప్పుకొంటాము. దానికి అభ్యంతరం లేదు. ఆ హౌజ్ కమిటీ 5 శాతం అనో, ఒక్క శాతం అనో, అసలు పెంచాల్సిన అవసరం లేదనో చెపితే దానికి కూడా అవకాశం ఉండాలి. కాబట్టే హౌజ్ కమిటీ వేసినప్పుడు ఆ హౌజ్ కమిటీకి అధికారాలు ఉండాలి. అధికారాలు లేని హౌజ్ కమిటీని వేస్తే లాభం లేదు. ఎటుతిరిగీ ముఖ్యమంత్రి గారు నాలుగు మాసాల తరువాత విద్యుత్ ఛార్జీలను తగ్గించుతామని అంటున్నారు. అంటే ఇప్పుడు **పెంచిన ధరలను సస్పెండ్** చేయండి. హౌజ్ కమిటీ వేయండి. ఆ హౌజ్ కమిటీ అన్ని డీటేల్స్ లోకి వెళ్లడానికి అవకాశం ఇవ్వండి. అందుకని హౌజ్ కమిటీ వేస్తామని అంటుంటే అటువంటి హౌజ్ కమిటీ నాలిక గీసుకోడానికి కూడా పనికిరాదని తెలియజేస్తున్నాను అధ్యక్షా. హౌజ్ కమిటీకి అధికారాలు లేకుండా ఉంటే లాభమేమీ ఉండదు. అధికారాలు ఇచ్చి హౌజ్ కమిటీని వేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు హౌజ్ కమిటీ వేస్తున్నారు కాబట్టి పెంచిన విద్యుత్ ఛార్జీలను హౌజ్‌కమిటీ నివేదిక వచ్చే వరకు సస్పెండ్ చేయండి. దీనికి ముఖ్యమంత్రిగారు స్పష్టముగా సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు చెప్పే సమాధానం కోసం 8 కోట్ల ఆంధ్ర ప్రజానీకం వేయి కళ్లతో ఎదురు చూస్తోంది. వారి (ప్రజలు) ఆలోచనలపై చన్నీళ్లు చల్లవద్దు. వారి ఆలోచనలు గమనించండి. మీరు సభకి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోండి. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే సస్పెండ్ చేయండి. హౌజ్ కమిటీ వేయండి. హౌజ్ కమిటీ విద్యుత్ ఛార్జీలు ఏ మేరకు పెంచాల్సిన అవసరం ఉంటుందనేది feels in its wisdom and judiciousness and accordingly it

will be done. దానికి మేము ఒప్పుకుంటాము. ఇది మా కోసం కాదు, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం మొత్తం ముఖ్యమంత్రి గారి జవాబు కోసం వేచి చూస్తోంది. హౌజ్ కమిటీ ఎటూ వేస్తామన్నారు కాబట్టి వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయండి.

ఉ. 11.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః- అధ్యక్షా, మేము మూడు రోజుల క్రితం హౌస్ కమిటీని వేయమని మొట్టమొదటగా బి.జె.పి తరఫున అడిగాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతున్నపుడు , వేరియేషన్స్ వున్నపుడు కమిటీ వేరే రాష్ట్రాలకు పోయి చూద్దాము అన్నారు. ఈరోజు గవర్నమెంటు తరఫున ముఖ్యమంత్రిగారు ఆ ప్రపోజల్స్‌ను యాక్సెప్ట్ చేస్తున్నామని చెప్పారు. కాబట్టి ఈ వాదనలు , ప్రతివాదనల మీద మీరు ఒక ఎనౌన్స్‌మెంట్ చేయకపోతే, దాని శాంక్టిటీ పోతుంది. అందరూ ఒప్పుకున్నారు కాబట్టి, ముందు మీరు దీనిని ఎనౌన్స్ చేయవలసిన అవసరం వుంది. ఈ హౌస్ కమిటీకి పరిమితులు ఏమి వుండాలి? మనం ఏమి పరీక్షించాలి? ఏ ఇష్యూలలో ముందుకు పోవాలి -- అన్నవి కూడా ముందుగా నిర్ణయించుకోవాలి. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా మిగతా రాష్ట్రాలలోను, ఇక్కడ ఏరకమైన వ్యత్యాసం వుందో, ఫెసిలిటీస్ ఏవిధంగా వున్నాయో, మిగతా ఇన్‌పుట్స్ ఏవిధంగా వున్నాయో, అవి ఏ ప్రపోర్షనేట్‌గా వున్నాయో, థర్మల్‌గానీ, హైడల్‌గానీ ఏవిధంగా ప్రొడ్యూస్ అవుతున్నాయన్నది కూడా చూసి, మనం స్టడీ చేయడం కోసం కమిటీ వేయాలని నా అభిప్రాయం . ఇవన్నీ స్పష్టంగా వుండాలన్నదే నా అభిప్రాయం . హౌస్ కమిటి విషయంలో ప్రతిపక్ష సభ్యులు ఒక మాట అన్నారు. అది అబ్జక్షనబుల్. హౌస్ కమిటీ వేసిన తరువాత దానికి అధికారాలు వున్నాయా, లేదా, లేనట్లయితే దానిని కొనసాగించడానికి ఒప్పకోరాదు అనేది కరెక్టు కాదు. మనకు 18 కమిటీలు వున్నాయి. హౌస్ కమిటీలు వేసినా, అవి రిపోర్టును ఇచ్చిన దానికి ఒక శాంక్టిటీ వుంటుంది. కమిటీ రిపోర్టు మనం హౌస్‌లో పెడతాము. అలా పెట్టిన రిపోర్టును గూర్చి డిస్కస్ చేసే హక్కు మనకు వుంటుంది. కాబట్టి మనం చేసే పనులను మనకు మనమే ఫ్లోర్‌లో కించపరచడం అన్నది సరి అయినది కాదు. బి.జె.పి తరఫున , ఇతర పక్షాల వారు చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈ బిల్స్ ఏవైతే వున్నాయో అవి ప్రజలకు అధిక భారంగా వున్నాయి . ఇందుమూలంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దానిని తగ్గించండని చెప్పారు. అదేవిధంగా ఎవరైతే బిల్స్ పే చేయలేకపోతున్నారో, వాళ్ల మీద యాక్షను మీరు వెంటనే తీసుకోకండని, ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతనే మీరు చేయాలని మేము కోరుతున్నాము. మేము అడుగుతున్నాము, మీరు ఆలోచిస్తామని అంటున్నారు. కనుక మీరు బిల్ పే చేయకుండా వున్నవారిపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా వుండాలని చెప్పాము. ఇప్పుడు వారు హౌస్ కమిటీ వేస్తామని అంటున్నారు. కాబట్టి మళ్లీ జనవరిలో ఎలాగూ కొత్త దానికి పోతున్నాము కాబట్టి, ఈ లోపల పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలన్నదే మా పార్టీ అభిప్రాయం . కాబట్టి హౌస్ కమిటీ వారు అందులోనే కండిషన్స్ పెట్టి, ఒక టైము బౌండు పెట్టి రిపోర్టు ఇవ్వాలి. ఆ పర్యూలో మనం ముందుకు పోవాలి. ఈరోజు 7 కోట్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు, దీని గురించి ఇక్కడ ఏమి జరుగుతుందోననీ, దాని ఫలితాలకోసం ఎదురు చూస్తున్నారు. కాబట్టి దీనిని ఈరకంగా కన్‌క్లూడ్ చేయాలని, ఆ తరువాతనే మిగతా కార్యక్రమాలకు పోవాలని మా అభిప్రాయం చెపుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, after two months some positive signals have come from the Government. The Hon'ble Chief Minister has atlast agreed for a House Committee. Our demand is that you kindly suspend the hike in power tariff till the Committee submits its report and with regard to terms of reference of this Committee, Madam Speaker, I requestly you to kindly call for a meeting of all the Floor Leaders in your chambers, so as to enable us to ventilate our opinion about the terms of reference of the House Committee. Can't this Government suspend the hike in power tariff just for a period of seven weeks from now. We are raising this demand in the interests of the people of the state as a whole. This is a burden on the part of the people. The Government has taken a serious anti-people step. If the House Committee feels that Andhra Pradesh Electricity Regulatory Commission's decision is justifiable, we will definitely accept it and we will abide by it. Let there be a

detailed discussion on the terms of reference of the House Committee. Let the Government come out with the clear-cut terms of reference of the House Committee.

శ్రీ ఎన్. నర్సింహయ్య:- అధ్యక్షా, ఇప్పటికే మా పక్షాన, కాంగ్రెసు పక్షాన అనేక అంశాలు సభ ముందు , ప్రభుత్వం ముందు తమ ద్వారా ఉంచడం జరిగింది . మేము కోరేది ఏమంటే విద్యుత్ చార్జీలు పెంచడం ద్వారా మోయలేని భారాన్ని ప్రజలు పడవలసి రావడంతో వాళ్లు ఆందోళనలు చేస్తున్నారు. లాఠీల దెబ్బలు కూడా తింటూ ఎంతో ప్రయాస పడుతున్నారు. అందుకోసం 9 వామ పక్షాలు , కాంగ్రెస్ వారే కాకుండా, జాతీయవాదులు, స్వాతంత్ర్య సమర యోధులైన శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు కూడా ధరలు తగ్గించమని చెపుతున్నారు. దయచేసి ప్రభుత్వానికి తమ ద్వారా తెలిపేదేమంటే మన ప్రభుత్వం పెంచిన ఈ ధరలు, ఎవరి ఆదేశాల మేరకు పెంచినప్పటికీ ఈ విషయమై ఉపసంఘం వేసి , వాటి సిఫారసుల మేరకు మాత్రమే చేస్తున్నామన్నారు. అది వాస్తవమా? కాదా? కమిటీ వేసే ముందు, కమిటీ రెకమెండేషన్స్‌కు ముందే ఉపసంహరించుకుంటారా? కమిటీ ఈఅభిప్రాయాలను మీరు పరిగణనలోకి తీసుకుంటారా? అందువల్ల మీరు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరిస్తారా? హౌస్ కమిటీ వేసినా ఎంతవరకు న్యాయం జరుగుతుంది? ఈ రోజు ముఖ్యమంత్రి గారు పెంచిన ధరలను జనవరిలో తగ్గిస్తాము అన్నారు. కొన్ని ఉదంతాలు వున్నాయి. మద్య నిషేధం విధించినప్పుడు, కిలో రెండు రూపాయల బియ్యం పథకం విషయంలోనూ ఇలాగే చెప్పి, బియ్యం మూడు రూపాయలు చేశారు. ఆరోజుకూడా ప్రజలకు తగ్గిస్తామని చెప్పారు. కానీ తగ్గించలేదు. కనుక పెంచిన చార్జీలు తగ్గవు. అందువల్ల దయచేసి కమిటీ వేసే ముందు , ఆ కమిటీని స్ట్రెంగ్దెన్ చేసేందుకుగాను , ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు? పెంచిన విద్యుత్ చార్జీలను సస్పెండు చేసి, ఏవిధమైన సిఫారసులు ఇవ్వాలో, టైము బౌండు ప్రకారం చేయాలి. ప్రజలు ఎంతో ఆదుర్దాగా వున్నారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రజలు ఎంతోమంది ఈ విషయమై యాజిటేషను చేయడం వల్ల వాళ్ల తలలు పగిలాయి. లాఠీ చార్జీకి గురి అయ్యారు. ఆందోళన అరాచకంగా వుందని తెలియ జేస్తున్నాను.

(అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను ఈ హౌస్ కమిటీకి అధికారం లేకుంటే అది నాలుక గీసుకోవడానికి కూడా పనికి రాదని అన్న విషయం , అది ఈ హౌస్‌ను ఏవిధంగానూ తక్కువ చేసి చెప్పాలనే ఉద్దేశ్యంతో అనలేదు. హౌస్ యొక్క ప్రాధాన్యం తగ్గించాలన్న ఉద్దేశ్యం అంతకన్నా కాదు. కానీ హౌస్ కమిటీ when it is going into the details of a particular subject పెంచవలసిన జస్టిఫికేషన్ వుందా, లేదా? మన రాష్ట్రానికి సంబంధించిన సమస్యలో , ఇతర రాష్ట్రాలకు వెళ్లి, అక్కడ పరిస్థితులను చూసి ఒక డెసిషనుకు రావడానికి ఈ హౌస్ కమిటీ రిపోర్టు కావాలి. అంటే మనం తొందరగా రిపోర్టు తయారు చేయాలి. దానికి ఒవైసీగారు చెప్పినట్లు 7 వారాలు , లేక 4 వారాలు తీసుకోండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. తొందరగా రిపోర్టు ఇవ్వమని , ఆ రిపోర్టును వెంటనే పరిగణనలోకి తీసుకునేలా ఒప్పుకుంటే బాగుంటుందని అన్నాను. ఈ హౌస్ కమిటీ వేయక ముందు వున్న విధంగా టారిఫ్ అలాగే వుంటే బాగుండదనీ చెపుతున్నాను. అలా కానప్పుడు దీనివల్ల ప్రయోజనం వుండదని చెప్పాను.

మరో చిన్న సజషనండీ. ఒక వేళ ప్రభుత్వానికి ఈ విధంగా హౌస్ కమిటీ వేసే సమయంలో, ఈ పెంచిన రేట్లు తగ్గించడానికి ఇబ్బందిగా వుంటే, కాంగ్రెసు పార్టీ ఇంతకు ముందు ఒక సజెషను ఇచ్చింది. ఒక ఆలోచన చెప్పింది. మీరు చెపుతున్న రూ.2,400 కోట్ల సబ్సిడీ , ఈ సంవత్సరం ఒక్కసంవత్సరం ఇవ్వండి. మేము రేట్లు ఏ ఒక్క ఎగ్ర ఏగానీ కూడా పెంచమని , రైతులకు ఉచితంగా విద్యుత్తును ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. దానికయినా ఒప్పుకోమనండి. మాకు అభ్యంతరం లేదు.

ఉ.11.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా , రోశయ్యగారు ఒకసారి చెప్పారు 'కాంగ్రేస్ వాదిగా 1982వరకు అన్ని కాంగ్రేస్ ప్రభుత్వాలు పవర్ జనరేషన్ వైపు ఆదికృతకు శ్రద్ధ చూపించి డిస్ట్రిబ్యూషన్‌వైపు తగిన శ్రద్ధ చూపించలేదని నేను అంగీకరిస్తున్నాను.''

(అంతరాయం)

నన్ను చెప్పనీయండి,తరువాత మీరు చెప్పండి.

''1989 డిసెంబరు 3న కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్న తరువాత నేను పవర్ మినిష్టర్‌ను అయ్యాను.'' ఇది చెప్పింది రోశయ్యగారు. ''పవర్ జనరేషన్ సాధ్యమైనంత త్వరగా పెరిగేలా చూస్తానని చెప్పినమాట నిజమే. మిత్రులు మాధవరెడ్డిగారు మాట్లాడుతూ పవర్ జనరేషన్ పెంచుతానని మాట ఇచ్చావు ఇప్పుడు మాట తప్పావు. మాట తప్పినట్టు రుజువు అయింది కదా ఉరి వేసుకొంటావా అని అడిగారు.నిజమే మాట తప్పిన వారెవరైనాసరే శిక్ష విధించాల్సిందే ఒకప్పుడు నేను మాట అన్నాను . ఇప్పుడు తప్పాను కనుకే ఉరి వేసుకోడానికి ఈ తాళ్లు తెచ్చాను. '' అని చెప్పి రోశయ్యగారే ఈ హౌస్‌లో ఒప్పుకొన్నారు. ఈ పరిస్థితులలో మళ్లీ మీరు మాకు అధికారం ఇచ్చివేయండి మేము మొత్తం సర్వనాశనం చేస్తాము మీరు చూడండి అంటే ఎట్లా అండీ?మమ్ములను నమ్ముకొనే అధికారం మాకు ఇచ్చారు తప్ప మీకు అధికారం ఇవ్వలేదు. మిమ్ములను అపోజిషన్‌లో కూర్చోమన్నారు. మంచి సలహాలు ఇవ్వండి ఉంటే తీసుకొంటాము మంచి చేయడానికి ప్రయత్నం చేస్తాము కాని మీరు మాకు అప్పచెప్పండి మొత్తం సర్వనాశనం చేస్తాం, మీరు గ మ్మున ఉండండి, మీరు అప్రతిష్టపాలు కావాలంటే మేము సిద్దంగా లేమని చెప్పి మరొకసారి తెలియచేసుకొంటున్నాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్‌గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? కాని వారిని చెప్పనీయండి.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: ★★ ** నేను పాయింటు ఆఫ్ ఆర్డర్ అడిగితే ఇవ్వకపోతే నేను ఏమి చేయాలండీ.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: నేను రికార్డ్స్ పరిశీలిస్తాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, మీరు మీ పాయింటు ఆఫ్ ఆర్డర్ ఏమిటని మైసూరారెడ్డి గారిని అడుగుతున్నారు. ఆయన చాలా గట్టిగా సభా సాంప్రదాయాలు తెలియని అధ్యక్షురాలు ఉన్నప్పుడు మా పాయింటు ఆఫ్ ఆర్డరు ఎట్లావస్తుందని అన్నారు. ఇంతకుముందు నిన్న కూడా అపోజిషన్ లీడరు గారు అమ్మ అంటే తప్పు అన్నారు.తెలుగు భాషా ప్రయోగం గురించి చెప్పవలసిన అవసరం లేదు. అమ్మా అన్న దానికి ఏ మి అమ్మా దానికి తేడా ఎంత ఉన్నదో తెలియకపోతే మేము ఏమి చేయలేము. మైసూరారెడ్డిగారికి ,రాజశేఖరరెడ్డిగారికి చాలా రాజకీయ అనుభవం వున్నది. కాని వాళ్లు ఈ హౌస్‌లో ఈ రకంగా ప్రవర్తిస్తారని మేము ఎన్నడు అనుకోలేదు. కనీసం మీకు అయినా గౌరవం ఇస్తారని అనుకొన్నాము. ఆయన మాట్లాడిన తీరు సభా సాంప్రదాయాలు అధ్యక్షురాలే తెలుసుకోలేకపోతే ఏమి చేయాలని ఆ విధంగా ప్రవర్తించి మాట్లాడారు. దయచేసి మీరు

** Expunged as ordered by the Chair

గమనించండి ఈ సభా గౌరవాన్ని వారు కాపాడాలి . కాంగ్రేస్ పార్టీకి చెందిన శాసనసభ్యు లు అధ్యక్ష స్థానాన్ని సభా సాంప్రదాయాలను కాపాడేవిధంగా మీరు మమ్ములను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి:అధ్యక్షా, నేను పాయింటు ఆఫ్ ఆర్డరు అడిగాను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి ప్రిసిడెన్స్ ఇవ్వాల్సింది. సభా సాంప్రదాయాలు తెలియకపోతే ముఖమంత్రి ఈల్డు అవ్వాలా అని అన్నాను దానికి తప్పు అని చెబితే ఎట్లా? మీరు కావాలంటే రికార్డ్సులో చూసుకోండి నాకు ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ కడియం శ్రీహరి:అధ్యక్షా, మైసూరారెడ్డిగారు అంటే నాకు గౌరవం వుంది. ఆయన ప్రతిసారి పాయింటు ఆర్డరు లేవనెత్తినప్పుడు ఆయన పుస్తకాలు చూస్తారు.వారిని చూసి నేర్చుకోవాలని చెప్పి నేను బుక్ తీసుకొని ఏరూలు కోట్ చేస్తారా అని చూస్తున్నాను.ఈ రోజు వారు తమరిని ఉద్దేశించి మాట్లాడిన తీరు ఈ సభా సాంప్రదాయలకు ................

MADAM SPEAKER: I will examine the records.

శ్రీ ఎం .వి .మైసూరారెడ్డి:అధ్యక్షా, ఉరి శిక్ష వేసేటప్పుడు కూడా ఉరిశిక్ష వేసే వారిని అడుగుతారు. ఇక్క..డ మాత్రం అది కూడా ఉన్నట్లు లేదు. నేను పాయింటు ఆఫ్ ఆర్డరు అడిగాను .మీరు రికార్డులో చూడండి నాకు స్పీకర్ స్థానం పట్ల అత్యంత గౌరవం వుంది. శ్రీహరిగారు నేను రూల్సు చదువుతాను బాగుంటుంది నేర్చుకోవాలని మంత్రిగారు అనుకోవడం నాకు చాలా సంతోషంగా వుంది . నేను అంత గురువును కాదు.

MADAM SPEAKER: I will go through the records.

Dr. M.V. MYSOORA REDDY: MADAM SPEAKER, the Chief Minister has to yield to it. ఎక్కువ ఎమోషన్‌లో నేను చెప్పాలని అనుకొనేదే నేను పాయింటు ఆఫ్ ఆర్డరు అడిగాను.సభా సాంప్రదాయం తెలుసు, ఆయన ఈల్డు కాకపోతే నేను చేయగల్గింది ఏమి లేదు అన్నాను. మీరు రికార్డు చూడండి నాకు ఏమి అభ్యంతరం లేదు. నేను పాయింటు ఆఫ్ ఆర్డరు ద్వారా అడగవలసింది ఏమి అనుకొన్నాను అంటే అన్నీ పార్టీల వాళ్లు సభా సంఘం అన్నారు. శాసన సభ్యుడిగా నాకు సమస్య అర్ధం కావడంలేదు.ముఖ్యమంత్రి గారు సభాసంఘం వేసేదానికి ఒప్పుకొన్నామని అన్నారు.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు సభాసంఘాన్ని వేసే దానికి ఒప్పుకొంటామని అన్నారు సభాసంఘాన్ని వేశారా లేదా అని స్పీకర్‌గారిని క్లారిఫికేషన్ అడుగుతున్నాను. రెండవది మీద్వారా ముఖ్యమంత్రిగారిని నేను సూటిగా అడుగుతున్నాను.మీరు పర్మిట్ చేస్తే ముఖ్యమంత్రిగారిని 14 గంటలు మాట్లాడినీ నాకు ఏమి అభ్యంతరం లేదు. పెంచిన విధ్యత్ చార్జీలు సస్పెండు చేసి సభా సంఘాన్ని వేస్తున్నారా లేదా? క్లారిఫై చేయండి. మీరు వేస్తున్నారా లేదా? వేసినారా? రెండవది సస్పెండు చేశారా లేదా?హౌస్ కమిటి రిపోర్టును యధాతథంగా అంగీకరిస్తారా? లేదా ? అని తరువాత రోశయ్యగారి గురించి మాట్లాడుకోమనండి ఎవరి గురించైనా మాట్లాడుకోనీయండి మీరు పర్మిట్ చేస్తే? మీరు పర్మిట్ చేసేవరకు ఆయన మాట్లాడేదానికి లేదు.

SRI P. ASHOKGAJAPATHI RAJU: MADAM SPEAKER, I am on a Point of Order. I would like to draw your kind attention to the Rule 302 of Section VI - a member shall not raise a point of order to ask information to explain his position. Madam Speaker, I hope you have got it. Now, my submission to the Chair is that reflections galore have been committed yesterday and today and not only that when

the Hon'ble Leadere of the Opposition has cast reflections on a House Committee which is still to come into action, which is a clear breach of privilege. Not, unfortunately, ఈ హౌస్‌కి నాలుక గీసుకొనేదానికి పవర్ లేదు అంటే చాలా బాధతో ఉన్నాము. MADAM SPEAKER, THE COMMITTEE OF THIS AUGUST HOUSE IS POWERFUL.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Leader of the Opposition has referred to the terms of reference of the House Committee.

శ్రీ పి అశోకగజపతిరాజు: అధ్యక్షా, మనందరం ప్రజలచేత ఎన్నుకోబడిన గౌరవ శాసన సభ్యులం .

ఉ.11.30

శాసనసభపైన మనందరికీ నమ్మకం ఉండాలి. We swear on the Constitution of India. After coming here, some of us raised reflections on the Chair, reflections on the Committee, that too a Committee yet tobe constituted. If the Government also decides to disagree with the recommendations of the Committee, there is a procedure prescribed at page 228 of the Practice and Procedure of Parliament which is as follows:

"If the Government wishes to say anything and contest any finding or conclusion or recommendation of the Committee, it has a right to put up its own case to the Committee direct, or to the Speaker who forwards it to the Chairman of the Committee for reconsideration of the matter. In a case, where a difference of opinion persists, both the statements are laid on the Table in a further report from the Committee."

శ్రీ డి. శ్రీనివాస్: వాళ్లకు మీరు ఎంత టైమ్ అయినా ఇస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, టైమ్ వేస్ట్ అవుతుంది. ఎందుకు టైమ్ వేస్ట్ చేసేది?

( అంతరాయం )

SRI P. ASHOK GAJAPATHI RAJU: It is very clear. మనకు మనం కించపరచుకుంటున్నామన్నదే నా బాధ. తమరిద్వారా గౌరవసభ్యులకు ఒక చిన్న మనవిచేయదలచుకున్నాను, దయచేసి behave like Parliamentarians.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి: రూలింగ్ ఇవ్వమని తమరిని కోరాను, తమరు చెప్పాలి.

మేడమ్ స్పీకర్: కొన్ని సందర్భాలలో గౌరవసభ్యులు స్పీకర్‌గారికి సజెస్ట్ చేస్తూ ఉంటారు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి: హౌస్ కమిటి మీద, సబ్జెక్ట్ మీద అడుగుతున్నాను. హౌస్ కమిటి వేయగలరో, లేదో మీరే చెప్పాలి.

MADAM SPEAKER: Let it be finished. There are two issues. హౌస్ కమిటి వేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ "హౌస్ కమిటి వేస్తే నాకేమి అభ్యంతరం లేదు, స్పీకర్‌గారూ మీరు వేయండి`` అని కోరారు. నేను హౌస్ కమిటి వేస్తున్నాను. మరొక విషయం ఏమంటే మీరు మాట్లాడుతూ పెంచిన ఛార్జీలు

సస్పెండ్‌చేసి హౌస్ కమిటి వేయమని కోరారు. రాజశేఖర్‌రెడ్డిగారు, మిగిలిన సభ్యులు ఆవిధంగా కోరారు. వారి కోరికలను అంగీకరిస్తారో, లేదో ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఒక వారం రోజులనుండి "roll back`` అని అడుగుతున్నారు. ఎప్పటికప్పుడు అదే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, వారందరూ హౌస్ కమిటి కావాలని కోరారు. మీరు హౌస్ కమిటి వేయటానికి ఒప్పుకున్నారు, ధన్యవాదాలు, చాలా సంతోషం.

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి): పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్‌చేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: సమాధానం చెప్పనీయండి. ఇంకా నా రిప్లై పూర్తికాలేదు, తొందరపడితే ఎట్లా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా ,..............( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మేము కేవలం వారు అడిగింది చెప్పటానికే ఇక్కడకు వస్తున్నామనకుంటే ఎట్లా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: "రాముడి తోక పివరుండిట్లనెను`` అనే పద్ధతిలో మాట్లాడుతుంటే ఎట్లా? రెండు విషయాలకు సమాధానం చెప్పమంటే ఒక్క విషయం మాత్రమే చెబుతున్నారు. హౌస్ కమిటి వేస్తామని చెబుతున్నారు, అదేవిధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను కూడా సస్పెండ్ చేస్తారా, లేదా చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు కూర్చోండి, ఓపిక పట్టండి...............(అంతరాయం)
చెప్పనీయండి, వినండి కాసేపు. అధక్షా, మరలా ఒకసారి రెగ్యులేటరి కమిషన్‌గురించి మాట్లాడాలి. వరల్డ్ బ్యాంక్ చెప్పిందని రెగ్యులేటరి కమిషన్ వేశామని కొందరు మాట్లాడారు. అన్ని రాష్ట్రాలలో రెగ్యులేటరి కమిషన్లు ఉన్నాయి. మహారాష్ట్రలో కూడా రెగ్యులేటరి కమిషన్ ఉంది. మన రాష్ట్రంలో రెగ్యులేటరి కమిషన్ ముందు వచ్చింది, వరల్డ్ బ్యాంక్ లోన్స్ తరువాత వచ్చాయి.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అమ్మా స్పీకర్‌గారూ, మీరు మా రెస్క్యూకు రావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: చెప్పిందే పదిసార్లు చెప్పారు మీరు. ఏమి మాట్లాడుతున్నారు మీరు? ప్రతిపక్ష నాయకులుగా మీరు గౌరవంగా ఉండాలి.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: హౌస్ కమిటి వేయమని ముఖ్యమంత్రిగారిని అడిగారు, వారు ఒప్పుకున్నారు. అప్పటివరకు పెరిగిన ధరలు సస్పెండ్‌చేయటానికి మీరు ఒప్పుకుంటారా, లేదా? ఆ ఒక్క మాట చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: పదేపదే అడ్డుపడటం మంచి పద్ధతి కాదు. నేను చెప్పేది వినండి, చెప్పిన తరువాత అడగమనండి. అట్లాకాకుండా పదేపదే అడ్డుపడటం సభా సాంప్రదాయం కాదు. మీకు ఏవైతే హక్కులు ఈ సభలో ఉన్నాయో అవే హక్కులు నాకూ ఉన్నాయి. సభలో సమాధానం చెప్పే హక్కు నాకుంది. ప్రజలు, శాసనసభ్యులకు, అందరకూ వివరణలు ఇవ్వాలి. అయిదు నిమిషాలు కూడా మాట్లాడనీయకుండా మేము చెప్పిందే వినాలి, మేము వ్రాసిందే చదవాలనే

విధంగా కోరే పద్ధతి ఏదైతే ఉందో అది మంచిది కాదు. ప్రజలందరూ వాచ్ చేస్తున్నారు, దయచేసి అర్థంచేసుకోవాలి. నన్ను చెప్పనీయండి.

( అంతరాయం )

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

SRI N. RAGHUVEERA REDDY: You should come to our rescue Madam.

MADAM SPEAKER: Please resume your seats. హౌస్ కమిటి వేయటానికి నాకెటువంటి అభ్యంతరం లేదు. హౌస్ కమిటి వేయటం జరుగుతుంది. ముందు వారిని రిప్లై పూర్తిచేయనీయండి. మీరు హౌస్ కమిటి వేయమని కోరటం జరిగింది, నేను హౌస్ కమిటి వేస్తున్నాను, ప్లీజ్.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మీ డైరెక్షన్స్ మీకు గుర్తుచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: వారిని పూర్తిచేయనీయండి.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: నేను ఏమనుకుంటున్నానో చెప్పటానికి అవకాశం ఇవ్వండి. అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్: వారిని చెప్పనీయండి. Please resume your seats.

( అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా,................ ( అంతరాయం )

శ్రీ ఇ. దయాకరరావు (వరదన్నపేట): అధ్యక్షా, ................ ( అంతరాయం )

డాక్టర్ పి. శంకరరావు: హౌస్‌ను నడవనీయకుండా గవర్నమెంట్ విప్‌లు చేస్తున్నారు, ముందు విప్‌లను సస్పెండ్ చేయండి మేడమ్.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

( అంతరాయం )

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: ఈ హౌస్‌లో మీ అటెన్షన్ డ్రా చేయటానికే మా గొంతులు పోతున్నాయి. గొంతులు చించుకోవాల్సి వస్తోంది.

మేడమ్ స్పీకర్: మరి మా పరిస్థితి ఏమిటో కూడా చెప్పండి.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: మీ డైరెక్షన్స్‌కు సంబంధించి చిన్న క్లారిఫికేషన్ అడగటానికి ప్రయత్నం చేస్తున్నాను, అంతేగాని మరొకటి కానేకాదు. అపోజిషన్ పార్టీలవారు అడిగిన మేరకు మీరు, ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటి వేయటానికి ఒప్పుకున్నారు. హౌస్ కమిటి అందరూ అడిగారు కాబట్టి వేయటానికి మీరు ఒప్పుకున్నారు, రైట్. ఆ హౌస్ కమిటి వేసిన సందర్భంలో, ఆ హౌస్ కమిటి రిపోర్ట్ ఇచ్చేంతవరకు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తారా, లేదా? పెంచిన విద్యుత్ ఛార్జీలు సస్పెండ్ చేస్తున్నారా, లేదా అని అడుగుతున్నాము. దానికి జవాబు చెప్పమనండి. మరీ ఇంత అన్యాయంగా ఉంటే ఎట్లా?
ఉ 11.40

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఐదు రోజుల నుంచి ఏదోవిధంగా అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు ఉపన్యాసాలు ఇచ్చిన తర్వాత ఒక సింగిల్ సెంటెన్స్‌లో రోల్ బ్యాక్ అవుతున్నట్లు చెప్పాలని అంటున్నారు. బయట, పేపర్లలో రియాక్షన్ వస్తే, ఈరోజు కొంచెం కూర్చున్నారు. ఇప్పుడే నేను పెంచిన విద్యుత్ ఛార్జీలకు సంబంధించి హౌస్ కమిటి వేయాలని ప్రతిపాదించాను. నా సమాధానం విన్న తర్వాత మీరేదైనా చెప్పాలనుకుంటే చెప్పండి. ఈవిధంగా మీరు చేస్తే అసలు ఈ విషయంపై చర్చనే అవసరం లేదు. నేను చెప్పేది వినండి, ఆతర్వాత ఏమి చేయాలో డిసైడ్ చేద్దాం .

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

ఈ మాట కూడా అర్థం కాకపోతే ఇంక నేను ఏమి చెబుతాను? మీకేవిధంగా చెప్పాలి? నన్ను సమాధానం చెప్పనీయండి, చెప్పిన తర్వాత మీరు చెప్పదలుచుకున్నది చెప్పండి.

(ఈదశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మూకుమ్మడిగా పోడియంలోకి వెళ్లి - పెంచిన ధరలను సస్పెండ్ చేయాలి - అంటూ నినాదాలు చేశారు)

మేడమ్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి రిప్లై పూర్తి కానివ్వండి, దయచేసి వెళ్లి కూర్చోండి, let him complete his reply, I have not given any direction, please resume your seats. మైసూరారెడ్డిగారు, మీరు సీనియర్ సభ్యులు, ఎవరైతే కొత్తగా ఎన్నికైన జూనియర్ సభ్యులున్నారో వారికి చెప్పవలసిన బాధ్యత మీమీద వుంది. వారికి సూచనలివ్వాలి. మీకు కూడా అవకాశం యిస్తాను, దయచేసి వెళ్లి కూర్చోండి.

(పోడియంలో వున్న కాంగ్రెస్ సభ్యులు - పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే హౌస్ కమిటి అవసరం లేదు- We want roll back, We demand roll back అంటూ పదేపదే నినాదాలు చేశారు)

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, హౌస్ కమిటి వేయడానికి మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగారు ప్రతిపాదన చేశారు. ప్రతిపక్ష నాయకులు పెంచిన విద్యుత్ ఛార్జీలకు సంబంధించి హౌస్ కమిటి వేయాలని అన్నారు . హౌస్ కమిటి వేసిన తర్వాత దానికి సంబంధించి టర్మ్స్ అండ్ రెఫరెన్సెస్ వుంటాయి, ఫార్మాలిటీస్ వుంటాయి, టెర్మ్స్ అండ్ రెఫరెన్సెస్ ఫిక్స్ చేసిన తర్వాత మిగతా విషయాలను వర్కవుట్ చేసి, వాటి ప్రకారం మనం నడుచుకోవాలి. హౌస్ కమిటి వేస్తామని చెప్పిన తర్వాత కూడా గొడవ చేస్తున్నారు, ఏదో విధంగా ఇక్కడ గొడవ చేయాలన్నదే తప్ప ఈ సభలో మంచి సాంప్రదాయాలను సృష్టించాలనే ఆలోచన ప్రతిపక్షనాయకులకు లేనట్లు కనబడుతోంది. అందుచేత అధ్యక్షా, మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను, దయచేసి కూర్చోండి, ముఖ్యమంత్రిగారు ఇచ్చే సమాధానం విన్న తర్వాత మీకు కావలసింది మీరు చేసుకోవచ్చు.

(ఈ ద శలో పోడియంలో ఉన్న కాంగ్రెస్ సభ్యులు – పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలి అంటూ గట్టిగా నినాదాలు చేశారు)

మేడమ్ స్పీకర్:- దయచేసి వెళ్లి కూర్చోండి, kindly resume your seats, let the Chief Minister complete his reply.

(పోడియంలో వున్న కాంగ్రెస్ సభ్యులు – ఇదేమి రాజ్య, ఇదేమి రాజ్యం , ఇది దొంగల రాజ్యం, దొంగల రాజ్యం, పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు)

దయచేసి కూర్చోండి, ముఖ్యమంత్రిగారిని రిప్లై పూర్తి చేయనీయండి.

(పోడియంలో ఉన్న కాంగ్రెస్ సభ్యులు – రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే సస్పెండ్ చేయాలి – అంటూ నినాదాలు చేశారు )

శ్రీ టి .దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు కోరుకున్న విధంగా ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటి ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు, హౌస్ కమిటీకి సంబంధించి కొన్ని టెర్మ్స్ అండ్ రెఫరెన్సెస్ వుంటాయి, వాటి ప్రకారం ఏమి చేయాలో వర్కవుట్ చేయడం జరుగుతుంది .

ఉ.11.50

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కంటిన్యుయస్ ఇంటరప్షన్స్)

వారికి అన్నీ తెలుసు, తెలీదని కాదు. అనుభవజ్ఞులైన శాసనసభ్యులు, మంత్రులుగా చేసిన వారు వారిలో వున్నారు . వారికి రూల్స్ తెలుసు. కానీఏదో ఒక రకంగా హౌస్ నుండి సస్పెండ్ కావాలని వారు అనేక రకాలుగా రాజకీయం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఏదో ఒక రకంగా యిబ్బంది పెట్టి సస్పెండ్ కావాలనే వుద్దేశంతో వారు ఈ విధంగా చేస్తున్నారు తప్ప మరొకటి కాదు.

మేడం స్పీకర్: ప్లీజ్, రెజ్యూ మ్ యువర్ సీట్స్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: గౌరవ ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతున్నారు. వారు మాట్లాడిన తరువాత ఫైనల్ డెసిషన్‌కు రావాలి. అంతే తప్ప హౌస్‌ను స్టాల్ చేసి , ఎట్టి పరిస్థితుల్లోను హౌస్ నడవరాదు, త్వరగా బయటకు వెళ్లాలనే వుద్దేశంతో, ప్రిడిటర్మినేషన్‌తో వారు వ్యవహరించారు. వారిని దయచేసి కూర్చో మని చెప్పండి. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను .

( ఇంటరప్షన్స్ )

శ్రీ డి. నాగేందర్ : వారు చెవిటి వాని ముందు శంఖం వూదినట్లుగా ప్రవర్తిస్తున్నారు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: వారికి అప్పీలు చేస్తున్నాను. కొద్ది నిముషాలు నేను చెప్పింది వినవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్‌లో కొందరు సభ్యులు వెనకాల కూర్చొని పోడియం ముందుకు రాకుండా వున్నారు. నిన్న డి. శ్రీనివాస్ గారు ఒక అప్పీలు చేశారు. హౌస్‌లో టెన్షన్ లో వున్నప్పుడు సర్దుకుపోవాలని వారన్నారు. వారిలో మంచి వారుంటే ఆలోచించండి. నేను సమాధానం చెబుతున్నప్పుడు నాలుగైదు రోజులుగా మధ్యలో అడ్డుపడుతున్నారు. ఈరోజు కూడా చెప్పాను. 'రోల్ బ్యాక్, రోల్ బ్యాక్' అంటున్నారు.ఈరోజు సగంలో ఆపడం కరెక్టు కాదు. ప్రజలు టివిలలో చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కొందరు మంచి వ్యక్తులు వున్నారు. మిగతావారు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో చూస్తున్నారు. వారు మిగతా వారికి చెప్పి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

( ముఖ్యమంత్రి మొండి వైఖరి నశించాలి అని కాంగ్రెస్ పార్టీ నుండి నినాదాలు )

మేడం స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(ఇంటరప్షన్స్ )

దయచేసి సీట్లలో కూర్చోండి. టేక్ యువర్ సీట్స్.

( కాంగ్రెస్ పార్టీ సభయ్యలు పెంచిన విద్యుత్ ఛార్జెస్ తగ్గించవలసిందిగా కోరుతూ నినాదాలు చేయసాగారు )

ఫస్ట్ రెజ్యూమ్ యువర్ సీట్స్. .

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మూడు విషయాలువున్నాయి . ఒకటి ఈ పెంచిన ధరలను సస్పెండ్ చేయాలి. రెండు హౌస్ కమిటీ వేయాలి. మూడు కమిటీ రిపోర్టును యింప్లిమెంట్ చేయాలి.

(ఇంటరప్షన్స్ )

( ముఖ్యమంత్రి మొండి వైఖరి నశించాలి, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

మేడం స్పీకర్: రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఒకరిద్దరు మంచివారు వున్నారని నేను చెప్పిన తరువాత శ్రీనివాస్ గారు కూడా వారి క్లబ్‌లో చేరిపోయారు. నిన్నటివరకు సీట్‌లో కూర్చున్నవారు వారి ఒత్తిడికి ఆ క్లబ్బులో చేరిపోయారు. చెడు సాంప్రదాయాల క్లబ్‌లో చేరిపోయారు. ఇప్పటికైనా సరే మీ ఆత్మసాక్షిగా కొంతమందయినా ఆలోచించండి. మీరు చేసేది న్యాయమో, అన్యాయమో, ప్రజస్వామ్యమో, అప్రజాస్వామ్యమో మీ మనస్సాక్షిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

( ముఖ్యమంత్రి మొండి వైఖరి నశించాలి, బ్రిటిష్ వారి వారసుడు ముఖ్యమంత్రి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ యన్. రఘువీరారెడ్డి: బ్రిటిష్ వారి పద్ధతి అయిన డివైడ్ అండ్ రూల్ ను ముఖ్యమంత్రి అవలంబిస్తున్నారు. ఈయన బ్రిటిష్‌వారి వారసుడు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు, ముఖ్యమంత్రిగారు సభ్యులకు అప్పీలు చేశారు. హోం మంత్రిగారు నేను కూడా అప్పీలు చేశాము. ఎంతమంది అప్పీలు చేసినా వారు పట్టించుకోకుండా వెల్‌లో కూర్చొని ప్రొసీడింగ్స్ స్టాల్ చేస్తామనడం ంమంచి పద్ధతి కాదు. Once again, I appeal through you to the Hon'ble Members who are in the Well to resume their seats and participate in the Proceedings of the House.

మేడం స్పీకర్: మీరంతా మీ స్థానాల్లో కూర్చోండి.

(ఇంటరప్షన్స్ )

I request all the Members who are in the Well to resume their seats. I once again request all of you to resume your seats.

# ప్రభుత్వ ప్రతిపాదన

## కొంతమంది కాంగ్రెస్ మరియు సి.పి.ఐ. (ఎం) సభ్యుల సస్పెషన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU:Madam Speaker, I appealed to the Hon'ble Members who are sitting in the Well of the House several times. Inspite of several appeals they are not yielding. On the other hand, they are stalling the Proceedings of the House.We have to discuss so many issues. Therefore, I have no other alternative but to move motion for their suspension.

Madam, I beg to move:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business In The Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the Service of the House for Three Days.

Smt.Galla Aruna Kumari, Sri S.Chandrasekhar, Sri R. Chenga Reddy, Dr.G. Chinna Reddy, Sri N.Diwakar Rao, Sri J.C.Diwakara Reddy, Sri Fareeduddin, Sri G. Gaddenna, Sri D.Gopal, Sri P.Goverdhan Reddy, Sri Gurunatha Reddy, Sri M. Hanumantha Rao, Smt.P. Sabitha, Sri A. Indrakiran Reddy, Sri P.Jagan Mohan Rao, Sri K. Jana Reddy, Sri P. Kista Reddy, Smt.G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri P. Lakshmaiah, Sri M. Mareppa, Dr.M.V. Mysoora Reddy, Sri K.Nagarjuna Reddy, Sri R. Papa Rao, Sri S. Pitchi Reddy, Sri,.K.Prabhakar Reddy, Sri D. Prasada Rao, Sri.N.Raghuveera Reddy, Sri D.Raghya Naik, Sri N.Rajalingam, Smt.N. Rajyalakshmi, Sri P. Ramachandra Reddy, Sri Ch.Ramakrishna Reddy, Sri J. Ram Mohan Rao, Sri Anam Rama Narayana Reddy, Sri G.S. Rao, Sri J. Ratnakar Rao, Sri P.Sambasiva Raju, Sri B. Saraiah, Sri K. Satyanarayana Gowd, Sri B.Satya Rao, Dr.P.Shankar Rao, Sri M. Sivunnaidu, Sri D.Sridhar Babu, Sri D.Srinivas, Sri R.Srinivasu, Sri Sudershan Reddy, Smt.V.Sunitha Reddy, Smt.K. Surekha, Sri K.Suryapratap Reddy, Sri S. Udaya Bhanu, Sri N. Varadarajulu Reddy, Sri P. Veeraiah, Sri G. Venkata Reddy, Sri R. Venkata Reddy, Sri Pinnamaneni Venkateswara Rao, Srisd Vanama Venkateswara Rao, Sri S.Vijaya Rama Raju, Sri A.Vittal Reddy, Sri D.Nagender, Sri .N.Narasimhaiah, Sri S. Rajaiah and Gummadi Narasaiah."

MADAM SPEAKER: Motion moved.

The question is:"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the Service of the House for Three Days. .

Smt.Galla Aruna Kumari, Sri S.Chandrasekhar, Sri R. Chenga Reddy, Dr.G. Chinna Reddy, Sri N.Diwakar Rao, Sri J.C.Diwakara Reddy, Sri Fareeduddin, Sri G. Gaddenna, Sri D.Gopal, Sri P.Goverdhan Reddy, Sri Gurunatha Reddy, Sri M. Hanumantha Rao, Smt.P. Sabitha, Sri A. Indrakiran Reddy, Sri P.Jagan Mohan Rao, Sri K. Jana Reddy, Sri P. Kista Reddy, Smt.G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri P. Lakshmaiah, Sri M. Mareppa, Dr.M.V. Mysoora Reddy, Sri K.Nagarjuna Reddy, Sri R. Papa Rao, Sri S. Pitchi Reddy, Sri,.K.Prabhakar Reddy, Sri D. Prasada Rao, Sri.N.Raghuveera Reddy, Sri D.Raghya Naik, Sri N.Rajalingam, Smt.N. Rajyalakshmi, Sri P. Ramachandra Reddy, Sri Ch.Ramakrishna Reddy, Sri J. Ram Mohan Rao, Sri Anam Rama Narayana

Reddy, Sri G.S. Rao, Sri J. Ratnakar Rao, Sri P.Sambasiva Raju, Sri B. Saraiah, Sri K. Satyanarayana Gowd, Sri B.Satya Rao, Dr.P.Shankar Rao, Sri M. Sivunnaidu, Sri D.Sridhar Babu, Sri D.Srinivas, Sri R.Srinivasu, Sri Sudershan Reddy, Smt.V.Sunitha Reddy, Smt.K. Surekha, Sri K.Suryapratap Reddy, Sri S. Udaya Bhanu, Sri N. Varadarajulu Reddy, Sri P. Veeraiah, Sri G. Venkata Reddy, Sri R. Venkata Reddy, Sri Pinnamaneni Venkateswara Rao, Srisd Vanama Venkateswara Rao, Sri S.Vijaya Rama Raju, Sri A.Vittal Reddy, Sri D.Nagender, Sri .N.Narasimhaiah, Sri S. Rajaiah and Gummadi Narasaiah."

(Pause)

The motion was adopted and the Members were suspended from the Service of the House for Three Days.

(At this juncture, Sri D. Nagender who was standing in the Well of the House tore some papers into pieces and threw up.)

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, the action of Sri D.Nagender is contrary to the recommendations made by the Ethics Committee of the X Legislative Assembly.It is against the code of conduct evolved by the Ethics Committee then.

Madam, I beg to move:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Sri D. Nagender be suspended from the Service of the House for Six Days."

MADAM SPEAKER; Motion moved. The question is

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly Sri D. Nagender be suspended from the Service of the House for Six Days."

(Pause)

The motion was adopted and Sri D. Nagender was suspended from the Service of the House for Six Days.

ఉ.12.00

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలి అన్న నినాదాలు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః అమ్మా మీకు కూడ ఇందిరా గాంధీ గారికి వచ్చినంత మంచి పేరు వస్తుంది. రహస్య బ్యాలెట్ పెట్టండి. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు కూడ వోటు వేస్తారు.

(పోడియం వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి గోవిందా, గోవిందా, ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా, గోవిందా అన్న నినాదాలు )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః కాంగ్రెస్ శాసన సభ్యుల సస్పెన్షన్ సిగ్గు, సిగ్గు. ప్రజల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ సిగ్గు, సిగ్గు – పేద ప్రజల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ శాసన సభ్యుల సస్పెన్షన్ సిగ్గు, సిగ్గు. మేము అడిగింది పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయమని, మమ్ములను కాదమ్మా.

శ్రీ నోముల నర్సింహయ్య (తమ స్థానం వదిలి వెల్‌లో నిలబడి) ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజల మీద భారం మోపుతున్నారు. ప్రజా ప్రభుత్వ వ్యతిరేక విధానం నశించాలి)
(సస్పెండ్ చేయాలి, సస్పెండ్ చేయాలి, పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలి అని నినాదాలు)

MADAM SPEAFKER: The suspended Members may please the House. The suspended Members may please leave the House.

(Interruptions)

I appeal to the suspended Members to leave the House. Please leave the House.

(At this juncture, the Marshals entered the House and attempted to clear the suspended Members from out of the House.

SRI ASADUDDIN OWASI: Is this democracy, Madam Speaker? What is this, Madam? Kindly revoke the suspension.

MADAM SPEAKER: I appeal to the suspended Members to leave the House. I am requesting and I am appealing to the suspended Members. I request the suspended Members to please leave the House.

(Interruptions)

I appeal to the suspended Members to leave the House. I appeal. Please. I am appealing to the suspended Members to leave the House.

ఉ.12.10

MADAM SPEAKER:I appeal to the suspended members to please leave the House.
సస్పెండయిన వారిని దయచేసి వెళ్లవలసిందిగా కోరుతున్నాను. ప్లీజ్ లీవ్ ద హౌస్.

( ' మా దగ్గర మారణాయుధాలున్నాయా? ఎందుకు మమ్ములను బాధిస్తున్నారు ' అని మహిళా శాసనసభ్యులు స్పీకర్‌ను అడగసాగారు )

మేడమ్ స్పీకర్: వారిని ఎవరూ టచ్ చేయవద్దు దయచేసి వెళ్లండి. మీరు వెళ్లండమ్మా . వారిని ఎవరూ టచ్ చేయవద్దు . అమ్మా మీరంతా వెళ్లండి . Please leave the House.

( తెలుగుదేశం ప్రభుత్వ నిరంకుశ ధోరణి నశించాలి అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ యన్. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్): మేడం స్పీకర్, నేను యిప్పుడే హౌస్‌లోకి వచ్చాను. నన్ను ఎలా సస్పెండ్ చేస్తారు?
మేడం స్పీకర్ మీరు సస్పెండ్ అయ్యారు. Your name is there.

( మార్షల్స్ శ్రీ యన్. ఇంద్రకరణ్ రెడ్డిని బయటకు తీసుకువెళ్లారు )

SRI ASADUDDIN OWAISI: He has just come, Madam.

MADAM SPEAKER: His name is there.

ఉ.12.20

Dr.Y.S.RAJASEKHARA REDDY: Madam, I want to register my protest.
నిన్న కూడా చాలా విశదంగా పార్లమెంటరీ ప్రాక్టీసెస్, ప్రొసీజర్స్ ఏమిటో చెప్పాము. నేను చాలామంది స్పీకర్స్‌ను చూశాను. They used to take pride in declaring that during their tenure as Speakers they never named a person and they never had to suspend a person--
అని గొప్పగా చెప్పుకునే స్పీకర్స్‌ను చూశాను కానీ ఇటువంటి పరిస్థితులు నేను యింతకుముందెప్పుడూ చూడలేదు. మీ దయవల్ల యిప్పటికి ఎనిమిదిసార్లు ఎలక్షన్స్‌లో పోటీ చేశాను

( ఇంటరప్షన్స్ )

మీ దయవల్ల లోక్‌సభలోను, అసెంబ్లీలోను చాలాసార్లు వున్నాను. అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో తప్పనిసరిగా అసెంబ్లీలలో కానీ, పార్లమెంట్‌లో కానీ ప్రజల సమస్యలు మరీ తీవ్రమయినవయితే , అటువంటి తీవ్ర సమస్యల విషయంలో చాలా రోజులు డిస్కస్ చేసుకోవడం , అవసరమైతే ప్రతిపక్షాలు తమ ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ చేసుకోవడం సర్వసాధారణం . అధ్యక్షా, తమకు తెలుసు. పార్లమెంట్‌లో ఐదు రోజులు , ఆరు రోజులు, పది, పన్నెండు రోజులు, పద్నాలుగు వర్కింగ్ డేస్ కూడా పూర్తిగా ఆగిపోయింది . అవి ఇంతకంటే తక్కువ ప్రాధాన్యత గలిగిన విషయాలు.ఇది రాష్ట్రంలోని ఎనిమిది కోట్ల ఆంధ్రులకు సంబంధించిన విషయం . ఎంతో మంది ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్న విషయం . మేమందరం గడచిన కొద్దిరోజులుగా చాలా గట్టిగా అడుగుతే ప్రభుత్వం హౌస్ కమిటీ వేస్తామంది. ఆ హౌస్ కమిటీకి సార్థకత వుండాలంటే , అది సరిగా పనిచేయాలంటే , సార్థకత ఏర్పడాలంటే ముందు పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలని ఎంతో సవినయంగా కోరినా వారు వినలేదు. అది ప్రజాస్వామ్య పద్ధతి కాదని మేము ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ చేయాలని ప్రయత్నం చేశాము. అధ్యక్షా, ఈ హౌస్‌లో జరిగింది మీ కళ్లముందే కనబడింది. ప్రభుత్వానికి వినే ఓపిక లేకుండా పోయింది. ప్రభుత్వం కాదు, కూడదు, ఏది ఏమైనా నేను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అనే వైఖరి అవలంబించింది. ప్రజలకు ఎన్ని రకాల యిబ్బందులు వచ్చినా మాకు లెక్కలేదు. మాకు 31 శాతంఓట్లు వచ్చినా, మాకు బిజెపికి కలిసి 49 శాతం ఓట్లయినా, బిజెపికి వచ్చిన 18 శాతం ఓట్లను పక్కకు పెడితే 31 శాతం ఓట్లే వచ్చినా, టెక్నికల్‌గా ప్రభుత్వంలో వున్నాము. కాంగ్రెస్‌కు 43 శాతం ఓట్లు వచ్చినా , వారు, కమ్యూనిస్టులు, మజ్లిస్ పార్టీ వారి వాణి ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీలో వినిపించవలసిన అవసరం లేదని వారు భావించారు. మేము పెంచిన విద్యుత్ ఛార్జెస్ సస్పెండ్ చేయవలసిందిగా మేము కోరుతే వారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సభ్యులను,సభలో లేని ఇంద్రకరణ్ రెడ్డి గారిని కూడా తమపశు బలం ఉపయోగించి, తమ మెజారిటీ బలం ఉపయోగించి సస్పెండ్ చేయడం జరిగింది. ఆ రకంగా మమ్మల్ని సస్పెండ్ చేసినందుకు నిరసనగా నేను కూడా హౌస్ నుండి వాకౌట్ చేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

## సభా కార్యక్రమము

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడం స్పీకర్, బహుశా రాష్ట్ర చరిత్రలో ఒ క సబ్జెక్ట్ పైన శాసనసభలో ఏడు రోజులు చర్చ జరిగిన సందర్భాలు చాలా తక్కువ, అసలు లేనే లేవని చెప్పాలి . అధ్యక్షా, తమకు తెలుసు. మొట్టమొదటి రోజు బిఏసి జరిగిన నాడు రాజశేఖర రెడ్డి గారు , ఆల్ అపోజిషన్ పార్టీస్ లీడర్స్ కూర్చున్నప్పుడు పవర్ యింపార్టెంట్ సబ్జెక్ట్ కనుక డిబేట్ పెట్టాలన్నప్పుడు, యిమీడియేట్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారు తాము సిద్ధంగా వున్నట్లుగా చెప్పారు. ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కనుక , రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరంవుంది కనుక , ఏ సందర్భంలో పెంచవలసివచ్చిందో అన్నీ డిబేట్‌లో ప్రతిపాదించవలసిన అవసరం వున్నందున వారు అంగీకరించారు. ఆ విధంగా డిబేట్ మొదలయింది. ఒకటి రెండు రోజుల్లో డిబేట్ అవుతుంధనే

యింప్రెషన్‌తో అందరూ వున్నారు. 16 వ తేదీనాడు 11 వ ఫైనాన్స్ కమిషన్ పైన డిబేట్ పెట్టుకోవడానికి అందరూ ఒప్పుకున్నారు.

SRI ASADUDDIN OWAISI: Point of order, Madam.

MADAM SPEAKER; What is your point of order?

SRI ASADUDDIN OWAISI: Madam, the Ethics Committee and the Rules Committee have made recommendations that once a party stages a walk-out, it is wrong to comment against that party. Those members are not here. Why do you allow him to comment?

SRI T.DEVENDER GOUD: It is the tradition of the House. We always clarified it. It is not the first time that I am clarifying it.

SRI ASADUDDIN OWAISI: Rules are there. They are very clear. You should not comment. Members are not present in the House. You should not comment. Ethics Committee report is there.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఏడు రోజులు క్వశ్చన్ అవర్ లేదు అధ్యక్షా. శాసనసభలో క్వశ్చన్ అవర్‌లో వేల ప్రశ్నలు అడుగుతూ వుంటారు. సమాధానాలు వస్తూవుంటాయి. రాష్ట్ర ప్రజానీకానికి సమాచారం అందుతూ వుంటుంది. క్వశ్చన్ అవర్‌ను కంప్లీట్‌గా సస్పెండ్ చేశారు. హౌస్‌లో ఏడు రోజులు డిబేట్ జరిగింది. కంటిన్యూయస్‌గా టైమ్ తీసుకున్నారు. మేము ఎక్కడా యింటర్‌ఫియర్ కాలేదు. ఇదే రాజశేఖరరెడ్డిగారు లేచినిలబడి మాట్లాడుతున్నప్పుడు మా వైపు నుండి ఎవరయినా లేస్తే వెంటనే కూర్చునే వారు. ఆయన లేచినప్పుడు పిన్‌డ్రాప్ సైలెన్స్ వుంటే తప్ప మాట్లాడరు. ముఖ్యమంత్రిగారుమాట్లాడుతూ వుంటే ఐదు నిముషాలకు ఒకసారి ప్రతిపక్ష నాయకుడు స్వయంగా లేవడమో, లేక వారి సభ్యులు అడ్డుపడడమో జరిగింది. తమరు, రాష్ట్ర ప్రజానీకం చూశారు. అదే విధంగా ఏడు రోజులు వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి సమాధానం చెబుతున్నారు. అన్ని విషయాలకు సంబంధించి సమాచారం
యిస్తున్నారు. మెంటల్‌గా వారు ప్రిపేర్ అయ్యారు. ఇక్కడే కాదు, ఔట్ సైడ్ ది హౌస్ కూడా ప్రతిజ్ఞ చేసి వచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో శాసనసభ రన్ కానివ్వము. శాసనసభ ఒక్క అడుగు ముందుకు నడిచినా ఆత్మాహుతి చేసుకుంటాను అని బయట ప్రతిజ్ఞలు చేసి ప్రతిపక్షనాయకుడు హౌస్‌లోకి వచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోను ఈ డిబేట్ జరగకూడదని, 40 రోజులు హౌస్‌ను పవర్ పైన నడపాలని వారు భావించారు. 15, 16 రోజులు ఒకే అంశం పైన డిబేట్ నడవడం కొత్త కాదని ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఎన్ని రోజులైనా దీనిపైనే నడపాలనే వుద్దేశంతోనే వారు యిక్కడకు వచ్చారు. అప్పుడే బడ్జెట్ ప్రవేశపెట్టి మూడవ రోజు. ఈ రోజు కూడా బడ్జెట్ డిబేట్ లేదు. బడ్జెట్ సమావేశాల్లోనే బడ్జెట్ పైన డిస్కషన్ లేదు. వారు హౌస్ కమిటీ అడిగారు. ప్రభుత్వం హౌస్ కమిటీకి ఒప్పుకుంది. వారు పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి మాట్లాడుతున్నారు. వారిని సస్పెండ్ చేయాలని, బయటకు పంపాలని ఎవరూ కోరుకోరు. వారు మాట్లాడడానికి చాలా అవకాశాలు యిచ్చాము. వారు ఈ విధంగా పోడియం దగ్గరకు రావడం, అసభ్యంగా మాట్లాడడం, కాగితాలు చింపి వేయడం, అవన్నీ చూస్తూవుంటే తప్పకుండా సస్పెండ్ చేయవలసిందే.

ఉ.12.30

మేడమ్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు మాటాడ్లండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా....

డా.ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్): పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మేడమ్ స్పీకర్: కూర్చోండి.  యు అలౌ హిమ్ టు స్పీక్ వారి రిప్లయ్‌ని కంప్లీట్ చేయనీయండి.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి: ఉదయం నుండి నేను చేయి ఎత్తుతూ ఉన్నాను.  మీరు నావైపు చూడడం లేదు.   కనీసం నాకు ఛాన్స్ ఇవ్వడం లేదు.  వాళ్ల అంతా వెళ్లిన తరువాత అయినా అవకాశం ఇచ్చినందుకు చాల సంతోషం .

అధ్యక్షా, ఉదయం నేను అసెంబ్లీకి మంచి ఆశతో వచ్చాను. అసెంబ్లీలో ఎంటర్ అవుతూనే కాంగ్రెస్ వాళ్లు  చెవులు మూసుకొని ఉన్నారు.    వీరేమి తప్పు చేశారబ్బా అని అనుకొన్నాను .  వాళ్లు అన్నారు, గాంధేయవాద పద్ధతన్నారు. అలాంటప్పుడు ముఖ్యమంత్రిగారు అబద్దాలు చెపుతున్నారని అనుకొంటున్నారా? అట్లా అనుకొని కళ్లు మూసుకొని ఉన్నాం, చెవులు మూసుకొని ఉన్నాం, నోరు మూసుకొని ఉన్నాం  అని అనుకుంటే, ఆ పద్ధతుల్ని కూడ సింబాలిక్‌గా చేసి ఉంటే, ఇంకా చాల చక్కగా ఉండేది.అయితే ఈ రోజు.............

SRI ASADUDDIN OWAISI :   Madam,  as per the norms defined by the  Ethics  Comittee one should not comment when the concerned Member is not present in the House.  So, this commenting practice should be stopped.

They  will comment when the norms suits you.  Otherwise,  They will not comment.  Now, why can't they bring to the notice of the Hon'ble Speaker  that as to  what is going on in the House at present is wrong?

మేడమ్ స్పీకర్: ఒవైసీగారు కూర్చోండి.

డా.ఆర్.రవీంద్రనాథరెడ్డి: నన్ను పూర్తిగా చెప్పనీయండి.  ఈ రోజు అర్థవంతమైన, సమర్థవంతమైన చర్చ జరుగుతుందని ఆశించాం .  మూడు రోజుల నుండి ఇక్కడ పెండమొనియం ఉంది.  చర్చలు జరగడం లేదు. బడ్జెట్ ఉంది .   అలాగే 11వ ఫైనాన్స్ కమిషన్ ఉంది..  అవన్నీ వదిలివేసి, ఆ వెల్‌లోకి వచ్చి, డిస్టబెన్స్ చేయడం దురదృష్టకరమైన విషయం .  ముఖ్యమంత్రిగారే స్యూమొటోగా హౌజ్ కమిటీని వేశారు.   ఫర్దర్‌గా ఇంకా వారు కన్సిడర్ చేయడానికి సిద్ధంగా ఉన్నారేమో.   ఇంకా ఏమి చేయాలనుకొంటున్నారో పూర్తిగా వాచ్ చేయకుండా మధ్యలోనే లేచి రోల్ బ్యాక్ అంటూ చెపుతూ సస్పెండ్ కావడం ప్రజాస్వామ్యానికి  విరుద్దమైన విషయం, దురదృష్టకరం అని నా ప్రొటెస్ట్  తెలుపుతూ, కూర్చోంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, చాలా బాధాకరం .  గత అయిదారు రోజులుగా చూస్తున్నారు.  ఓవైసీగారయితే చాల ఎమోషనల్‌గా మాట్లడారు.  ఆరు రోజుల నుండి ఓపికగా కూర్చొన్నాను.  ఇది ఏడవ రోజు.   ఎన్ని మాటలు మాట్లాడినా, ఎంత దౌర్జన్యం చేసినా, ఏ విధంగా అయినాసరే అందరం కలిసి ఈ సబ్జెక్టు  డిస్కస్ చేయాలనే ఉద్దేశ్యంతో ఓపిక పట్టాం .  నేనయితే మూడు రోజులుగా ఇదే అసెంబ్లీలో మీరు చూస్తున్నారు, కనీసం బయటకు కూడ పోకుండా ఇక్కడే కూర్చొన్నాను సమధానం చెప్పాలని.  విషయాలు అందరికీ తెలియాలని చెప్పి సనమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశాను.  అయితే మీరు ఈ రోజు చూశారు ఉదయం వచ్చిన తరువాత నేను సమధానం కొంత వరకు చెప్పాను. ఏదైనాసరే, వాస్తవాలు బయటకుపోతాయి, ఇన్‌ఫర్మేషన్ సరిగ్గా తెలుసుకోకుండా మాట్లాడం మంచిది కాదు , వాస్తవాల్ని ఎవరూ అణచివేయలేరు, అనుభవం కంటె కూడ వాస్తవాలు చాల పవర్‌ఫుల్, కాబట్టి ప్రజలకు వాస్తవాలు తెలియాలని చెప్పి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తూ వచ్చాను . నేను అనేకసార్లు అప్పీల్ చేశాను.  ఈ హౌజ్‌ను టివిల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరు వాచ్ చేస్తున్నారు   మనం ఏదయితే

మాట్లాడుతున్నామో. ప్రతి నిమిషానికి మనం 5 వేల రూపాయలు ఖర్చుపెడుతున్నాం . హైదరాబాద్‌లో అయితే లైవ్ ఉంది కాని, ఇక్కడ జరిగే విషయాల్ని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు ఒక గంట తరువాత ఇక్కడి ప్రొసీడింగ్స్ అన్నీ వాచ్ చేస్తున్నారు. కాబట్టి వాస్తవాల్ని ప్రజలు కూడ తెలుసుకోవాలని సమాధానం చెపుతుంటే, దానిని అడ్డుకోవడం మంచిది కాదు అని అనేకసార్లు రిక్వెస్టు చేస్తూ, రిపీటెడ్‌గా చెప్పాను. కాని ఏమి జరిగిందో మీరు చూశారని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

ఒక విధంగా బాధ . నేను చెప్పే వాస్తవాల్ని వింటే, రాష్ట్రాభివృద్ది కోసం సహకరిస్తారు అనే ఆశ నాకు కొద్దిగా ఉండేది. అలాంటి ఆశతో, వారు ఎంత అడ్డు పడినా, వారు ఎంత రెసిస్ట్ చేసినా, నేను రిపీటెడ్‌గా అప్పీలు చేస్తూ, వారు మాట్లాడినపుడల్లా నేను కూర్చొంటు, వారికి సమధానం చెప్పడానికి ప్రయత్నం చేశాను. ఉదయం కూడ మీరు చూస్తే, అనేకసార్లు మీరు చెప్పినా, నేను కూర్చొంటున్నాను. ఎవరయితే ఎమెషనల్‌గా మాట్లాడినా, నేను తెలుగుదేశం పార్టీ ఎం .ఎల్.ఎ.లకు చెప్పాను, ప్రతిపక్షం ఎంత రెచ్చగొట్టినా మీరు రెచ్చిపోవద్దు, ప్రజల కోసం మీరు పనిచేయాలని చెప్పడం జరిగింది. అందుకే మీరు చూశారు, పోడియం దగ్గరకువచ్చినా, ఇంకొకటి చేసినా మేము చాల రెస్ట్రియన్‌గా ఉన్నామని మీకు తెలియచేసుకొంటున్నాను.అయితే బాధ అంతా చర్చ సగం వరకు మాత్రమే జరిగిందని. ఇంకొక 15 నిమిషాలు ఉండి, నా రిప్లయ్ కంప్లీట్ చేసే అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదనుకొంటున్నాను.

అదే మాదిరిగా ఈ రోజు మనం ఇక్కడ చర్చించే ప్రతి విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం వాచ్ చేస్తున్నది. మనల్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు. అలాంటపుడు వాస్తవాల్ని వారికి తెలుపవలసిన అవసరం ఉంది .ఈహౌజ్‌లో పదే పదే వరల్డ్ బ్యాంక్ గురించి మాట్లాడారు. దాని విషయం మనం చూస్తే, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమీషన్‌ను భారతదేశంలోని అన్ని రాష్ట్రాల వారు ఏర్పాటు చేయడం జరిగింది. రిఫామ్స్ అన్నీ కూడ మన కోసం తెచ్చుకున్నవే. అంతేగాని ఏ వరల్డ్ బ్యాంక్ కో సమో, ఇంకొక వ్యక్తుల కోసమో తెచ్చుకున్నవి కావు. అదే మాదిరిగా ఈ రోజు రిఫామ్స్ వల్ల మనం చాల వరకు ఫండ్స్ మొబిలైజ్ చేయగలిగాం . ఈ రోజు మీరు చూస్తే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్స్ గాని, ఇంటర్నేషనల్ ఏజెన్సీస్‌గాని, మీరు రిఫామ్స్ తెస్తే తప్ప మీకు అప్పు ఇవ్వం, మీరు తిరిగి డబ్బులు కడతారు అనే నమ్మకం ఉంటే తప్ప మేము అప్పు ఇవ్వమని చెప్పే పరిస్థితి వచ్చింది. ఈ రెండు, మూడేళ్లలో రిఫామ్స్ తీసుకొని రావ డం వల్ల, వరల్డ్ బ్యాంక్ 4 వేల కోట్ల రూపాయాల్ని అప్పు ఇవ్వడానికి ముందుకు వచ్చింది ఓ.ఇ.సి.ఎఫ్ .ట్రాన్స్‌మిషన్ కోసం 390 కోట్ల రూ.లు, డిస్ట్రిబ్యూషన్ కోసం 311 కోట్ల రూపాయలు, డిఐఎఫ్‌డిఐ డిస్ట్రిబ్యూషన్ కోసం 346 కోట్ల రూ .లు, టెక్నికల్ అసిస్టెన్స్ కోసం డిఐఎఫ్‌డిఐ 196 కోట్ల రూ .లు, సిఐడిఎ టెక్నికల్ అసిస్టెన్స్ కోసం 16 కోట్ల రూ.లు, అదే మాదిరిగా ఈ రోజు రిఫామ్స్ తీసుకొనిరావడం వల్ల, కెటిపిఎస్ కు డబ్బులు రావడం వల్ల దానిని కంప్లీట్ చేసుకోగలిగాం . పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ కౌంటర్ పార్ట్ ఫండింగ్ కోసం 113 కోట్ల రూ .లు , అదే మాదిరిగా, పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కోసం 240 కోట్ల రూ .లు , అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన ఆర్.ఇ.సి .ఎఫ్. 346 కోట్ల రూ.లు, ఇవన్నీ మీరు చూస్తే, మొత్తం 5955 కోట్ల రూ .లు ఈ రిఫామ్స్ వల్ల డబ్బులు వచ్చాయి. అదే మాదిరిగా, ఇదే కాకుండా, ఈ రోజు కెటిపిఎస్ స్టేజ్ 5ను 1999లో కంప్లీట్ చేసుకున్నాం . విటిపిఎస్ నుండి మరో 500 మెగావాట్ల విద్యుత్ అదనంగా రావడం కోసం కెఎఫ్‌డబ్ల్యూ వాళ్లు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. అదే విధంగా చైనాకు చెందిన జెడ్‌మెక్ కంపెనీ వాళ్లు కూడ ఆర్.టి .పి పి . సెకండ్ స్టేజ్ కు డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.

ఈ విధంగా రాష్ట్రంలో పవర్ జనరేషన్ పెంచాలని, డిస్ట్రిబ్యూషన్‌ను, ట్రాన్స్‌మిషన్‌ను బాగా స్ట్రెంథన్ చేయాలని, తద్వారా మెరుగైన కరెంట్‌ను సరఫరా చేయాలని చెప్పి మనం ముందుకు పోతున్నాం . అయితే పదే పదే వరల్డ్ బ్యాంక్ చెప్పింది, వరల్డ్ బ్యాంక్ చెప్పిన దాని ప్రకారం పనిచేస్తున్నాం అని చెప్పి కావాలని పదే పదే అడ్డు పడడం మంచిది కాదు. భారతదేశంలో మన రాష్ట్ర ం ఒక్కటే కాదు, ఎన్నో రాష్ట్రాలు రిఫామ్స్‌కు పోతున్నాయి. రిఫామ్స్ తప్ప వేరే మార్గం లేదని ప్రపంచమంతా రిఫామ్స్ దిశగా పోతున్నది. అది తెలుసుకోకుండా, కావాలని అడ్డు పడి, రిఫామ్స్ జరగకూడదు, అలా జరిగితే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది, అభివృ

ద్ధి అయితే, మనకు రాజకీయంగా అవకాశాలు ఉండవు అనే దురాశ తప్ప ఇంకొకటి ఏమీ అయినా ఉందా అని అడుగుతున్నాను. ప్రతిపక్షాలు నిర్వహించేపాత్ర కన్‌స్ట్రక్టివ్‌గా ఉండాలి. డిస్ట్రక్టివ్‌గా ఉండకూడదు.

ఈ రోజు ప్రాజెక్ట్స్ విషయం చూస్తే, జేగురుపాడులోని జి.వి.కె. ఇండస్ట్రీస్ వాళ్లకు యూనిట్‌కు 17 పైసల చొప్పున ఇచ్చి సంవత్సారానికి 25 కోట్ల రూపాయాల్ని సేవ్ చేశాం . స్పెక్ట్రమ్ వాళ్లకు 5 పైసల చొప్పున ఇచ్చి, సంవత్సరానికి 8 కోట్ల రూ .లు సేవ్ చేశాం, అదే విధంగా హిందుజా, రామగుండం,బి.బి.ఐ., బి.పి.ఎల్. గాని వాటికి సంబంధించి పి పి.ఎ లు ఇంకా ఫైనలైజ్ చేయలేదు, వాటి మీద ఎప్పటికప్పుడు డిస్‌కషన్ జరుగుతున్నది, డిసకస్ చేసిన తరువాత,ఎంతవరకు తగ్గించాలో అంతవరకు తగ్గించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అదే మాదిరిగా, ఇదే అసెంబ్లీలో చర్చకు వచ్చింది. షార్ట్ జెస్టేషన్ ఏవయితే ఉన్నాయో అవన్నీ చేయాలని చూస్తున్నాం . గౌతమీ చాల బాగా ఉంది . ఆ రోజున అందరూ అది కావాలంటే, దానిని ఇచ్చాం . నాఫ్తా ప్రాజెక్టు అయితే ఎక్కువ కాస్ట్ అవుతుంది అనుకొన్నాం . రవీంద్రనాథ్‌రెడ్డిగారు ఒక మాట చెప్పారు. హైడల్, థర్మల్ మిక్స్ గురించి చెప్పారు. మనకు వచ్చే వనరులన్నీ కూడ , ఒక్క జూరాల తప్ప, హైడల్‌ప్రాజెక్ట్సుకు వచ్చాయి. కొత్తగా వచ్చేది లేదు. అయితే చిన్న, చిన్న ప్రాజెక్టుల కింద ఎక్కడయితే నీళ్లు పారుతున్నాయో, అక్కడ రెండు, మూడు, మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నా, అక్కడ కూడ కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. అక్కడి నీటిని డైవర్ట్ చేయడం వల్ల ఆయకట్టు దెబ్బతినే పరిస్థితి వస్తున్నది. దానిని కుడా పరిశీలించవలసి ఉంది. నాఫ్తాతో ఏ ప్రాజెక్టును కూడ చేపట్టే పరిస్థితి లేదు. అదే విధంగా గ్యాస్‌తో విద్యుత్ ఉత్పత్తి చేయాలంటే, గ్యాస్ అవేలిబిలిటీ సమస్యగా ఉంది. ఇటీవల ఎక్కడయితే గ్యాస్ వచ్చిందో దానిని షార్ట్ జెస్టేషన్ పవర్ యూనిట్స్‌కు ఇచ్చాం . ఆ విధంగా ఇచ్చిన తరువాత అయిదు ప్రాజెక్టులను అలౌ చేశాం . ఆ విధంగా వచ్చిన దాంట్లో గౌతమీ పవర్ ప్రాజెక్టు ఒకటి. మిగతా బిఐసిఐ ఆంధ్ర పవర్ కార్పోరేషన్‌గాని, వేమగిరి గాని, ఎన్.సి.సి., కోనసీమ పవర్ ప్రాజెక్టు కాని వీటికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది . వీటన్నింటికి కూడ గౌతమీ పవర్ ప్రాజెక్టకు ఏ విధంగా ఒప్పుకున్నామో, వాటిని ఇవ్వడానికి ఒప్పుకున్నాం .

మ.12.40

ఈ రేట్సు నాఫ్తాకి ఇచ్చి వుంటే , చాలా ఎక్కువ అయివుండేది. దీని వల్ల ప్రతి సంవత్సరం రూ.434 కోట్లు సేవింగ్ అయ్యి, 15 సంవత్సరాలు అగ్రిమెంటు చేస్తే రూ.6,512 కోట్లు ఈ కొత్త అగ్రిమెంటు వల్ల సేవింగ్ వచ్చిందని మనవి చేసుకుంటున్నాను. అధ్యక్షా, ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వం అధిక ఉత్పత్తి చేసుకుంటూ, పి.ఎల్.ఎఫ్. అయితే 92 శాతానికి పోయాం . ఈరోజు రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు చేస్తున్నాం . భారతదేశంలోనే మొట్టమొదట ఎన్. టి. పి. సి. సింహాద్రి ని తీసుకుంటే, హరిబాబు గారు, విశాఖపట్నానికి చెందిన ఎమ్మెల్యేలు ఇక్కడ ఉన్నారు, ఆంధ్రరాష్ట్రంలోనే పెట్టడానికి కృషి చేసి, ఎన్.టి.పి.సి.ద్వారా వెయ్యి మెగావాట్ల ప్రాజెక్టును డెడికేటెడ్ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్‌లో మనం పెట్టుకోవడం జరిగింది. ఇంతకు ముందు ఎప్పుడైనా ఒక ప్రాజెక్టు వస్తే ఆ జోన్‌కంతా పెట్టేవారు. ఫస్టు ప్రాజెక్టుగా ఎన్.టి.పి.సి.ద్వారా విశాఖపట్నంలో టోటల్‌గా ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించి చెయ్యడం, దానికి రాజకీయంగా అన్ని విధాలా వత్తిడి తెచ్చి జయప్రదం చేసింది ఈ తెలుగుదేశం ప్రభుత్వమే.

SRI ASADUDDIN OWAISI : Madam, the Chief Minister is kind enough to appoint a House Committee. But whether he is going to suspend the power tariff or not, that is the question.Let him first answer that question. Anyhow, the House Committee is going to give its report within two or three months. In the meanwhile, let him suspend the increased power tariff. Let him first clarify that point.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– కనీసం మీకయినా రిప్లయి వినే ఓపిక ఉందనుకున్నాను. రిప్లయి పూర్తిగా విన్నాక పార్టీ తరపున ఏదైనా నిర్ణయం తీసుకోండి. వినే ఓపిక లేకపోతే నేనేమీ చెప్పలేను. వారు (కాంగ్రెసు పక్షాన్ని ఉద్దేశించి) చేసిన పనే మీరూ చేయాలనుకుంటే నేనేం చెయ్యలేను.

SRI ASADUDDIN OWAISI : Madam, the whole State is suffering. The people are eagarly awaiting for Government's reply. Therefore, the Government has to make clear as to whether they are going to reduce the increased power tariff or not?

( In the meanwhile, MIM Members Sri Akbaruddin Owaisi, Sri Syed Sajjad and Sri Mumtaz Ahmad Khan entered the Well of the House and started demanding the Speaker to direct the Government to give an assurance with regard to the reduction in power tariff)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Madam, we want to know the Government's answer on this point. Let them first suspend the power hike.

SRI ASADUDDIN OWAISI : Madam, let the Government suspend the power hike before the House Committee would come into existence.

SRI SYED SAJJAD (Karvan) : Madam Speaker, we want the answer in one word, whether yes or no. Kindly direct the Chief Minister to answer to the point.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈరోజు చూస్తే రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆలోచించే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ...

( Repeated interruptions from MIM Members)

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, బడ్జెటు డిబేటుకు పోవాలని గవర్నమెంట్ వ్యూ . రిప్లయి కంప్లీట్ అయితే ఒంటి గంట నుంచి బడ్జెట్ డిబేట్‌కి వెళ్లాలని ప్రభుత్వ ఉద్దేశ్యం . చాలా ఇంపార్టెంటు బిజినెస్ ఉంది. ప్రతి ఒక్కరూ వచ్చి వెల్‌లోకి వెళ్లి ఒక్కొక్క గంట అంతరాయం కలిగిస్తే, ప్రొసీడింగ్సు ముందుకు వెళ్లవు. I, therefore, once again appeal to the MIM Party Members through you, to kindly leave the Well of the House and resume their seats, so that the Hon'ble Chief Minister may complete his reply.

SRI N. CHANDRABABU NAIDU : I too appeal to the Hon'ble Members to kindly resume their seats and allow me to complete my reply. పది నిముషాలలో నేను క్లోజ్ చేస్తాను. లాస్టులో రిప్లయి కూడా ఇస్తాను. దానిపైన నిర్ణయం తీసుకోవచ్చును. మధ్యలో వచ్చి మాట్లాడటం మంచిది కాదు.

( Repeated interruptions from MIM Members)

MADAM SPEAKER : Kindly allow the Chief Minister to complete his answer. Then you can ask for clarifications.

## ప్రభుత్వ ప్రతిపాదన

### ఎం .ఐ.ఎం . సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, through you, I once again appeal to the Hon'ble Members to resume their seats and allow the Chief Minister to complete his reply.

( Interruptions )

ఒక్క పది నిముషాలు ఓపిక పట్టకుండా ఈ విధంగా హౌసు ప్రొసీడింగ్సును స్టాల్ చేయడం మంచిది కాదు. అపీల్ చేస్తున్నప్పటికీ వినిపించుకోకుండా ఇక్కడే నిలబడి ఉన్నందుకు రూల్ 300 క్రింద సస్పెండు చేయాలని కోరుతున్నాను.

Madam Speaker, with your permission, under Rule –300 (2) of the Rules of Procedure and Conduct of Business of A.P. State Legislative Assembly, I beg to move:

" That the following Members, as named by the Hon'ble Speaker, be suspended from the service of the House for One Day."

1. Sri Asaduddin Owaisi
2. Sri Akbaruddin Owaisi
3. Sri Mumtaz Ahmad Khan
4. Sri Syed Sajjad

MADAM SPEAKER : Motion moved.

The Question is :

" That the following Members, as named by me, be suspended from the service of the House for One Day."

1. Sri Asaduddin Owaisi
2. Sri Akbaruddin Owiaisi
3. Sri Mumtaz Ahmad Khan
4. Sri Syed Sajjad

(Pause)

The motion was adopted and the Members were suspended from the service of the House for One Day.

MADAM SPEAKER : Now, I will request the Hon'ble Members to leave the House.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, by brute majority, this Government want to control the House, which is against to the ethics of democracy. The Government are not in favour of suspension of power hike. They are acting against to the wishes of the public. Inshah-a-Allah, the public will suspend the Government in future.

(The suspended MIM Party Members then left the House)

## చర్చ (కొనసాగింపు)
## ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి రంగం, సంబంధిత అంశాల గురించి

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- పాపం కొంతమంది సభ్యులైతే, అధ్యక్షా, ఏదో చేశామని బయట చెప్పుకోడానికి తప్ప ఇంకొకటి కనపడడం లేదు. వాస్తవాలన్నీ ఈ విధంగా ఉంటే ఈ రాష్ట్రంలో ఏ విధంగానైనా సరే మొత్తం పవర్ డిపార్టుమెంటును రిఫార్మ్ చేయాలని ఈ రిఫారమ్సు ద్వారా మెరుగైన సేవలు అందించాలని చేయడం జరిగింది. అయితే ఈరోజు రాష్ట్రంలో చూస్తున్నాము. 70 –80 రోజులుగా దీని మీద ఆందోళన చేయడం జరిగింది. ఆందోళన చేస్తే ఎవరికీ అబ్జెక్షను లేదు. ప్రజాస్వామికంగా ఆందోళన చేస్తే ఎవరికీ బాధ లేదు. కాని హింసను ప్రోత్సహించే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేరు. అధ్యక్షా, నేను ఇవన్నీ చెప్పకూడదనుకున్నాను. ప్రతిపక్షం లేకుండా చెప్పడం కరెక్టు కాదనుకున్నాను.

మ .12 .50

ప్రజలకు కూడా వెళ్లవలసిన అవసరం ఉంది . రాష్ట్ర ప్రజలంతా దీనిని టివిల ద్వారా వాచ్ చేస్తునారు . నేను ఈ సభద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఈ విషయాలు విజ్ఞప్తి చేస్తున్నాను. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితులు వున్నాయి . కాశ్మీరులో హింస విపరీతంగా వుంది . ఐఎస్ ఐ గాని, మిలిటరెంట్లు గానీ విపరీతంగా హింసకు పాల్పడి అక్కడి ప్రజానీకానికి చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు . బోర్డరులో వున్న హింసాత్మక పరిస్థితి వలన అక్కడి సెక్యూరిటీకి ఎన్నో ఇబ్బందికర పిరిస్థితులు వున్నాయి . ఆ విధంగా దేశంలో అభద్రతాభావంతో బాధపడుతున్నావడు. అది చాలదన్నట్లు, ఇంటర్నల్‌గా విభేధాలు సృష్టిస్తూ, సమస్య పరిష్కారం కానివిధంగా, చర్చిలలో కానీ, మసీదులలో గానీ, దేవాలయాలలో గానీ బాంబులు పెట్టి మత విద్వేషాన్ని, అదేవిధంగా కులాలపట్ల, మనుషుల పట్ల బేధాభిప్రాయాలు సృష్టించి అరాచకం సృష్టించడానికి విపరీతంగా ప్రయత్నం చేస్తున్నారు . ఈ విషయాలు చూస్తే చాలా భయంకరమయిన పరిస్థితి, రాష్ట్రంలో చూస్తే తాడేపల్లిగూడెంలో ఇంకా మచిలీపట్నం నుండి ప్రారంభించి 6, 7 చోట్ల బాంబులు పెట్టడం జరిగింది.. వాటన్నింటినీ పట్టుకోవడం కోసం ప్రభుత్వం అప్రమత్తమై చాలా చాకచక్యంగా చర్యలు చేపట్టినా వారు తప్పించుకొన్న పరిస్థితి చాలా ఇబ్బంది కలిగించింది . ఇంతలో కొంతమంది వేరేమతాల వారిపై విద్వేషం కలిగించే విధంగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం కూడా జరిగింది . కడకు బెంగుళూరులో వాళ్లు పెట్టుకొన్న బాంబు ఎక్స్‌ప్లోజ్ అయి ఒకరిద్దరు చనిపోయి, మిగిలినవారిని పట్టుకొంటే, అప్పుడు వారి గు ట్టు రట్టుకావడం, వారంతా పాకిస్థాన్‌లో ట్రైనింగ్ అయి ఈ దేశంలో విధ్వంసం సృష్టించాలని ప్లాన్ చేసినట్లు స్పష్టమయింది . పరిస్థితులు ఇలా వుంటే, మొన్న అందరూ చూచారు . ఆగస్టు 15వ తేదీ ఏ విధంగా జరిగిందో మీరంతా చూచారు. అంతకుమునుపే కొన్ని రైళ్లలో బాంబులు పెట్టి, విమానాలను సీజ్ చేయడం, చాలా పకడ్‌బందీగా ఆగస్టు 15వ తేదీ జరుపుకొనే పరిస్థితికి వచ్చాము అంటే, స్వాతంత్ర్య దినోత్సవం స్వేచ్ఛగా జరుపుకోలేని పరిస్థితి ఉందంటే, ఎంత బాధాకరమో ఒకసారి ఆలోచించాలి . మన రాష్ట్రంలో ఒకవైపు తీవ్రవాదులు, మరొకవైపు ఎక్స్‌ట్రీమిస్ట్‌లు, ఫలానావారిని చంపుతాము, ఫలానా మంత్రి ని చంపుతాము, ఫలానా ఎంఎల్‌ఏను చంపుతాము, ముఖ్యమంత్రిని చంపుతాము అని స్టేట్‌మెంట్లు ఇవ్వడం , దానిగురించి చూస్తే ఈజీగా తీసుకోలేని పరిస్థితి ఉంది మాధవరెడ్డిగారు వస్తుంటే ఊహించనివిధంగా నడిరోడ్డుమీద బాంబులుపెట్టి చంపగలిగారు . ఇది ఒకవైపు భయపడవలసిన పరిస్థితి . చిన్న చిన్న బాంబులు పెట్టి మైన్ బ్లాస్ట్ చేస్తున్న పరిస్థితి వుంది . ఇది కాక ముఠానాయకులు పరిస్థితి చూస్తే ఇండ్లలో బాంబులు పెట్టుకొని విధ్వసం సృష్టించే పరిస్థితి వుంది . ఇవన్నీ రాష్ట్రానికి సవాలుగా తయారయినాయి . ఎక్కడయితే శాంతి వుంటుందో, ఎక్కడయితే భద్రత వుంటుందో, అక్కడ ప్రోగ్రెస్ వుంటుంది . అక్కడే అభి వృద్ధి జరుగుతుంది దేశంలో గానీ, ప్రపంచంలో గానీ 95 శాతం మంది శాంతి కావాలని కోరుకొంటున్నారు . పేదరికం కావాలని కోరుకోవడంలేదు హింస కావాలని కోరుకోవడంలేదు . ప్రతి ఒక్కరూ స్వేచ్ఛకావాలని, వారి కుటుంబసభ్యులతో స్వేచ్ఛగా బ్రతకాలని కోరుకొంటున్నారు.

80 రోజులుగా ఏమి జరుగుతుంది ? ఏన్ని మాటలు మాట్లాడుతున్నారు ? ఎక్కడకు ముఖ్యమంత్రి పోయినా, ఎటు మంత్రులు పోయినా, ఎంఎల్ఏలు పోతే, అధికారులు పోతే ఘెరావ్ చేసే పరిస్థితి . గోదావరి వరదలు వస్తే నిజంగా నేను భయపడ్డాను, ఇంకా వానలు వస్తే ఎటువంటి పరిస్థితి వుంటుందని . తుమ్మల నాగేశ్వర రావుగారిని వరద సహాయకచర్యలు పర్యవేక్షించమని హెలికాప్టర్ ఇచ్చి పంపడం జరిగింది . ఆయన అక్కడకు వెళ్లేది కూడా ఎవరకీ తెలియదు . ఆయన వెళితే ఇమీడియయట్‌గా వచ్చి ఆయను ఘెరావ్ చేశారు . ఇది ఎంతవరకు సబబు ? రాష్ట్ర మొత్తం మీద ఎక్కడకు వెళ్లినా అక్కడ వెయ్యి, పదిహేను వందల మంది వుంటారు . వారిలో ఒక ఐదుమంది లీడర్లు లేచి గొడవ సృష్టించడం, వారు తీవ్రవాదులా, లేక పార్టీ కార్యకర్తలా, ఎవరు వచ్చారు, ఏవిధంగా చేయబోతున్నారు . వచ్చినవారు ఏమి చెబుతున్నారు అర్థం చేసుకొనే పరిస్థితి లేదు లేనిపోని యాజిటేషన్ సృష్టించడం కోప నేషన్ క్రియేట్ చేయడం జరుగుతోంది . గడిచిన 80 రోజులుగా ఈ రాష్ట్రంలో యాజిటేషన్ పేరుతో విధ్వంసం సృష్టించడం జరుగుతోంది . ఇది ఎంతో బాధాకరం అని తెలియజేస్తున్నాను.. కొన్నిచోట్ల నేను పోతుంటే, ఒక ఐదుమంది వచ్చి కారుకు అడ్డంగా పడిపోవడం, వారు తీవవ్రాదులు అనుకోవాలో, పొలిటికల్ పార్టీ కార్యకర్తలనుకోవాలో అర్థం కాని పరిస్థితి, ఎవరికీ తెలియని పరిస్థితి వుంది . రాష్ట్రం మొత్తం మీద శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవధంగా, లేనిపోని ఇబ్బందులు కలిగించాలనీ, రాజకీయలబ్ధి కోసం , దేశంలో ఇన్ని సమస్యలు వుంటే, ప్రజాస్వామ్యంలో ఎవరు ఏమిచేసినా అభ్యంతరం లేదు . కమ్యూనిస్ట్ పార్టీలు చూస్తే ఇంకొకవిధంగా బాధాకరం . చాలాసార్లు పోలీసులకు చెప్పాను మీరు చాలా ఓపికగా వుండండి వారు ఏమిచేసినా ఓపికగా ఉండాలని చెప్పాను . వారు పోలీసులపై దాడిచేస్తే ఎస్ ఐకి తీవ్రగాయాలు, కలక్టరు కార్యలయం గేటు దూకేప్రయత్నంలో ఫలానా సిఎల్‌పి ఉపనాయకుడు, యాజటేషన్ చేస్తున్న సయయంలో వారి దౌర్జన్యం ఆపడంకోసం పోలీసులు కూడా డిస్పరేట్‌గా మారి లాఠీచార్జి చేయడం, కొంతమంది పత్రికా విలేఖరులు న్యూస్ కలక్ట్ చేసుకోడానికి పోతే వారిపై లాఠీచార్జి చేయడం అలాంటి బాధాకరమయిన సంఘటనలు జరిగాయి . పత్రికలవారికి నేను అపాలజీ చెప్పిన సందర్భం ఉంది . ఇది ఎంతో బాధాకరమైన పరిస్థితి . ఈ యాజిటేషన్‌లో పోలీసులా, దేశం ఏజంట్లా ? ధర్నాలో ధజమెత్తన కాంగ్రెస్ . అధికారంలోకి వస్తే మీ అంతు చూస్తాం, పోలీసులపై నిప్పులు చెరిగిన వైఎస్ . అధ్యక్షా, 4 సంవత్సరాల తరువాత అధికారంలోకి రావచ్చు, రాకపోవచ్చు. పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా మాట్లాడడం మంచిదా అని అడుగుతున్నాను . పోలీసు సంఘాలు తొత్తులు అది వైఎస్ గారు మాట్లాడడం . తొత్తులు అని విమర్శిస్తే ఉలుకెందుకు ? వైఎస్ ఎదురుప్రశ్న . పోలీసు సంఘాలను క్షమాపణ కోరడం అర్థరహితం అని విమర్శ . ఒకవైపు పోలీసులను, ఎడ్మినిస్ట్రేషన్‌ను, ప్రభుత్వాన్ని ఎన్నివిధాల రెచ్చగొట్టాలో అన్ని విధాలుగా రెచ్చొగొట్టారు . చాలా సహనం పెట్టుకొని మనం కార్యక్రమాలు చేస్తున్నాము . మనం ప్రభుత్వాన్ని ఇవ్వాలి . కొన్ని సమస్యలు వస్తాయి . ఓపిగ్గా ఎదుర్కోవడం తప్ప వేరే మార్గం లేదని చెప్పాను . ఈ సందర్భంలో వరంగల్ కలక్టరు కార్యాలయం వద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకులు, లెఫ్ట్‌పార్టీ నేతలు పికెటింగ్ చేశారు . అక్కడ అరెస్ట్ చేయడం జరిగింది చేసిన తరువాత కలక్టరు కార్యాలయం దగ్గరనుండి పోలీసుస్టేషను వరకు నడిచిపోతున్నారు . పిసిసి ప్రెసెడెంట్‌గారికి అంతకుముంటే ఆరోగ్యం బాగాలేదు పోతుంటే దారిలో గిడ్డీనెస్ వచ్చి పడిపోతే, తెలుగుసేన వచ్చి కొట్టారని, తెలుగుదేశం పార్టీవారు వచ్చి కొట్టారని ఇమీడియయట్‌గా ఆరోపణ చేయడం జరిగింది అక్కడ తెలుగుసేన గానీ , కార్యకర్తలు గానీ కొన్నివందల మంది వున్నా ఆ విధంగా జరిగే అవకాశం లేదు . దగ్గరకు పోవడానికి అవకాశం లేదు పోలీసులు వున్నారు మేము కొట్టామా అంటే లేదని అన్నారు . అంతమంది ముందు పిసిసి అధ్యక్షుడు దారిలో వెళుతుంటే, వేరే వాళ్లు ఏవిధంగా కొడతారు ? కొంతమంది రాయితో కొట్టారని అన్నారు, వేస్తే తెలియదా అని అడుగుతున్నాను . అక్కడి నుండి హాస్పిటల్లో చేర్చి, ఇక్కడ హైదరాబాదుకు తెలుగుసేన రాయికొట్టారనే ఫోన్‌చేయడం, ఇక్కడినుండి అన్ని జిల్లాలకు మెసేజ్ ఇచ్చి బస్సులు తగలబెట్టమనండిఅని చెప్పడం జరిగింది . హైదరాబాదులో బస్సులు ధ్వంసం చేశారు . వరంగల్‌లో చేశారు మమ్ములను పోలీసువారు కొట్టారు, టిడిపివాళ్లు కొట్టారు అని మొత్తం పిసిసి నాయకులు, సిఎల్‌పి నాయకులు కండెమ్న్ చేశారు . నేను పరామర్శించాను, ఏమయినా కావాలా అని అడిగితే కావాలంటే చెబుతానని అన్నారు . రెండు రోజులు ఈ విషయం చెప్పాను తరువాత ఎవరూ మాట్లాడడం లేదు ఎవరయినా కొట్టి వుంటే కాంగ్రెస్ నాయకులు వదిలిపెట్టేవారా ? కొట్టినిదానికే ఈ విధంగా చేసిన కాంగ్రెస్‌పార్టీ నిజంగా పిసిసి నేతను కొటితే వదిలిపెట్టేవారా ? ఎంత బాధతో

చెబుతున్నానంటే ఒక సమస్యను తీసుకొని దానిని జటిలం చేసి ఉద్రేకాలను రెచ్చగొట్టేవిధంగా ప్రజలలో విధ్వంసాన్ని చేయడం ఎంతవరకు సబబు ? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి . ఒకవేళ జరగరానిది జరిగి తే, టిడిపివాళ్లు చేశారనీ, ఇంకొకరి చేశారనీ కావాలని విద్వేషాన్ని రెచ్చగొట్టడమే కదా అని అడుగుతున్నాను .

మ.1.00

రాజకీయ పార్టీలు ప్రవర్తించవలసిన తీరా ఇదని అడుగుతున్నాను. అందుకని ఈ రోజు ప్రతి ఒక్క పార్టీ కూడా విధ్వంసాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం ఎక్కడా చేయకుండా ముందుకు పోవలసిన అవసరం వుంది. నేను ఎన్నో సందర్భాలలో చెప్పాను, తెలుగుసేన లేదని, తెలుగుసేనను ఏర్పాటే చేయలేదని. దానిని క్యాన్సిల్ చేసామని చెప్పాను. ఆ లేనటువంటి ఆర్గనైజేషన్‌ను పట్టుకుని తెలుగుసేన వారే చేసారు అని ప్రతి రోజూ మాట్లాడుతూ వుంటే ఎంత బాధాకరమో మీరే ఆలోచించమని కోరుతున్నాను.

ఈ రోజు మహిళల కోసం జన్మభూమిని పెడితే వారం రోజులు దానిని ఎన్ని విధాలుగా అడ్డుపడాలో, అన్ని విధాలుగా అడ్డుపడి, అక్కడ కూడా హింసను ప్రోత్సహించి, హింసాత్మక సంఘటనలకు పాల్ప డ్డారు. ఇది చాలా బాధాకరం . వారు ఇక్కడ లేరు కాబట్టి నేను ఆ స్టేట్‌మెంట్స్ చదవడంలేదు. వారు ఆ రకంగా చేస్తే లేడీస్ కూడా తిరగబడ్డారు. ఆడపడుచులు అడ్డుపడ్డారు. జన్మభూమి కార్యక్రమాన్ని వారే చేసుకున్నారు. ఘర్షణకు దిగిన వారిపై వారు తిరగబడ్డారు. " చెప్పులు చూపించిన మహిళలు " అని, " ప్రతిపక్షాల నిరసనను ప్రతిఘటించిన మహిళలు" అ ని " కరెంటు ఉద్యమకారులపై తిరగబడ్డ మహిళలు " అని పత్రికలలో చాలా వచ్చాయి. మహిళల కోసం పెట్టిన కార్యక్రమాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మంచిది కాదని నేను తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేసి ఈ రాష్ట్రంలో మంచి చేయాలనుకుంటే వారు ఎన్నో ఇబ్బందులను కలుగజేసారు.

మొన్న ఎలక్షన్స్‌లో అయితే మీరే చూసారు, అవన్నీ చెప్పనక్కరలేదు. ఇక్కడ వారు లేరు కాబట్టి అవన్నీ చెప్పనక్కరలేదు. ఉచ్ఛరించరాని భాషతో ఎంతో మాట్లాడారు. ఎంతో బాధ్యతారాహిత్యంగా చేసారు. వాటన్నిటిపైనా ప్రజలే నిర్ణయించారు. మనుషులు లేనప్పుడు వ్యక్తిగతంగా పోవడం నాకు ఇష్టం లేదు. అందుకని మాట్లాడడం నాకు ఇష్టం లేదు కాని ఈ రోజు ఏ పదజాలం వాడుతున్నారో, అది వారికి అలవాటైపోయి వాడుతున్నారు. ఎకనామిక్ టైమ్స్‌లో వచ్చిన ఆగష్టు 14 వ తేదీ ఎడిటోరియల్ చూసినట్లయితే మీకు అర్థమవుతుంది.

" The ongoing agitation against power tariff hikes in Andhra Pradesh has taken a dangerous turn. The state's main opposition parties, the Congress and the left parties, have asked people not to pay their electricity bills as a mark of protest against the tariff hikes. This is an extraordinarily ill advised step. Steps such as non-payment of dues owed to the government are usually resorted to when the intention is to overthrow the government. India's freedom struggle or the fight against apartheid in South Africa would fall into these categories. Enraged though they might be at the tariff hikes, Andhra Pradesh's opposition parties will presumably not argue that their situation is comparable with these historical examples. The tariff hikes have been effected following an order from the Andhra Pradesh Electricity Regulatory Commission, a body constituted under an Act

passed by the Andhra Pradesh Assembly. While opposition parties have the right to agitate, they need to confine their agitational tactics to within the constitutional framework. Asking people not to pay bills is unacceptable. Indeed individuals who might respond to the opposition's call risk having their power connections cut off. All that the Congress can do is to try to come to power in 2004. It can -- if it is foolish enough -- then provide free power to farmers or anybody else that it wants to. It can even refund all the power bills paid by consumers, if it so desires. But it cannot call on people to break the law

today. True, both sides have committed excesses during the ongoing agitation against the power tariff hikes. The Telugu Desam has been foolish in constituting a body called the Telugu Sena to take on the Opposition. For its part, opposition activists have beaten up the Chairman of the Electricity Regulatory Commission and have taken to disrupting all public functions attended by the Chief Minister.

The Congress' antics in Andhra Pradesh are illustrative of the party's confusion on reforms. In states where it is in power, governments concerned have done very much the same thing. Opposition parties can be given some latitude for inconsistency. But incitement to break the law is not acceptable. "

ఇంత స్పష్టంగా, క్లియర్‌గా చెప్పడం జరిగింది ఒకవేళ కాంగ్రెసు పార్టీ చేయాలనుకుంటే, వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 5 సంవత్సరాలలో వచ్చిన పవర్‌ను ఉచితంగా ఇవ్వవచ్చు. కాని ఇప్పుడే బిల్స్ కట్టవద్దని చెప్పకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. కొన్ని చోట్ల చాలా క్లియర్‌గా బిల్లుల చెల్లింపులు చేయవద్దని అడ్డం పడుతున్నారు. వారు అలా అడ్డం పడినా కూడా కొంతమంది ప్రజలు వెళ్లి బిల్లులు కడుతున్నారు. ఈ సందర్భంగా ఒకటి ఆలోచించుకోవాలి. ఈవాళ రాష్ట్రంలో బిల్లులు కట్టకపోతే ఎక్కడనుంచి పవర్ తేవాలో ఆలోచించుకోవాలి. బిల్లులు కట్టకపోతే ఆటోమేటిక్‌గా పవర్ జనరేషన్ దెబ్బతింటుంది. మళ్లీ కన్‌జూమర్స్ దెబ్బ తినే పరిస్థితి వస్తుంది. ఈ రోజు మనం చూస్తున్నాము, బడ్జెట్ పెట్టాము.

బడ్జెట్‌లో నాన్ ప్లాన్ క్రింద రు.738.00 కోట్లు డెట్ సర్వీసింగ్‌కి, ఇంటరెస్ట్ పేమెంట్‌కి పెట్టాము. అదేవిధంగా ప్లాన్‌లో రు.2606.00 కోట్లను పెట్టాము. ఇందులో సబ్సిడీ కోసం, రు.1626.00 కోట్లు పెట్టాము. వరల్డ్ బ్యాంకు ప్రాజక్ట్ కోసం రు .602.00 కోట్లు పెట్టాము. ఒ.ఇ.సిఎఫ్. ంక్రింద రు.257.00 కోట్లు పెట్టాము. డి..ఎఫ్.ఐ.డి.కి రు.12.00 కోట్లు పెట్టాము. హజార్డ్ మిటిగేషన్ ప్రాజక్ట్ క్రింద రు.14.80 కోట్లు పెట్టాము. ఆర్.ఎఫ్.డి.ఎఫ్. క్రింద రు.30.49 కోట్లు పెట్టాము, స్టేట్ ప్లాన్ క్రింద రు.63.06 కోట్లు పెట్టాము. ఈ రకంగా మొత్తం రు .2606.35 కోట్లు ప్లాన్‌లో పెట్టాము. నాన్ ప్లాన్‌లో రు.731.00 కోట్లు పెట్టాము.

ఈ రోజు ఆర్థిక పరిస్థితులు మీకు అందరికీ తెలుసు. ఇబ్బందులున్నాయి. మీరందరూ ఆలోచించవలసిన అవసరం వుంది. ప్లాన్ క్రింద కాని, నాన్ ప్లాన్ క్రింద కాని, టోటల్ ఎక్స్‌పెండిచర్ రు.33476.00 కోట్లు పెట్టుకున్నాం . రుణాలను మాత్రం రు.8532.00 కోట్లు తీసుకువస్తున్నాము. ఇందులో కూడా చూస్తే పవర్ కోసం రు.3344.35 కోట్లు ఇస్తున్నాము. ఒక్క పవర్‌లో మనం తెచ్చే అప్పులో సగం పైన దీనికి ఇస్తున్నాము. ఆ రకంగా రు.3344.35 కోట్లను పవర్‌కు ఇవ్వడం జరుగుతుంది. శాలరీస్‌కు, పెన్షన్స్‌కు రు.10438.00 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇవన్నీ పెట్టుకుని, రు.33476.00 గా మనం అనుకుంటే, 11వ ఫైనాన్స్ కమిషన్ లో ఈ సంవత్సరంలో రు .738.00 కోట్లు మాత్రమే వస్తోంది. ఇవన్నీ మనం ఆలోచించవలసిన అవసరం వుంది.

కేంద్రం నుంచి వచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఏవైతే వున్నాయో అవన్నీ చూసుకున్న తరువాత రాష్ట్రంలో పరిస్థితి దెబ్బతినే పరిస్థితి వుంది. డబ్బులు లేకుండా ఇబ్బందుల పాలవుతున్నాము. ఈ రోజు మన రాష్ట్రమే కాదు, దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులు వున్నాయి. ఇంతకు ముందు కేంద్రం కాని, రాష్ట్రాలు కాని చేసిన పనులకు ఈ రోజు మనం డెట్ ట్రాప్‌లోకి వచ్చే పరిస్థితులు వచ్చాయి. ఈరోజు రు.8532.00 కోట్లు అప్పు తెచ్చి ఏవిధంగా సస్టెయిన్ చేస్తామో

ఆలోచించండి. డబ్బులు ఎవరూ ఊరికే ఇవ్వరు. ఇది అప్పుకు తీసుకువస్తున్నాము. అప్పుకు వడ్డీ, అసలు చెల్లించవలసిన అవసరం వుంది. ఈ రోజున రు.792.00 కోట్లు మనం పెంచాము. అందులో రు.100.00 కోట్లు గవర్నమెంటు డిపార్ట్‌మెంట్స్‌కు కాని, స్ట్రీట్‌లైట్స్‌కు కాని, డ్రింకింగ్ వాటర్‌కు కాని ఇస్తున్నాము. ఆ రకంగా ఆలోచిస్తే రు.2364.00 కోట్లు దగ్గర దగ్గరగా సబ్సిడీ ఇస్తున్నాము. రుణాలు ఇస్తున్నాము, ఈ సెక్టారుపైన ఖర్చు పెడుతున్నాము.

ఇవన్నీ చూస్తూ ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాలను దూరదృష్టితో ఆలోచించాలి. నేను చేసింది అందరూ ఒప్పుకుంటారని కాదు. కొంతమందికి బాధ వుంటుంది. కేవలం ఈరోజు దృష్టితో కాదు ఇవన్నీ చేస్తూంట. ఒక ప్రక్క సంక్షేమ కార్యక్రమాలూ, అభివృద్ధి కార్యక్రమాలూ చేస్తున్నాము. దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా, రాష్ట్రంలో పేదరికాన్ని తొలగించాలని ముందుకు వెళుతున్నాము. పవర్ స్లాబ్‌ల విషయంలో 6 స్లాబ్‌లను 4 స్లాబ్‌లకు తగ్గించాము. 200, 300 యూనిట్ల దగ్గం కొంచం ఎక్కువ రేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దాని గురించి స్పష్టంగా చెప్పాను, దానిని రాబోయే రోజులలో రిప్రజంట్ చేద్దాము. ఆ రకంగా ప్రభుత్వం టేకప్ చేసి, మళ్లీ 6 స్లాబ్‌లను పునరుద్ధరించడం కోసం ఈ ప్రయత్నాలు చేస్తామని పదేపదే నేను చెప్పాను.

(చప్పట్లు)

మ.1.10

ఈ మాటకు ఇక్కడ కట్టుబడి ఉంటాను. ఈరోజు ఈ ప్రపంచం మొత్తం రాష్ట్రానికి సంబంధించింది ఎలా ఏమి చెస్తున్నారన్నది చూస్తున్నారు. 'The growing subsidy bill, the populace schemes and the growing Opposition agitation have hurt the image of Andhra Pradesh and Mr. Naidu among foreign investors in recent months.'

ఇవన్నీ చూసిన తరువాత చాలా క్లియర్‌గా ఆంధ్ర రాష్ట్రంలో ఎవరయినా పెట్టుబడులు పెట్టాలంటే ముడు,నాలుగు సార్లు ఆలోచన చేసే పరిస్థితికి వచ్చారు. ఈ విధంగా జరుగుతూ ఉంటే మనం ఏమి చేయాలనేది ఆలోచించి ముందుకు పోవాలి. నేను రాష్ట్ర ప్రజానీకానికి, అపోజిషన్ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనం చాలా డ్యామేజ్ చేసుకున్నాము. రాష్ట్ర ప్రయోజనానలను ఆలోచించాలి. ఈనాడు హౌస్ కమిటిని వేయమన్నారు. నేను రెకమెండ్ చేసాను. ఈ కమిటి ద్వారా ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా ఉందనేది చూడవచ్చు. బి.జె.పి నాయకులు ఇంద్రసేనారెడ్డిగారు సజెస్ట్ చేశారు. ఈ కమిటి ద్వారా ఇంకా మెరుగైన సేవలు అందించడం కోసం రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ఏ విధంగా ముందుకు పోవాలో అలా పోవాలి.

రాజకీయాలు చేసి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీయడం కరెక్ట్ కాదు. నేను కూడా ప్రజలను వ్యతిరేకం చేసుకోవడానికి సిద్ధంగా లేను. గడచిన 5 సంవత్సరాల్లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వచ్చింది. ఆ విధంగా నిర్ణయాలు తీసుకుంటేనే కొన్ని ఫలితాలు వచ్చాయి. కాని ఫలితాలు వచ్చేలోపల 11వ ఫైనాన్స్ కమీషన్ వచ్చి దెబ్బతినే పరిస్థితికి వచ్చాము. దీనిపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో, సదరు కమిటి ఛైర్మన్‌తో మాట్లాడుతున్నాము. కొంత మంచే జరుగుతుందని ఆశిస్తున్నాను. మనమంతా ప్రజాప్రతినిధులుగా,నాయకులుగా ఉన్నాము. ప్రజలలో ఉండే అపోహలు తొలగించి వారిని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలో అనేది ఆలోచించేదిపోయి ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేయడం ఏ మాత్రం సబబు? ఈ రాష్ట్రంలో కరెంటు కొరత ఉండరాదనీ, క్వాలిటి ఆఫ్ పవర్ ఉండాలనీ, అందరికి పవర్ కనెక్షన్ ఉండాలని అనుకుంటే ఈనాడు ఎలక్ట్రిసిటిని ఉత్పత్తి చేయడం ఎంతో అవసరం. ఈనాడు పవర్ కట్ ఉన్నట్లయితే, పరిశ్రమల్లో పని చెసెవారికి, వ్యాపారస్థులకు, గృ హస్తులకు అందరికి ఇబ్బందే. కాబట్టి ఇలా కాకుండా అన్నింటికి మేలుతరమయిన విద్యుత్‌ని ఏ విధంగా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ రిఫార్మ్స్‌కి పోయాము. గడచిన వారం రోజుల నుండి మనం చూస్తున్నాము. వారు అడిగినదంతా ఒకటే. 'రోల్ బ్యాక్' . బంద్‌లు చేయడం, ధర్నాలు చేయడం, ఘెరావ్‌లు చేయడం, గొడవలు చేయడం , ఈ విధంగా చేస్తూ ఉంటే చాల బాధాకరంగా అనిపిస్తుంది. వారు లేనప్పుడు వారి గురించి మాట్లాడడం సరయినది కాదు. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని కోరేది ఏమిటంటే, దయచేసి మంచి మనుసుతో అర్థం చేసుకోమని కోరుతున్నాను. స్లాబ్స్ విషయానికి వస్తే, 4 నుండి 6స్లాబ్స్ చేయడం

కోసం రెగ్యులేటరి కమీషన్ దృష్టికి తప్పకుండా తెస్తాను. దానికి సంబంధించి ఆల్ పొలిటికల్ పార్టీస్ హియరింగ్స్ కూడా ఉంటాయి. మళ్లీ కన్సిడర్ చేసే అవకాశాలు ఉన్నాయి. వేరే రాష్ట్రాలలో ఏ విధంగా హైడల్, థర్మల్‌కి సంబంధించి విద్యుదుత్పత్తి ఉన్నదో , వారు ఏ రేట్లకి చేస్తున్నారో, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఏ విధంగా ఉన్నాయో వారి అనుభవాల దృష్ట్యా మన రాష్ట్రంలో మెరుగయిన విద్యుత్‌ని ఏ విధంగా చేయాలనీ, తక్కువ ఖర్చుతో ఎలా చేయాలని మనం ఆలోచించే అవకాశాలు కమిటి ద్వారా వస్తాయని తెలియచేస్తున్నాను. ఈనాడు విద్యుత్‌అనేది చాలా ఖర్చుతో కూడుకొన్నది. ఒకప్పుడు హైడల్ పవర్ 30 పైసలకు వచ్చేది. ఈనాడు థర్మల్ పవర్ రు.1.80 పై.లు అవుతుంది. సంవత్సం, సంవత్సరం బొగ్గు పెరుగుతోంది. రైలు ఛార్జీలు పెరుగుతున్నాయి. అందుకని ఖర్చు ఎక్కువ. ఈ విషయంలోప్రతి ఒక్కరూ ఆలోచించాలి. పెరిగే ధరల ప్రకారంగా వాడకం ఉండాలి. ఎనర్జీ సేవింగ్ గురించి ఆలోచించాలి. విద్యుదుత్పత్తి చేయకుండా విద్యుత్‌ని ప్రజలకు అందుబాటులో పెట్టకపోతే మనం అభివృద్ధిని సాధించలేము. కాబట్టి ఈ రోజు నిర్ణయం బాధాకరమయినా, కొన్ని నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఆ విధంగానే తీసుకున్నాము.Winston Churchil once told, 'He declared to the world in unmistakable words, 'As long as I am fighting for a cause,I am not afraid of anything.' ఒక మంచి పని చేసినప్పుడు ఒకరిద్దరు అపార్థాలు చేసుకున్నా, ఇబ్బందులు కలిగినా వాటిని అధిగమించాలి. మనం అలా అధిగమించాము తప్ప ఇంకోటి కాదు. ఈనాడు విద్యుత్ ఛార్జీలను పెంచడం నాకు ఆనందం కాదు. ప్రజలు బాధపడితే మనం ఆనందంగా ఉండలేము. రేపు వేసవి కాలంలో లేనిపోని ఇబ్బందులను ఎదుర్కోవడంకన్నా ఇప్పుడే దూరదృష్టితో ఆలోచించి ముందుకు పోవాలి. ఈనాడు శ్రీశైలం, నాగార్జునసాగర్ పైన క్యాచ్‌మెంట్‌లో వర్షాలు పడకుండా నీరు లేకుండా ఉంది. ఈసారి హైడల్‌పవర్ తగ్గే ప్రమాదం ఉంది. మొన్ననే 143 మిలియన్ యూనిట్స్‌ని వాడాము. దినదినానికి వాడకం పెరుగుతోంది. ఉత్పత్తి పడిపోతోంది. ఈ సందర్భంగా ఈఆలోచిస్తే, ఈ థర్మల్ తప్ప మరో మార్గం లేదు. ఈ నాడు ఎనర్జీ సేవింగ్ చేసుకొని ఏ విధంగా ముందుకు పోవాలో అన్నది ఆలోచిస్తున్నాము. కాబట్టి ఈనాడు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఈరోజు తీసుకొన్న నిర్ణయాలు రాష్ట్ర ప్రయోజనాలే తప్ప మరొకటి కాదు. కొంత మందికి బాధ కలగవచ్చు. నేను చెప్పేది ఏమిటంటే ఈనాడు కొన్ని దీర్ఘకాలిక ప్రయోజనాల నిమిత్తం, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నాము. మంచి హృదయంతో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. ఈనాడు తీసుకునే నిర్ణయం రాబోయే రోజులలో మంచి ఫలితాలు తెస్తాయి. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్‌లో రిఫార్మ్స్‌కంటిన్యూ అయితే మెరుగయిన విద్యుత్‌ని తీసుకురావచ్చు. ఎక్కువ విద్యుత్ అందుబాటులో ఉంటుంది. మెరుగయిన కరెంటుతో అన్ని పనులు చేసుకోవడం సులభమవుతుంది. దీనిని మంచిగా అర్థం చేసుకోవాలి. మరొకసారి ప్రజానీకానికి, కాంగ్రెస్, బి.జె.పి, యం .ఐ.యం .,కమ్యూనిస్టు , పాలకపక్ష ప్రజాప్రతినిధులకు అందరికి అర్థం చేసుకోవాలనీ, సహకరించాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలనీ, ఆ విధంగా రాష్ట్ర ప్రయోజనాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై జన్మభూమి.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : ముఖ్యమంత్రిగారు చేపట్టిన రిఫార్మ్స్‌ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. మేము సహకరిస్తున్నాము. కాని తప్పుదోవలో రిఫార్మ్స్ ప్రారంభం కారాదు. మా ఉద్దేశ్యంలో ఇగాలిటేరియన్ స్టేట్ కావాలంటే, పొలిటికల్,సోషల్ ఇక్వాలిటి కావాలంటే నేను ఒక మాట చెప్పాలి. ఫ్లో ఇరిగేషన్ రైతులు ఉన్నారు. గ్రౌండ్ వాటర్ వాడే రైతులు ఉన్నారు. వారిద్దరి మధ్య వ్యత్యాసం లేకుండా చూసే భాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కోట్లాది రూపాయలతో ప్రాజెక్టులు కట్టి నీటిని వదిలి రెండు పంటలు పండించే రైతులతో రు..200.00 మాత్రమే వసూలు చేస్తున్నారు. ఎక్కడయితే రైతులు స్వయంగా పెట్టుబడి పెట్టి లక్షలాది రూపాయలతో బోర్, మోటార్లు వేసుకొని కరెంటు కోసం మూడు,నాలుగు సంవత్సరాలు వెయిట్ చేసి, అలా తీసుకున్నవారి మీద ఈనాడు కరెంటు ఛార్జీలు పెంచి భారం వేయడం వల్ల ఏ విధంగా ఈ క్రాప్ సబ్సిడైజేషన్ జరుగుతుంది. ఈ తేడా ఉంది, అలా ఉండరాదు. ఫ్లో ఇరిగేషన్‌కి రు.220.00 వసూలు చేస్తున్నారు. ఇక్కడ సొంతంగా ఖర్చు పెట్టుకున్నవారికి మళ్లీ సంవత్సరానికి 3 హెచ్.పికి రు.750, 5 హెచ్.పికి రు.2,000, ఏడున్నర హెచ్.పికి రు.3,750, 10 హెచ్.పికి రు.5,000లు కడుతూ 9 గంటలూ కరెంటు సప్లయి కాక ఒక్కోసారి పంట ఎండిపోయి, మోటారు కాలిపోయి ఇబ్బందులు

పడుతూ ఉంటే వారు ఏ విధంగా కరెంటు ఛార్జీలు కడతారు. కాబట్టి క్రాప్ సబ్సిడైజేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కాబట్టి సూటిగా ముఖ్యమంత్రిగారిని ఒక ప్రశ్న అడగదలచాను. వీరికి న్యాయం చేకూర్చండి.
ను.1.20

లేకపోతే కరెంటు ఛార్జీలను మాఫీ చేసి, బోర్లు వేసుకొన్న వారికి మోటర్లు ఫిక్స్ చేసుకోడానకి అవకాశం ఇస్తారా?

క్రాస్ సబ్సిడీ విషయంలో ముఖ్యమంత్రి గారు చెప్పాల్సి ఉంది. ఇండిపెండెంట్ పవర్ ప్రాజక్టుల్లో (ఐ.పి.పి.) పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లలో కొన్ని లోపాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ప్లాంట్ లోడింగ్ ఫ్యాక్టర్ లో 65 శాతం మాత్రమే లోడ్ ఫ్యాక్టర్ తీసుకొని ఫిక్స్ చేసి మీరు గ్యారెంటీ ఇచ్చారు. 16 శాతం గ్యారెంటీ ఇస్తామని అన్నారు. కానీ వారు వారు 35 శాతం ప్రొడక్షన్ చూపించకపోయినా మనం వారికి గ్యారెంటీ ఇస్తున్నాము. ఇన్వెస్ట్మెంటుపై రిటర్న్ 16 శాతం చొప్పున ఇస్తున్నాము. ఇందులో లోపం ఉందా ? లేదా ? ఇవన్నీ సరిచేయడం వల్ల ట్యారిఫ్ తగ్గించడానికి అవకాశం ఉంటుందా ? లేదా ? చెప్పాలి.

ఏవైతే ఐ.పి.పి. లు ఉన్నాయో అవి ఇండస్ట్రీస్తొ అగ్రిమెంట్ చేసుకొన్నాయి. ఇండస్ట్రీస్ వారు మాత్రం రెండు శాతం వీలింగ్ ఛార్జస్ మాత్రమే తీసుకొంటున్నారు. లైన్ లాస్ 12 శాతం ఉంటే కేవలం 2 శాతం మాత్రమే ఛార్జీ చేస్తున్నారు. ఈ 12 శాతం నష్టపోయిన కరెంటు విషయంలో అల్టిమేట్ గా కన్స్యూమర్ పై భారం వేయడం లేదా ? చెప్పాలి.

మేడమ్ స్పీకర్ :- డా. లక్ష్మణ్. మీరు మాట్లాడండి.

డా.ఆర్. రవీంద్రనాథ్రెడి :- నన్ను పూర్తి చేయనివ్వండి. వారందరూ (కాంగ్రేస్) వెళ్లిపోయారు కదా.

మేడమ్ స్పీకర్ :- అన్ని పాత్రలు మీరే పోషించుతారా ?

డా.ఆర్. రవీంద్రనాథ్రెడి :- అధ్యక్షా, వేణుగోపాలాచారి గారు పార్లమెంటులొ ఒక ప్రశ్నవేశారు. దానకి సమాధానముగా విద్యుత్శాఖ మంత్రి కుమారమంగళం గారు సమాధానమిస్తూ ట్రాన్స్మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ విషయమై కొన్ని విషయాలు చెప్పారు. రెండవ జవాబులో అగ్రికల్చర్కి సంబంధించి, ఎల్.టి. లైన్స్ ద్వారా కాకుండా హెచ్.టి. లైన్ ద్వారా కరెంటు అందిస్తే బాగుంటుందని చెప్పారు. ఈ ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందా ?

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):- అధ్యక్షా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా నాన్ టెలిస్కోపిక్ సిస్టం నుంచి టెలిస్కోపిక్ సిస్టంకి మార్చాలని భారతీయ జనతాపార్టీ గత రెండు సంవత్సరాల నుండి అనేక పర్యాయాలు ఉద్యమాలు చేయడం జరిగింది. టెలిస్కోపిక్ సిస్టం ప్రవేశపెట్టడం ద్వారా 6 స్లాబ్స్ నుండి 4 స్లాబ్స్కి మార్చడం ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండా పోతుంది. కనీసం ముఖ్యమంత్రి గార్కి, భారతీయ జనతాపార్టీ ప్రతిపాదించినటువంటి 5 స్లాబ్స్ అయినా, జీరో నుండి 50 యూనిట్స్ కి బదులు, జీరో నుండి వంద యూనిట్స్ చొప్పున రూ.1.35 పైసలకు చేయడానికేమైనా అవకాశం ఉందా ? లేదా ? స్పష్టముగా చెప్పాలి. దీనివల్ల 70 శాతం కంటే ఎక్కువగా కన్స్యూమర్స్కి రిలీఫ్ వచ్చే అవకాశం ఉంటుంది. జనవరి మాసంలో రెగ్యులేటరీ కమీషన్ ఆరు స్లాబులు చేసినా కూడా పాత ఏరియర్స్ ఏవైతే ఉన్నాయో, సింగల్టైం, వన్టైం పేమెంట్కి ముందుకు వస్తున్న వారికి సర్ఛార్జీ ఎత్తివేస్తామని, పీనల్ ఇంట్రస్ట్ వేయమని చెప్పడం జరిగింది. దీనిని వెంటనే అమలులోకి తీసుకు వస్తారా ? లేదా? మంత్లీ బిల్లింగ్ సిస్టమ్ ప్రవేశ పెడతామని అన్నారు. ఇప్పటికీ జరగలేదు. దీని వల్ల 12 రోజులు పాత బిల్లింగ్తోనూ, 48 రోజులు క్రొత్త బిల్లింగ్తోనూ కలిపి బిల్స్ రావడం వల్ల ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారు. వాస్తవంగా పెంచిన ఛార్జీల వల్ల ఎంత మేరకు

ఛార్జీలు పెరిగాయో కూడా తెలుసుకొలేకపోతున్నారు. వచ్చే నెల నుండైనా మంత్లీ బిల్లింగ్ సిస్టమ్ ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా ? కెనాలేతర ప్రాంతాల్లో పరిస్థితులు ఎట్లా ఉన్నాయో డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు చెప్పారు. గ్రౌన్డ్ వాటర్ పొటెన్షియల్ సరిగా లేకపోవడం వల్ల రైతులపై ఆర్థిక భారం పడే ప్రాంతాలు ఉన్నాయి. వీరి విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి కామన్‌గా ప్రభుత్వం రిలీఫ్ ఇవ్వడానికి ముందుకు వస్తుందా ?

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, ఏ పట్టణాల్లో అయినా టెనెంట్స్, బిల్డింగ్ ఓనర్స్ ఉంటారు. ప్రభుత్వ బిల్డింగ్స్ ఉంటాయి. బిల్డింగ్‌లో ఉన్న నాలుగైదుగురు టెనెంట్స్‌లో ఏ టెనెంటైనా బిల్ కట్టకపోతే ట్రాన్స్‌కో వారు మొత్తం బిల్డింగ్‌కి పవర్ సప్లయి నిలిపేస్తున్నారు. ఇది మంచిది కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చాలా మంది ఇళ్లల్లో ఫాల్టీ మీటర్లు ఉన్నాయి. సంవత్సరాల నుండి చాలా సంవత్సరాల నుండి అడిగినా ఇవ్వడం లేదు. ఒకేసారి పెద్ద మొత్తంలొ బిల్ వస్తే ప్రజలు ఇబ్బందులకు గురౌతారు. ఈ విషయం కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి గారు ఒక విషయం చెపుతూ మెట్ట ప్రాంతాలలో పవర్ రేటు ఎక్కువగా ఉందనీ, దీనిని వాటర్ రేటు కలెక్ట్ చేసే వారితో సమానంగా తీసుకురావడానికి అవకాశం ఉందా అని అడిగారు. ఈ రోజు పవర్ రూ.2.36 పైసలు ట్రాన్స్‌మిషన్ కాస్ట్ అయితే మనకు 30 పైసలే ఆవరేజ్‌గా ఖర్చౌతోంది. అదే విధంగా 12.7 శాతం మొత్తం కలెక్షన్ వస్తోంది. అంటే 87.5 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఈ రిఫామ్స్‌ని తీసుకు రాకమునుపే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ కన్‌సెన్సస్ తీసుకొని డొమెస్టిక్ కానీయండీ, పేద వారికి ఇచ్చే కరెంట్ సబ్సిడీ కానీయండి దేనికైనా 50 శతం వారే కట్టే పరిస్థితి ఉండాలి. 50 శాతం కంటే ఎక్కువ గ్రాస్ సబ్సిడీ ఉండకూడదని ఇన్‌సిస్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రములొ ఉన్న రైతాంగం పరిస్థితిని చూసి ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచలేమన్న ఉద్ధేశ్యముతో ఇది చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఏవో పాలసీలు పెట్టి పూర్తిగా రైతాంగానికి కరెంటు ఇవ్వకుండా పోయే పరిస్థితులు రాకుండా ఉండాలనే మినిమం పే చేయించుకొని, కరెంటుని సరైన సమయంలో, క్వాలిటీగా ఇస్తున్నాము. దీని వల్ల చాలా సేవ్ ఔతుంది. ఎక్కువగా పంటలు పండించగల్గుతున్నారు. ఇలా చేయకపోతే మిషనరీ, పంపు సెట్లు కాలిపోతుంటాయి. రెండు వేల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితికి రైతులు వెళ్లాల్సి వస్తుంది. ఈ విధంగా మేము కరెంటుని ఇంప్రూవ్ చేస్తూ, అన్ని సబ్ స్టేషన్స్‌కి మీటర్లు పెడుతున్నాము. క్వాలిటీ మరియు ఓల్టేజీ చెక్ చేస్తున్నాము. ఆంధ్ర రాష్ట్రములోనే కాకుండా మొత్తం భారతదేశంలోనే ఈ పాలసీని పెట్టారు. కాబట్టి, రిఫామ్స్‌తొ ముందుకు వెళుతున్నప్పుడు ఎక్కడైనా ఇటువంటివి చేస్తే మొత్తం రిఫామ్స్ దెబ్బతినే పరిస్థితి వస్తుంది. రైతాంగానకి రిలయబుల్‌గా, క్వాలిటీగా కరెంటు సప్లయి ఇవ్వాలనీ, అస్యూర్డ్ పవర్ ఇవ్వడానికే మేము ప్రయత్నం చేస్తున్నాము. ఐ.పి.పి. లో 68.5 శాతం ఇస్తున్నారనీ, దీని వల్ల నష్టం వస్తోందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఇప్పుడు షార్ట్ గెస్టేషన్ అన్నిటికీ కూడా 80 శాతం పి.ఎల్.ఎఫ్. పెట్టుకొని చేస్తున్నాము. ఇవన్నీ ముందు ఇచ్చిన ప్రాజక్టులు. ముందు ఇచ్చిన ఐ.పి.పి. లకు ఆ విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారంగా 80 శాతం ఇచ్చామని తెలియజేస్తున్నాను. వీల్‌ఛార్జీలు రెండు శాతం కంటే ఎక్కువగా ఔతోందని చెప్పారు. నాన్ కన్వెన్షల్ ఎనర్జీ ని ఎంకరేజ్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జి.ఓ . జారీ చేశారు. చిన్న చిన్న నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ కొంటే తప్ప వేరే వాటికి ఇవ్వడం లేదు. ఐ.పి.పి. లన్నింటికీ వీల్ ఛార్జీలు పే చేయడం లేదు. మనమే కొంటున్నామని తెలియజేస్తున్నాను. నాన్ కన్వెన్షనల్ ఎనర్జీని మాత్రం కొద్దిగా హెల్ప్ చేస్తున్నాము. వ్యవసాయానికి సంబంధించి హెచ్.టి. విద్యుత్ సరఫరా విషయం గురించి సభ్యులు అడిగారు. టెక్నికల్‌గా పాజిబిలిటీ గురించి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

మ. 1.30

నాలుగు శ్లాబులు వున్నాయి, 5 శ్లాబులు చేయాలి అన్నారు. రెగ్యులేటరే కమిషన్ ఒకసారి ఫైనలైజ్ చేసిన తరువాత మళ్లీ హియరింగ్ వినాలి. ఆ హియరింగ్ విన్న తరువాత తప్ప వాళ్లు ఫైనలైజ్ చేసే పరిస్థితిలేదు. రాబోయే రోజులలో మళ్లీ జనవరిలో మనం 4నుండి 6 శ్లాబుల కోసం ప్రయత్నంచేద్దాము. గవర్నమెంటు తరఫున ట్రాన్స్‌కో ప్రయత్నం చేస్తుంది. పొలిటికల్ పార్టీలన్నీ కూడా ప్రయత్నం చేస్తే తప్పకుండా వచ్చేపరిస్థితి వుందని తెలియజేస్తున్నాను.

ఉదయం చాలా మంది మాట్లాడుతూ, తగ్గిస్తారాని అడిగారు. నేను తెలియజేస్తున్నది ఏమంటే తగ్గించే అధికారం మనకు లేదు. సబ్సిడీ ఇచ్చే అధికారం మాత్రమే మనకు వుంది. ఈరోజు రెగ్యులేటరే కమిషను డిసైడు చేసిన డెసిషనును మనం ఒప్పుకోకపోతే కష్టం . ఏసెక్టరులో అయినా ఇబ్బంది కలిగితే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది తప్ప , ఇంకో మార్గంలేదు. అందువల్ల ఈసారి రెగ్యులేటరే కమిషను డిసైడు చేసిన తరువాత కూడా మనం ఈ రోజు 281 కోట్ల రూపాయల డిమాండుకు సబ్సిడీ ఇచ్చాము. అదేవిధంగా 6 శ్లాబులు రావడానికి ప్రయత్నం చేద్దాము. వస్తుందని నాకు నమ్మకం వుంది. తప్పకుండా వస్తుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా అరియర్స్‌ను వన్‌టైములో కడితే , ఆ కట్టిన వారికి సర్చార్జ్‌లో బెనిఫిట్ ఇస్తేబాగుంటగుందని అన్నారు. నేను ఈవిషయమై అన్ని పార్టీల వారిని మీటింగుకు పిలుస్తాను. మీరు మీ సజషన్స్ ఇవ్వండి. వాటిని తీసుకుని ఏవిధంగా మనం టైము సెటిల్‌మెంటు ఇచ్చి ఆ డబ్బులు కలెక్టు చేయాలన్నదానికి ఆలోచన చేద్దామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మంత్లీ బిల్లింగ్ గురించి చెప్పారు. నేను చేయలేని పని చేస్తానని చెప్పడం కాదు. ఈరోజు మనకు వుండే బై మంత్లీ తీసుకుని, మంత్లీ పేచేయమని అంటున్నారు. ఆవిధంగా రెండు నెలలకు ఒకసారి వాళ్లకు పేచేసి, మిగిలిన డబ్బులు ఇంకోనెలలో పే చేయమని చెపుతున్నాను. రెండు నెలలకు ఒకసారిగానీ, నెలకు ఒకసారిగానీ వాళ్లు బిల్ పే చేయవచ్చు. ఆ ఫెసిలిటీ మనం ఇచ్చాము. ముందుగా స్టైంత్‌ను మనం ఇంప్రూవ్ చేసుకుని , ఆ తరువాత మంత్లీ చేయడానికి ప్రయత్నం చేద్దాము.ఒక కోటీ 30 లక్షల ఇళ్లలో కరెంటు యివ్వాలంటే కొన్ని ఇబ్బందులు వున్నాయి. ప్రతినెలా బిల్ పే చేసే విషయం గురించి ఆలోచిస్తానని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రాథోడ్‌గారు మాట్లాడుతూ, టెనెంట్స్ కొందరు బిల్స్ కట్టకపోతే, మిగిలిన వాళ్లకు కూడా కరెంట్ కట్ చేయబడుతోందని అన్నారు. కొన్ని ఇబ్బందులు వుంటాయి . దీనిని ఏవిధంగా సార్టవుట్ చేయాలో చూద్దాము. ఈ రోజు కొంతమంది కట్టకపోతే ఊరుకోవడం కాదు,వాళ్లందరూ బిల్స్ కట్టేవిధంగా ఒత్తిడిచేయాలి. బిల్స్ కట్టేవిధంగా చేయాలి.

అలాగే మీటర్స్‌లో ఫాల్టీ అని తెలిసినప్పుడు, సరైన సమయంలో చెక్ చేయక పోవడం వల్ల కూడా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి అయితే ఈరోజు 15 లక్షల మీటర్స్ తెప్పించాము. అన్ని డివిజన్స్‌లో వున్న డి.ఇ ఆఫీసుల్లో, ఎ.డి ఆఫీసుల్లో మీటర్స్ పెట్టడం జరిగింది. మీటర్స్ పాడైపోయాయని ఎవరైనా వాలంటరీగా రిపోర్ట్ చేస్తే ఆ మీటర్స్‌ను రీప్లేస్ చేస్తాము. అయితే దొంగతనంగా వాడకం సాగిస్తున్నారని పట్టుకున్న తరువాత రీప్లేస్ చేయడం జరగదు. ఇది కరెంటు దొంగవాడకానికి సంబంధించింది. మొత్తం రాష్ట్రంలోని మీటర్స్ అన్నీ చెక్ చేసి సీల్ చేయాలని, అందుకుగాను ఒక కార్యక్రమాన్ని తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇందుకుగాను ప్రజలకు అవకాశం ఇచ్చాము. ఈ విషయమై పేపర్లలో ఇస్తున్నాము. మీటర్ ఫాల్టీ వున్నప్పుడు ఆ విషయాన్ని ముందుగా డిపార్టుమెంటువారికి తెలియజేయాలి ఆ విధంగా వాటిని రెక్టిఫైచేసుకోవచ్చని తెలియజేసుకుంటున్నాను. ఇక కరెంట్ థెఫ్ట్స్ గురించి కూడా ఆలోచించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః-అధ్యక్షా, ఒక చిన్న విషయం . ఈరోజు కంపేరిటివ్ స్టడీ కోసం మనం హౌస్ కమిటీని వేసుకున్నాము. సభ్యులందరూ కూడా ఆ కంపేరిజన్ స్టడీ రిపోర్ట్ వచ్చేంతవరకూ, ఇప్పుడు వున్నటువంటి పెంచిన బిల్స్ ను ఎవరైతే పే చేయలేకపోతున్నారో, వారిని ఇన్‌సిస్ట్ చేయవద్దని, and the hike in power tariff, if there is any possibility, should be suspended till the House Committee submits its report. వాళ్లు రిపోర్టు యిచ్చిన తరువాత, అది సరికాకపోతే, ఇవే రేట్స్ ఇంప్లిమెంట్ అవుతాయా? కాబట్టి ఆ దృష్టితో ప్రభుత్వం ఆలోచించాలని నేను విన్నపం చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డిః- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్నీ వివరంగా చెప్పారు. కానీ విషయం ఏమిటంటే క్రాప్ సబ్సిడీ విషయంలో ఒకరికి స్వీట్‌పెట్టి, మరొకరికి కారం పెట్టవద్దని నేను కోరుతున్నాను. మొత్తం ఇన్వెస్ట్‌చేసి మీకు డ్యామ్స్ కట్టి, కాల్వలు త్రవ్వించి, ఫీల్డ్ ఛానల్స్ ఏర్పాటు చేసి రైతులకు అందించేది ఒక పద్ధతి. ఎక్కడయితే లక్షలాది రూపాయలు సొంత డబ్బు ఖర్చుపెటి బోర్‌వెల్స్ వేసుకుని, మీటర్స్ ఫిక్స్ చేసుకుని, కరెంటు కనెక్షన్స్ తీసుకుని, నెలనెలా రైతులు బిల్లులు కడుతున్నారో , వారిపై వివక్షత చూపకూడదు. వారికి ఎంత సబ్సిడీ యిస్తున్నారో, వీరికి కూడా అంతే సబ్సిడీ యివ్వాలని నా ఆర్గ్యుమెంట్. మీరు దీనిని కన్సిడర్ చేయాలి. మీకు తెలుసు 20 లక్షల బోర్‌వెల్స్ వుంటే , అందులో 70 శాతం తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోనే వున్నాయి. కోస్తా జిల్లాలలో కూడా బోర్‌వెల్స్ వున్నాయి. అయితే వాటికి కరెంటు సప్లయ్ లేదు. మనం 9 గంటలపాటు కరెంటు యిస్తామన్నాము. కానీ 9 గంటలు కరెంటు సప్లయ్ అందించడంలేదు. లో ఓల్టేజ్ మూలంగా మోటార్స్ కాలిపోతున్నాయి. ప్రతి సంవత్సరం కరెంటు చార్జీలు పెంచడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు 'ఫ్లో ' ఇరిగేషన్ ఎక్కడయితే వుందో, ఆపంటలకూ, బోర్‌వెల్స్ ద్వారా పండించే పంటలకూ ధరలలో వ్యత్యాసం లేదు. గత 5 సంవత్సరాలతో పోల్చినట్లయితే, రేట్లు చాలా పెరిగాయి. వాటితో పోల్చినట్లయితే, వ్యవసాయోత్పత్తుల ధరలు నిలకడగా వున్నాయి. లేదా తగ్గడం కూడా జరిగింది. లేదా కొద్దిపాటి మాత్రమే తగ్గింది. కానీ కరెంటు విషయంలో చూసినట్లయితే 500 శాతం, 1000 శాతం పెరుగుదల వుంది. దీనివల్ల మెట్టప్రాంతాల రైతులు నాశనం అవుతున్నారు. భూములను అమ్ముకోవలసి వస్తున్నది. లేదా లీజుకు యిచ్చుకోవలసి వస్తున్నది. లేకపోతే కార్పొరేట్ సెక్టార్‌కు యివ్వవలసి వస్తోంది. అదీకాకపోతే పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ల వలసి వస్తోంది దీనివల్ల వివక్షలు మొదలై , ప్రాంతీయ విభేదాలు వస్తున్నాయి. కనుక ఈ విషయాలను ముఖ్యమంత్రిగారు సానుభూతితో అర్థం చేసుకుని, ఆలోచించి మెట్ట ప్రాంతాల రైతులకు క్రాప్ సబ్సిడీ యిచ్చి, వారికి రిలీఫ్ యిస్తరా లేదా? లేకపోతే ఈ విషయాలకై మరేదైనా ఆల్టర్నేట్ తీసుకు వస్తున్నారా? ఈ విషయాలను తెలియ జేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః-ఈరోజు మనకు తెలుసు. రాష్ట్రం మొత్తంలో మెట్టప్రాంతాల ఇరిగేషన్ ఒకటి . రాష్ట్రంలోని రైతులను కాపాడాలన్న ఉద్దేశ్యంతో, ఈ ప్రాంతాల్లో వారికి ఎక్కువగా సర్వీసులను ఇవ్వడం జరిగింది. 22 లక్షల సర్వీసులను ఈ ప్రాంతాలలో యిచ్చాము. మొత్తం 1906 కోట్ల రూపాయలు ఈ రైతులకోసం క్రాప్‌సబ్సిడీగా వస్తుంది. అందులో 1181 కోట్ల రూపాయలు క్రాప్ సబ్సిడీ, గవర్నమెంటు 725 కోట్ల రూపాయలు ఇస్తుంది. మొత్తం రూ.1906 కోట్లు ప్రతి సంవత్సరం క్రాప్ సబ్సిడీగా వ్యవసాయానికి ఇస్తున్నాము. అయితే భారతదేశంలో కొన్ని అడ్వాంటేజెస్, కొన్ని డిజెడ్వాంటేజెస్ ఉన్నాయి. మెట్ట ప్రాంతాలున్నాయి. మన రాష్ట్రంలో ఇస్తున్నంత సబ్సిడీ, అదీ మరే ఇతర రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదు. ఈ విధమైన పాలసీ ఎక్కడా టేకప్ చేయడం లేదు. ఎక్కడా పెట్టుకోలేదు, పెట్టుకున్నా మనం నెరవేర్చగలమన్న నమ్మకం లేదు . దాని వల్ల లేనిపోని ఇబ్బందులు కలుగుతాయి. అందువల్ల ఎక్కడయితే కరువు ప్రాంతాలు ఉన్నాయో, ముఖ్యంగా డి.పి.ఎ.పి. ఏరియాలలో, డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాలన్నిటా హెచ్.పి. రూ.50 కి కనెక్షను ఇచ్చాము. పేదలకు ఇచ్చిన కనెక్షను మీద మళ్లీ హెచ్ పి కి రూ 5౦ ఇచ్చిఆదుకున్నాము. వేరే రాష్ట్రాలలో ఇది కూడా ఇవ్వడం లేదు. ఆంధ్రరాష్ట్రంలోనే ఇచ్చాము. సమస్యను అర్థం చేసుకుని చేయాలి. లేకపోతే ఇబ్బందులు పడవలసి వస్తుంది. సక్రమంగా కరెంటు ఇస్తే ఉత్పత్తి పెరిగి, రైతులను కాపాడటం జరుగుతుంది. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ డబ్బులు కట్టకపోయినా అలాంటివారిని వదలిపెట్టాలని అన్నారు. అంటే, దానిని ప్రోత్సహించే

విధంగా ఆయన మాట్లాడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీరు చూశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. ప్రతి నెలా జీతాలకు వెదుక్కునే పరిస్థితి అది. అలాంటప్పుడు డబ్బులు కట్టకపోతే జెనరేషన్ కూడా పడిపోతుంది. మనం కరెంటు కొనాల్సిన పరిస్థితులు వస్తాయి. అందువల్ల రేపు రాబోయే సమ్మర్‌లో అరాచకం సృష్టించడమే అవుతుంది తప్ప మరొకటి కాదు. పవర్ ఇవ్వకపోతే ఎవరూ వదలరు. పంటల రేట్లు మళ్లీ మొదటికి వస్తాయి. పంటలు ఎండిపోతే రైతులు ఎవరూ ఊరుకోరు. నేను పేపర్లోని ఎడిటోరియల్‌ను ఈ రోజు చదివి వినిపించాను. కమాండ్ కాల్స్ అన్నవి ఎప్పుడూ ఇవ్వలేదు. ప్రపంచ చరిత్రలో ఇది లేదు. ప్రజలు ఎన్నుకున్న గవర్నమెంటులో, ఏవైతే టాక్సు ఉన్నాయో, యుటిలిటీ డిమాండ్సు ఉన్నాయో, ఆ బిల్సు కట్టవద్దని, కట్టకూడదని ఇంతవరకూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పుడే మొదటిసారిగా ఇలాంటి కాల్స్ వచ్చాయి. అలాంట్ కాల్సు ఇంతవరకూ ఎవరూ ఇవ్వలేదు.

మ.1.40

ఇది మంచిది కాదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఉండవచ్చు. రేపు కర్నాటకలో ఉన్న ప్రభుత్వ ం ఉండవచ్చు, రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఉండవచ్చు,లేకపోతే గుజరాత్‌లో ఉన్న మాదిరిగా బిజెపి ప్రభుత్వం ఇక్కడ ఉండవచ్చు .ప్రభుత్వాలు ఏవైనా ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే ప్రభుత్వాన్ని రన్ చేస్తారు.స్వాతంత్రియం గురించి పోరాడినప్పుడు ఏ విధంగా నాన్ కోపరేషన్ కాల్ ఇస్తారో ఆ విధంగా కాల్ ఇవ్వడం భయంకరమైన పరిస్థితి అని మీకు తెలియచేసుకొంటున్నాను. ఇలాంటివి మనందరం కూడా ఎంకరేజ్ చేయడం కరెక్టుకాదు. బాధ్యత కల్గిన పొల్టికల్ పార్టీలుగా ప్రజలకు మనం చెప్పాలి. ఒకవేళ నెల, రెండు నెలలు కట్టకపోతే వడ్డీతో సహా మళ్లీ అతనే కట్టాలి ఆ భారం అతనిపైపడి బర్డెన్ ఎక్కువ అవుతుంది. నాకు ఒక ప్రక్క నరసింహయ్య వాళ్లు నెల, నెల బిల్లు ఇవ్వమంటూ5,6నెలలు బిల్లు కట్టకపోతే డెట్ ట్రాప్‌లో పడిపోయి లేని పోని ఇబ్బందుల్లో పడతారని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను.కాబట్టి బాధ్యతకల్గిన ప్రజాప్రతినిధులుగా వాళ్లని బిల్లులు చెల్లించే దానికి ప్రోత్సహించాలి. ఏమైనా కష్టాలు వుంటే మళ్లీ వచ్చే రెగ్యులేట రీ కమీషన్ ముందు మనం మాట్లాడవచ్చు. ఎప్పటికప్పుడు ఏవిధంగా సహాయం చేయగల్గుతామో సహాయం చేద్దాము.మనం అనుకొన్న ప్రకారంగా 388 కోట్ల రూపాయలు కరువు నివారణ క్రింద, ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద ఇచ్చాము. అది కూడా కొంతమంది సరిగా రికార్డ్సు ఎస్టిమేట్ చేయకపోతే తొందరగా చేయమని వారం వారం మానిటర్‌చేసి ఆ డబ్బును వాళ్లకి అందచేశాము. ఆ విధంగా మనం పద్ధతి ప్రకారం పోతున్నాము. ఈ సమావేశము ద్వారా రాష్ట్రంలో ఉండే బాధ్యతకల్గిన రాజకీయ పార్టీలను,ప్రజలందరిని దయతో సహకరించండని కోరుతున్నాను.ఈ రోజు ట్రాన్సుకోలో డబ్బులు లేకపోతే ట్రాన్సుకో కూడా ఇబ్బంది పాలౌవుంది తప్ప ఇంకొకటి కాదు. ఆ విధంగా మెరుగైన కరెంటు ఇవ్వలేము, కరెంటు ఉత్పత్తి చేయలేము, ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వానికి పూర్తిగా సహకరించవలసిందిగా మరొకసారి అందరిని కోరుకొంటూ ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకొంటున్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, మెట్ట ప్రాంతాల రైతుల విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. జనరల్‌గా డెవలప్‌మెంటు ప్రాడక్ట్సు లో46 శాతం మెట్ట ప్రాంతపు రైతుల నుంచే అగ్రికల్చర్ ప్రాడక్ట్సు వస్తున్నాయి. 8వేల కోట్ల రూపాయల పంటలు పండిస్తున్నారు. 80వేల కోట్లు మ్యాండేస్ వాళ్లు ఇస్తున్నారు. వ్యవసాయ కార్మికులకు పని కల్పిస్తున్నారు. మెట్ట ప్రాంతపు రైతులు ఎంత కంట్రిబ్యూట్ చేస్తున్నారు? మెట్ట ప్రాంతపు రైతుల గురించి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా, సానుభూతితో స్పందించవలసిన అవసరం వుంది. రెండవది రిఫార్మ్స్‌కు మేము పూర్తిగా వ్యతిరేకం కాదు, రిఫార్మ్స్‌ను ఆహ్వానించవలసిందే, రిఫార్మ్స్ పద్ధతి ప్రకారం పోవలసిన అవసరం వుంది.రెగ్యులేటరీ కమీషన్‌కు కొన్ని బాధ్యతలు అప్పచెప్పారు. రెగ్యులేటరీ కమీషన్ ఏమి చేయాలనేది రెగ్యులేటు transmission, distribution of energy and improve the consumer services, promote efficiency in providing quality services. రెగ్యులేటరీ కమీషన్ మార్చి,1999లో ఏర్పాటుచేసి పైవన్నీ వదిలివేసి ముందు fix electricity tariff in cost effective manner - ఇది రివర్సులో మొదలైంది. దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను. రైట్ ప్లాంట్సు నుంచి ప్రొడ్యూస్ అవుతుందో అక్కడ ట్రాన్సిమిషన్, డిస్ట్రిబ్యూషన్ చివరకు కన్‌జ్యూమర్‌కు పోయేవరకు మీటర్

రీడింగ్ అయి వీటి అన్నిటి లోపల ఉన్న లూపుహోల్సు సరిచేసిన తరువాత గ్యాపు వస్తుంది . ఆ గ్యాపును మాత్రమే మీరు మెడరేటుగా అందరిని కాన్ఫిడెన్సులోకి తీసుకొని అన్నీ పార్టీలను పిలచి పబ్లిక్ డిబేట్ పెట్టి ట్రానస్పరెంటుగా మోడరేటుగా రేటు పెంచండి . ప్రజలు ఆహ్వానిస్తారు ,మిమ్మలను సమర్థిస్తారు. మేము కూడా సమర్ధించడానికి సిద్దంగా ఉన్నాము కనుక అనుకూలంగా స్పందించండి అని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రెగ్యులేటరీ కమీషన్ ఇచ్చిన రేటు అంతా ఒక్క సంవత్సరానికే మళ్లీ ఎక్సెరసైజ్ చేస్తారు. జనవరిలో ప్రారంబించి ఆ సంవత్సరంలో ట్రాన్సుకోకు ఎంత డబ్బులు కావాలనే డిమాండు ఉన్నదో అందరి ఆర్గ్యుమెంట్సు విన్న తరువాత ప్రభుత్వం ఎంత సబ్సిడీ ఇస్తుందో ఇవి అన్నీ తీసుకొని మళ్లీ రేట్సు నిర్ణయిస్తారు. అందరం కలసి చెప్పగల్గితే రేషనలైజ్ చేయడానికి వస్తుంది. ఇవి అన్నీ కూడా చాలా ఎలాబిరేటుగా డిస్కస్ జరగవలసి వుంది. రెగ్యులేటరీ కమీషన్ చర్చిస్తుందని ఉద్దేశ్యంతో ప్రభుత్వం అక్కడ చర్చిద్దామని అనుకొన్నాము. అక్కడ పెద్ద డిబేటు జరిగినట్లు లేదు. దీని పైన బాగా చర్చించవలసిన అవసరం వుంది. ట్రానస్పరెన్సీ కోసం ఈ రోజు రెగ్యులేట రీ కమీషన్ పెట్టుకొన్నాము. రెగ్యులేటరీ కమీషన్ న్యూటరల్గా వుండి ట్రాన్సికో,డెవలపర్సు,కన్జ్యూమర్సు ,పొల్టికల్ పార్టీస్ వేరియస్ ఆర్గనైజేషన్సు ద్వారా విన్న తరువాతనే డిసైడ్ చేయాలని అనుకొన్నారు. రెగ్యులేటరీ కమీషన్ జనవరి నుంచి ఉంటుంది ప్రభుత్వం తరుపున సహకరిస్తాము అంతా ఎఫిషియంటుగా ఇంప్రూవ్ చేయడం కోసం అందరూ సలహాలు ఇవ్వండి. అవసరమైతే నేను ఏమి చేసింది ఎప్పటికప్పుడు మీకు పంపిస్తాను, మీరు కూడా సహకరించండి . అందరం కలసి డెవలప్ చేద్దామని చెప్పి నేను మీకు తెలియచేసుకొంటున్నాను. మీ ముందరే ప్రపోజ్చేసి హౌస్ కమిటీ వేశాము. ఈ హౌస్ కమిటీ ద్వారా కొంతవరకు ఉపయోగం వుంటుంది. వేరే రాష్ట్రాలలో ఏమి జరుగుతుంది?మన కంటే మెరుగైన సేవలు ఇవ్వగలిగారా, బాగా పనిచేస్తున్నారా? మన ట్రాన్సికో ఇంకా సమర్ధవంతగా పనిచేయాలని లేకుంటే మనం ఏవిధంగా చేస్తే బాగా పోతాము ఎక్కడెక్కడ తప్పులు చేస్తావుంటే ఏ విధంగా కరక్టు చేసుకోవాలో ఆ విధంగా కరక్టు చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాము.పంతాలకు పట్టింపులకు పోకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దూరదృష్టితో ఆలోచించి ఈ రాష్ట్రం కోసం ముందుకు పోవలసిందిగా మరొకసారి కోరుకొంటూ అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఏ మాత్రం కూడా డిస్టబెన్సు లేకుండా ముందుకు పోవాలి. రాష్ట్రంలో రిఫార్మ్స్ ఏవిధంగా అమలు చేస్తున్నామో దానిపైన ప్రగతి ఆధారపడుతుంది. ఒక ప్రక్క కరెంటు ఇవ్వడమే కాకుండా ఈ రాష్ట్రంలో రిఫార్మ్స్ ఉంటే తప్ప ఇన్వెస్టుమెంటు వచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా అన్నీ రంగాలలో అభివృద్ధి కావాలంటే ఈ రిఫార్మ్స్ సమర్ధవంతంగా చేయవలసిన అవసరం వుంది. దీనికి మీరందరూ సహకరించవలసిందిగా మరొకసారి కోరుకొంటూ మీదగ్గర సెలవు తీసుకొంటున్నాను.

## ప్రకటన

## సదుపాయముల సమితి నియామకం గురించి

MADAM SPEAKER: I nominate the following members to serve on the Committee on Amenities under my chairmanship for the year 2000-2001:

CHAIRPERSON:

Smt. K. Prathiba Bharathi, Hon'ble the Speaker

MEMBERS:

Sri Y. Ramakrishnudu, Minister for Finance,
Sri T. Devender Goud, Minister for Home,
Sri K. Vijayarama Rao, Minister for Roads & Buildings,
Sri B.V. Mohan Reddy, Minister for Transport,
Sri N.Md. Farooq, Minister for Municipal Administration,
Sri N. Indrasena Reddy,
Sri N. Vardarajul Reddy,

SPECIAL INVITEES:

Sri Kagita Venkat Rao, Govt. Chief Whip
Sri Asaduddin Owaisi
Sri N. Narsimhaiah
Sri Kolla Appala Naidu
Sri D. Nagender

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2000, ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు ( పరివర్తన కాలిక ఏర్పాట్లు) బిల్లు

SRI P. SRINIVAS REDDY, Hon'ble Minister for Mines and Geology (Deputising the Chief Minister): Madam Speaker, with your permission, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Mandal Parishads and Zilla Parishads (Transitional Arrangements), Bill, 2000.

MADAM SPEAKER: The Motion moved. The question is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Mandal Parishads and Zilla Parishads (Transitional Arrangements), Bill, 2000"

(Pause)

The Motion was adopted and the Bill was withdrawn.

### 2. 2000, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు

SRI T.DEVENDER GOUD: Madam Speaker, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2000"

MADAM SPEAKER: The motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2000"

(Pause)

The motion was adopted and the bill was introduced.

మ.1.50

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి): తెలుగులో చెప్పకపోతే ఎట్లా? తెలుగులో ఏ విషయాలు చెప్పకపోతే ఎట్లా? మాకు కూడా అర్థంకావాలి కదా? తెలుగువారు మిమ్మల్ని ఎన్నుకుని ఇక్కడకు పంపించారు.

శ్రీ వై. రామకృష్ణుడు: శాసనసభలో అన్ని కాపీలు మూడు లాంగ్వేజెస్‌లో సప్లై చేస్తున్నాము. ఆ కాపీలు చూసే అర్థమవుతుంది.

## 3. 2000, ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 2000."

MADAM SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 2000."

// PAUSE //

The motion was adopted and the Bill was introduced.

## 4. 2000, ఆంధ్రప్రదేశ్ తాకట్టు వ్యాపారుల బిల్లు

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Pawn Brokers Bill, 2000."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Pawn Brokers Bill, 2000."

// PAUSE //

The motion was adopted and the Bill was introduced.

## 5. 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దేవాదాయముల (సవరణ) బిల్లు

SRI D.SIVARAMA RAJU: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments {Amendment} Bill, 2000."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments {Amendment} Bill, 2000."

// PAUSE //

The motion was adopted and the Bill was introduced.

## 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) సాధారణ చర్చ

ఎన్. ఇంద్రసేనారెడ్డి: గత అనేక నెలలుగా ఈ రాష్ట్ర ప్రజలను ఊరిస్తున్న జీరో బేస్డ్ బడ్జెట్ చాలా బ్రహ్మాండంగా ఉంటుందని, ప్రజలకు అనుకూలంగా ఉంటుందని అందరూ ఆశించారు. కాని 14వ తేది నాడు ఆర్థికమంత్రి రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ చూసిన తరువాత ఇది ప్రజలయొక్క ఆశయాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా లేదనేది అర్థమవుతోంది. డెవలప్‌మెంట్ విషయంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి సరైన ప్రతిపాదనలు ఈ బడ్జెట్‌లో ఎక్కడా కన్పించలేదు. జీరో బేస్డ్ బడ్జెట్ అంటే ఆదాయవ్యయాలు రెండింటినీ సమానంగా చూస్తాము. సరైన పద్ధతిలో ఖర్చుచేస్తామని జీరో బేస్డ్ బడ్జెట్‌లో చాలాసార్లు మాట్లాడారు, ఉపన్యాసాలు ఇచ్చారు. కాని వాస్తవ రూపంలోకి వచ్చేసరికి ఇది పాత పద్ధతిలోనే, ఇంతకుముందు ఏరకంగానైతే బడ్జెట్ ఉండేదో ఆ రకంగానే ఉన్నది. కాకపోతే ఈ జీరో బేస్డ్ బడ్జెట్ పేరు మీద అంతకుముందు సంవత్సరం ఖర్చుపెట్టిన నిథులు, ఈ ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు, పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్స్ సుమారు రూ.2500 కోట్లు ఉంటాయని చెప్పారు. వాటి కొరకు పనిచేసిన కాంట్రాక్టర్స్‌కు చెల్లింపులు జరపటానికి వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో డబ్బులు లేకపోతే వారు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు, ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు చేయటమేకాకుండా ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని కూడా చెప్పటం జరిగింది. ఆ బిల్స్‌ను కవర్ చేసుకోవటం కొరకు ఈ 5, 6 నెలలు ఈ ప్రభుత్వముకు వెసులుబాటు దొరకించుకునేందుకు ఈ బడ్జెట్‌ను జీరో బేస్డ్ బడ్జెట్ పేరు మీద 5 నెలలు పోస్ట్‌పోన్ చేసి మొన్న పెట్టారు. జీరో బేస్డ్ బడ్జెట్‌ను ఇంతకు ముందు అనేక దేశాలలో ప్రయత్నం చేశారు, ఎక్కడా కూడా సఫలీకృతం కాలేదు. అభివృద్ధి చెందిన దేశాలు ప్రయత్నం చేశాయి, అక్కడ కూడా సరైన రిజల్ట్స్ రాలేదు. కాని మనం మాత్రం ఇక్కడ ఆ పేరు మీద టైమ్ ప్రొలాంగ్ చేశాము. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో ఏ రంగాన్ని చూసినా ఎక్కడా కుడా సరైన దిశలో కేటాయింపులు జరిపినట్లు

కనిపించటంలేదు. ఉదాహరణకు ఇరిగేషన్‌ను తీసుకున్నా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను తీసుకున్నా సరైన దిశలో ఈ బడ్జెట్ పోలేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇరిగేషన్ విషయాన్ని పరిశీలిస్తే గత గవర్నర్ ప్రసంగంలో ఈ సభలో ఈ ప్రభుత్వం మొత్తం నాలుగు మెషిన్స్‌కు తాము ప్రయారిటీ ఇస్తామని చెప్పింది; 1. సంపూర్ణ నీటి సంరక్షణ మెషిన్ 2. సంపూర్ణ అక్షరాస్యతా మెషిన్ 3. ఎంపవర్‌మెంట్ 4. దారిద్ర్య నిర్మూలన అని చెప్పారు. అయితే వాటికి ఈ బడ్జెట్‌లో ప్రయారిటీ ఇవ్వలేదు. ఎందుకంటే సంపూర్ణ నీటి సంరక్షణ మెషిన్ ప్రకారం చూస్తే , మొన్న జరిగిన ''నీరు, మీరు'' కార్యక్రమంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము. డ్రై ఏరియాస్‌లో ఇటువంటి కార్యక్రమాల అవసరం ఎంతైనా ఉంది. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 700 టి.ఎం.సి.ల గోదావరి నదిలోని నీరు సముద్రంలో కలుస్తున్నది. ఈ నీటిని సద్వినియోగం చేసుకోవటానికి ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది? 700 టి.ఎం.సి.ల నీరంటే సుమారు 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. ఇన్ని ఎకరాలు సాగులోకి వస్తుందని చెబుతూ బి.జె.పి. తరపున మేము ఇంతకుముందు పాదయాత్రలు చేశాము. 11 పాదయాత్రల్లో 4000 కిలోమీటర్లు తిరిగాము. గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలను ఎడ్యుకేట్ చేశాము. ఈ రాష్ట్రం ''స్వర్ణాంధ్రప్రదేశ్'' కావాలంటే, ''అన్నాంధ్రప్రదేశ్'' కావాలంటే గోదావరి జలాల సద్వినియోగం ఎంతైనా అవసరమని భావించి మేము భారతీయ జనతా పార్టీ తరపున పాదయాత్రలు చేశాము. అంతేకాకుండా వర్క్‌షాప్స్ పెట్టి టెక్నికల్‌గా ఏరకంగా ఫీజిబులిటి ఉంటుందనే విషయాలు తెలియచెప్పటానికి ప్రధానంగా ప్రయత్నించాము. 700 టి.ఎం.సి.ల ద్వారా 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తే ఎకరానికి ఇద్దరు వంతున కోటిమందికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుంది. కోటిమందికి ఎంప్లాయ్‌మెంట్ దొరికిందంటే ఈ మెషిన్ ద్వారా 2, 3, 4 మెషిన్స్ అన్నీ కూడా ఆటోమేటిక్‌గా సాధించినట్లు అవుతుంది. కాని మనం ఆ దిశలో పోలేదు. గత సమావేశాలలో 'అథారిటీ' ఒకటి వేస్తామని చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇక్కడ నుండి రిపోర్ట్ ఒకటి పంపించామని చెప్పారు. రిపోర్ట్ పంపించలేదు, లెటర్ ఒకటి పంపించారు. కేంద్రానికి రిపోర్ట్ పంపినట్లయితే ఖచ్చితంగా దీని విషయంలో పర్మిషన్ వస్తుంది. మనం ఈ పథకాన్ని స్టేజీలవారీగా, నిచ్చెనలాగా తీసుకుంటూపోతే వేరే రాష్ట్రాల్లో ఉండే భూమి కూడా ముంపుకు గురయ్యే అవసరంలేకుండా మనం గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునేవిధంగా చేసుకోవచ్చు. ఆవిధంగా ప్రపోజల్స్ పంపాల్సి ఉండగా ఇంతవరకు ప్రపోజల్స్ పంపలేదు. ఆవిధంగా ప్రపోజల్స్ మనవైపు నుండి వెళ్లినట్లయితే మేము కూడా ఈ రాష్ట్రానికి ఆ ప్రాజెక్ట్స్ వచ్చేవిధంగా మా ఇన్‌ఫ్లుయెన్స్‌ను ఉపయోగిస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గోదావరి జలాల పూర్తిస్థాయి సద్వినియోగమే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్ష కాబట్టి ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow i.e., the 19th August, 2000.

[THEN THE HOUSE ADJOURNED AT 1.59 P.M., TO MEET AGAIN AT 8.30 A.M., ON 19TH AUGUST, 2000.]